

# జగనాసుర వధ

## ఎందుకు?

తరతరాలుగా వివక్షకు, అణచివేతకు, అవమానాలకు గురైన దళితుల ఉద్ధరణకు స్వాతంత్ర్యానంతరం పలు పటిష్టమైన చర్యలకు భారత రాజ్యాంగం శ్రీకారం చుట్టింది. ఈ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తూ వచ్చాయి. గిరిజనుల పట్ల కూడా ఇదే వైఖరి. గత 77 ఏళ్ల ఈ ప్రయత్నంలో మిశ్రమ ఫలితాలు లభించాయి. చిత్తశుద్ధిగా ప్రభుత్వాలు పనిచేసిన చోట మంచి ఫలితాలు వచ్చాయి. ఈ ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో దళితుల పట్ల చరిత్ర పునరావృతమైంది. అవే అవమానాలు, అకృత్యాలు, నిరంతర దాడులు.. దశాబ్దాలుగా దళితుల్లో పెరుగుతూ వచ్చిన ఆత్మ విశ్వాసం, భవితపట్ల నమ్మకాలకు తీవ్ర విఘాతం కలిగింది. గత తెదేపా ప్రభుత్వం దళితులు, గిరిజనుల మేలు కోసం ప్రత్యేకంగా అమలుచేసిన పలు సంక్షేమ పథకాలు రద్దయ్యాయి. నలుగురితోపాటు నారాయణ అన్నట్లుగా దళితులు, గిరిజనుల పట్ల జగన్‌రెడ్డి ప్రభుత్వం వ్యవహరించింది. దీని ఫలితంగా దళిత, గిరిజన సంక్షేమం, సాధికారత పలు దశాబ్దాలపాటు వెనక్కు మరలింది.

దళిత, గిరిజనుల ఆత్మవిశ్వాసం, ఆత్మ గౌరవం, సంక్షేమం, అభివృద్ధిలకు పునఃప్రతిష్ట జరగాలంటే జగనాసుర వధ అనివార్యం. *దీనికి ముహూర్తం మే 13. ఆలోచించండి.. చేయి చేయి కలిపి కదం తొక్కండి. గుర్తుంచుకోండి.*

***ఇక మిగిలింది 8 రోజులే!***





# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## నేడు అనకాపల్లిలో మోదీ, చంద్రబాబు ఉమ్మడి సభ

- ఉదయం పాణ్యంలో ప్రజాగళం సభ

అమరావతి: ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి టీడీపీ అధినేత చంద్రబాబు సోమవారం అనకాపల్లి బహిరంగసభలో పాల్గొంటారు. అంతకుముందు నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలో జరిగే ప్రజాగళం సభలో పాల్గొంటారు. ఆదివారం రాత్రి అనంతపురంలో బసచేసిన చంద్రబాబు సోమవారం ఉదయం హెలికాప్టర్‌లో బయలుదేరి కర్నూలు చేరుకుంటారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12.30 వరకు పాణ్యం నియోజకవర్గ పరిధిలోకి వచ్చే కర్నూలులోని చెన్నమ్మ సర్కిల్‌లో జరిగే బహిరంగసభలో పాల్గొంటారు. తరువాత కర్నూలు నుంచి విమానంలో విశాఖపట్నం చేరుకుని, హెలికాప్టర్‌లో అనకాపల్లి జిల్లా ఉగ్గినపాలెం వెళతారు. సాయంత్రం 5 గంటలనుండి 6.30 వరకు ఉగ్గినపాలెంలో జరిగే బహిరంగ సభలో పాల్గొని, విశాఖపట్నం నుంచి విమానంలో హైదరాబాద్ చేరుకుంటారు.

# గూండాగిరీ అంతం

## ఏపీలో కూటమి కట్టిందే అందుకు ◆ జగన్ అవినీతి శృతిమించిపోయింది



- వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దించాలి
- 'మాఫియా'ను కూకటి వేళ్లతో పెకిలిస్తాం
- ఉమ్మడి ఏపీ అభివృద్ధి.. చంద్రబాబుదే
- విభజితాంధ్ర ప్రగతి కాముకుడూ ఆయనే
- పోలవరం, అమరావతి.. ఏదీ ఆగదు
- ఏపీ అభివృద్ధిలో కేంద్రానికీ బాధ్యత
- ధర్మవరం ప్రజాగళంలో బీజేపీ అగ్రనేత అమిత్ షా

2

కూటమి ఎందుకంటూ అవినీతి వైసీపీ వేస్తున్న ప్రశ్నలకు ఇదే సమాధానం. ఆంధ్రాలో గూండాగిరి అంతానికి. అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించడానికి. రాష్ట్రంలో భూమాఫియాను అంతమొందించడానికి. అమరావతిని తిరిగి రాష్ట్ర రాజధాని చేయడానికి. తిరుపతి వెంకటేశ్వరస్వామి పవిత్రత కాపాడటానికి. తెలుగు భాషను రక్షించుకోడానికి. జగన్‌రెడ్డి గుర్తించుకో, ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరాన్ని రెండేళ్లలో పూర్తి చేస్తుంది కూటమి. ఈ కూటమే -ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్‌ను అగ్రస్థానానికి తీసుకెళ్తుంది.

-బీజేపీ అగ్రనేత అమిత్ షా

రాష్ట్రంలో, దేశంలో వచ్చేది, ప్రజల బాగోగులు చూసేదీ ఎన్డీయే సర్కారే. ప్రధాని పీఠాన్ని అధిష్టించేదీ మోదీయే. రాష్ట్రంలో ధర్మాన్ని గెలిపించేందుకు అంతా సిద్ధమవ్వాలి. అభివృద్ధి దిశగా అడుగులేసి రాష్ట్రాన్ని కాపాడుకోడానికి ప్రజలు కదనరంగంలోకి దూకాలి. దుర్మార్గుడు జగన్‌రెడ్డిని శాశ్వతంగా ఇంటికి పంపే తరుణం ఆసన్నమైంది. నవ్యాంధ్రులారా.. కదలిరండి.

- టీడీపీ అగ్రనేత చంద్రబాబునాయుడు



### ఈనెల 8వ వరకు పోస్టల్ బ్యాలెట్‌కు అవకాశం

4



### కబ్జాలు, సెటిల్‌మెంట్లతో అరాచక పాలన

- తుని సభలో పవన్ విమర్శలు

11



### జగన్, సజ్జలపైనా చర్యలు తీసుకోవాలి

- సీఈఓకు వర్ల ఫిర్యాదు

13

### నిజం మాట్లాడితే నోటీసులిస్తారా

- ఆనం

13

## గజదొంగ ముఖ్యమంత్రిని రాష్ట్రం నుంచి తరిమి కొట్టండి!

- నెలరోజుల్లో రాష్ట్రానికి శని వదిలి ప్రజాప్రభుత్వం రాబోతోంది
- ఎన్ని కేసులు పెడతావో పెట్టుకో... ఈ లోకేష్ తగ్గేదే లేదు
- కూటమి విజయదుందుభి వార్తలతోనే అరాచకశక్తులు పరార్
- చంద్రబాబు సీఎం అయిన వందరోజుల్లో రాష్ట్రానికి పెట్టుబడుల వరద
- పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి గోదావరి జిల్లాలకు న్యాయం చేస్తాం
- ఏలూరు యువగళం సభలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

5



## జగన్‌కు మరో షాక్! పోలీస్ బాస్‌పై ఈసీ వేటు

- డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి బదిలీ
- ఇద్దరు డీఎస్పీలపైనా చర్యలు
- చంద్రబాబుపై దుష్ప్రచారం.. సజ్జల భార్గవ్‌పై సీఐడీ విచారణకు ఆదేశం

8




## ల్యాండ్ గ్రాబర్ జగన్‌లో వణుకు

ప్రశ్నించిన చంద్రబాబుపై కేసు

- జగన్ మెడకు రాజకీయ ఉరితాడుగా భూహక్కుల చట్టం
- రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత
- చట్టం దుష్పరిణామాలపై ప్రజల్లోకి తెదేపా
- కంగారుతో ఎన్నికల సంఘానికి వైసీపీ ఫిర్యాదు
- వెను వెంటనే సీఐడీ విచారణకు ఆదేశాలు
- చంద్రబాబు, లోకేష్, ఇతరులపై కేసు
- లోపాలను ప్రశ్నించటం తప్పా అని ప్రజాగ్రహం

4

## అమరావతే మన రాజధాని

- అభివృద్ధి ముందు అరాచకం తలవంచక తప్పదు
- ఏపీలో రాజ్యాంగబద్ధ పాలన లేదు
- ఉద్యోగాలు రావాలన్నా, సంపద సృష్టించాలన్నా చంద్రన్నతోనే సాధ్యం
- అధికారంలోకి రాగానే చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ రద్దు చేస్తాం
- మంగళగిరి ఎన్నికల ప్రచారంలో నారా బ్రాహ్మణి



9

# గూండాగిరీ అంతం



- ఏపీలో కూటమి కట్టిందే అందుకు
- జగన్ అవినీతి శృతిమించిపోయింది
- వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దించాలి
- 'మాఫియా'ను కూకటి వేళ్లతో పెకిలిస్తాం
- ఉమ్మడి ఏపీ అభివృద్ధి.. చంద్రబాబుదే
- విభజితాంధ్ర ప్రగతి కాముకుడూ ఆయనే
- పోలవరం, అమరావతి.. ఏదీ ఆగదు
- ఏపీ అభివృద్ధిలో కేంద్రానికీ బాధ్యత
- ధర్మవరం ప్రజాగళంలో బీజేపీ అగ్రనేత అమిత్ షా

ధర్మవరం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో ఇక గూండాగిరీని సాగనిచ్చేది లేదని, మాఫియా పాలనను కూకటి వేళ్లతో పెకిలిస్తామని బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. అవినీతి ప్రభుత్వాన్ని అంతం చేసి, ఏపీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు ఎన్నో ఉన్నాయని అంటూ..తెదేపా,జనసేనతో కలిసి బీజేపీ కూటమి కట్టిందే అందుకని సంచలన ప్రకటన చేశారు. జగన్‌ను ఎదుర్కోడానికి మూడు పార్టీలు కలిసి వస్తున్నాయని, కూటమి ఎందుకు కట్టారోనంటూ వైసీపీ చేస్తోన్న కారు కూతలకు అమిత్ షా స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో భాజపా అభ్యర్థి సత్యకుమార్‌కు మద్దతుగా నిర్వహించిన ప్రజాగళం సభలో అమిత్ షా మాట్లాడారు. పోటెత్తిన జన కెరటాన్ని ఉద్దేశించి షా మాట్లాడుతూ.. 'కూటమి ఎందు కు కట్టారని చాలాకాలంగా అవినీతి వైసీపీ వేస్తున్న ప్రశ్నలకు ఇప్పుడు సమాధానం చెప్తున్నా. ఆంధ్రాలో గూండాగిరిని అంతం చేసేందుకు కూటమిగా ఏర్పడ్డాం. అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించడానికే కూటమిగా ఏర్పడ్డాం. రాష్ట్రంలో భూమాఫియాను అంతమొందించడానికి కూటమిగా ఏర్ప డ్డాం. అమరావతిని మళ్లీ రాష్ట్ర రాజధాని చేయడానికి కూటమిగా ఏర్పడ్డాం. ఈ కూ టమే తిరుపతి వెంకటేశ్వరస్వామి పవిత్రత కాపాడుతుంది. ఈ కూటమే తెలుగు భాష ను రక్షిస్తుంది.జగన్‌రెడ్డి గుర్తించుకో, బీజేపీ ఉన్నంతవరకు తెలుగు భాషను అంతం కానివ్వం. ఈ కూటమే ఆంధ్రప్రదేశ్ జీవ నాడి పోలవరాన్ని రెండేళ్లలో పూర్తిచేస్తుం ది. పోలవరానికి జాతీయ హోదా ఇవ్వ డంలో బీజేపీదే కీలక పాత్ర. ఈ కూటమే -ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్‌ను అగ్రస్థానానికి తీసుకెళ్తుంది' అంటూ వైసీపీకి అమిత్ షా స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

తొలుత తెదేపా అధినేత చంద్రబాబు, అమిత్ షాకు పుష్పగుచ్ఛం అందించి శాలు వాతో సత్కరించి జ్ఞాపికను అందించారు. అమిత్ షా సైతం చంద్రబాబును శాలువా తో సత్కరించారు. మాజీ మంత్రి పరిటాల సునీతతో పాటు కూటమి ముఖ్యనేతలు షా కు భారీ ఆహ్వానం పలికారు. కార్యక్రమం లో షా -పవిత్ర హిందూపురానికి చేతులు జోడించి సమస్కరిస్తున్నా. రాముడు, జటా యువు కలిసిన పుణ్యభూమి లేపాక్షికి ప్రణామం అంటూ ఆసక్తికరంగా ఉపన్యాసం ప్రారంభించారు.

## చంద్రబాబును మళ్లీ సీఎం చేయాలి

మూడోసారి మళ్లీ ప్రధాని అయ్యేది మోదీనే. దేశాన్ని రక్షించేందుకు, ఉగ్రవాదులు, నక్సలైట్లను అరికట్టేందుకు ఆయన్ను మళ్లీ ప్రధానిని చేయాలి. ఉమ్మడి ఏపీని చంద్రబాబు ప్రథమస్థానంలో నిలిపారు. విభజన తర్వాతా ప్రగతిపథంలోకి తీసుకెళ్లారు. ఆయన చేసిన అభివృద్ధిని జగన్ అధోగతి పట్టించారు అని అమిత్ షా దుయ్యబట్టారు. మద్య నిషేధం చేస్తానని ఇచ్చిన మాట జగన్ తప్పాడన్నారు. మద్య నిషేధం చేయకపోగా.. సిండికేటుకు తెరలేపాడని ధ్వజమెత్తారు. ఆరోగ్యశ్రీకి నిధులివ్వకుండా నిర్వీర్యం చేశారని, చంద్రబాబు, మోదీని గెలిపిస్తే రాయలసీమలోని పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామన్నారు. 25కు 25ఎంపీ స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని, అసెంబ్లీలో అత్యధిక మెజారిటీతో చంద్రబాబును సీఎంను చేయాలన్నారు. సత్యకుమార్ నాకు చాలా ఆప్తుడు. సత్యకుమార్‌ను గెలిపించాలన్నది నా వ్యక్తిగత విజ్ఞప్తి అంటూ షా పిలుపునిచ్చారు.

## ఇండియా కూటమిలో ప్రధాని అభ్యర్థి ఎవరు?

ఈ సందర్భంగా 'ఇండియా' కూటమిపై అమిత్ విమర్శలు గుప్పించారు. ఆ కూటమి అధికారంలోకి వస్తే ప్రధాని ఎవరో చెప్పాలని ప్రశ్నించారు. శరద్‌పవార్, మమతా బెనర్జీ, స్టాలిన్, రాహుల్‌గాంధీ.. వీరిలో ఎవరిని చేస్తారో చెప్పాలన్నారు. ఆ కూటమిలో ప్రధాని అభ్యర్థే లేరని అమిత్ షా ఎద్దేవా చేశారు.



# వచ్చేది ఎన్డీయే.. ప్రధాని మోదీయే!

- ధర్మాన్ని గెలిపించేందుకు ప్రజలంతా సిద్ధమవ్వాలి
- డబుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి పరుగులు
- పోలవరం కల సాకారం చేసుకుందాం..
- హంద్రీనీవాతో అనంతలో ప్రతి ఎకరాకూ నీళ్లు
- మన భూములపై జగన్ పెత్తనమా? సాగనివ్వొద్దు
- ధర్మవరం ప్రజాగళంలో చంద్రబాబు పిలుపు



ధర్మవరం (చైతన్యరథం): రాష్ట్రంలో, దేశంలో వచ్చేది ఎన్డీయే సర్కారేనని, ప్రధానిగా మళ్లీ మోదీయే వస్తారని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రం లో ధర్మాన్ని గెలిపించేందుకు అంతా సిద్ధ మవ్వాలన్నారు. ఆదివారం ధర్మవరంలో పెద్దఎత్తున నిర్వహించిన ప్రజాగళం సభ లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో కలిసి మాట్లాడారు. ధర్మవరం ప్రజల్ని చూ స్తుంటే ఎండలే భయపడుతున్నాయి. కూట మి శ్రేణులతో ధర్మవరం దద్దరిల్లింది. అభి వృద్ధి దిశగా అడుగులేసి రాష్ట్రాన్ని కాపాడు కోడానికి ప్రజలు కదనరంగంలోకి దూకాలి. దుర్మార్గుడు జగన్‌రెడ్డిని శాశ్వతంగా ఇంటికి పంపేతరుణం ఆసన్నమైందని పిలుపిచ్చారు.

## అమరావతి, పోలవరం ఆవిష్కరిస్తా

మూడు ముక్కలాటతో అమరావతి విధ్వం సానికి పాల్పడిన జగన్, రాష్ట్రానికి రాజధానే లేకుండా చేశాడు. పూడ్చుకోలేనంత నష్టాన్ని చేకూర్చిన దుర్మార్గుడు జగన్. అయినా మనకు భయంలేదు, కేంద్ర సహకారంతో అమరావతి ని రాజధానిగా చేసి రాష్ట్రాన్ని నెంబర్‌వన్‌గా నిలబెట్టే బాధ్యత తీసుకుంటా. రాజధాని అమ రావతికి కట్టుబడి ఉన్నామని అమిత్ షా ప్రక టించడం మనకు కొత్త ఊపిరేనని చంద్రబాబు అన్నారు. ఇచ్చిన మాటమేరకు పోలవరం పూర్తి చేస్తానని ప్రధాని మోదీ హామీ ఇవ్వడం, అదే విషయాన్ని అమిత్ షా ప్రకటించడం శుభపరిణా మమన్నారు.బహుళార్థ ప్రాజెక్టు పోలవరాన్ని సర్వ నాశనం చేసిన జగన్ ప్రజలకు సమాధానం చెప్పాలంటూనే,పోలవరంతో సమాంతరంగా హం ద్రీ-నీవా పూర్తిచేసి అనంతపురంలో ప్రతి ఎకరా కు నీళ్లిచ్చే బాధ్యతతీసుకుంటానని ప్రజల హర్షధ్వా నాల మధ్య చంద్రబాబు ప్రకటించారు. జగన్ గత ఐదేళ్లలో సీమతోపాటు అనంతపురంలో ఒక్క ప్రాజె క్టైనా పూర్తిచేశారా? ప్రాజెక్టులపై ఒక్క రూపాయైనా ఖర్చు చేశారా? అని చంద్రబాబు ప్రశ్నించారు.

## మహిళా సాధికారతకు పెద్దపీట

ప్రజాగళం పేరిట తెచ్చిన మేనిఫెస్టో, అంతకు ముందు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్ర ప్రజల జీవితాలు మారనున్నాయని చంద్ర బాబు భరోసానిచ్చారు. మహిళాభ్యున్నతి కోసం ప్రధాని ప్రకటించిన 'మోదీ గ్యారెంటీ'ని ప్రస్తావి స్తూ.. సాధికారత దిశగా మనం ప్రకటించుకున్న పథకా లు కలిపిచూస్తే.. రాష్ట్ర మహిళకు ఇతోధిక ప్రాధా న్యత ఇచ్చిన విషయం అర్థమవుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూనే.. చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పిం చాలన్న కలల దిశగా ప్రయాణం చేయగలుగు తున్నామని చంద్రబాబు వివరించారు.

## ఎన్నికల లబ్ధికోసం శవరాజకీయాలా?

సార్వత్రిక పింఛన్ల పంపిణీని రాద్ధాంతం చేసి, ఎన్నికల లబ్ధి కోసం శవరాజకీయాలకు పాల్పడిన జగన్‌ను ఉపేక్షించకూడదని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పింఛన్ల సాఫీ పంపిణీకి తగిన పరిస్థితులున్నా, వృద్ధుల పట్ల కరుణ చూపకుండా కష్టాల పాల్జేసిన జగన్‌కు బాధి తుల ఉసురు తగలకపోదన్నారు. జగన్ సర్కారు దుర్మార్గ నిర్ణయాల వల్ల గత నెలలో 33మంది చనిపోతే, ఈనెలా వృద్ధుల ప్రాణాలను పణంగా పెట్టారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇప్పటికే ప్రకటించినట్టు పింఛను మొత్తాన్ని పెంచి అర్హులందరకీ అందిస్తామని చంద్రబాబు ప్రకటించారు. మరో పక్క యువతనూ జగన్ సర్కారు దారుణంగా దగా చేసిం దన్నారు. వచ్చే పరిశ్రమలను అడ్డుకుని, ఉన్న పరిశ్రమలను తరిమేసి పెట్టుబడులకు అడ్డంకొట్టిన జగన్ సర్కారు, లక్షలాది యువత జీవితాల్లో నిప్పులు పోసిందన్నారు. కూటమి అధికారంలోకి రాగానే ఏటా నాలుగు లక్షల ఉద్యోగాల చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, అప్పటివరకూ నిరుద్యోగ భృతిగా రూ.3వేలు ఆర్థికసాయం అందిస్తామన్నారు. యువత భవితను బంగా రం చేసే బాధ్యత తనదేనని చంద్రబాబు హామీ ఇచ్చారు. జగన్ భూములు ఇచ్చేవాడు కాదు, దోచుకునేవాడేనని చంద్రబాబు వ్యంగ్యాస్త్రాలు సంధించారు. లేపాక్షి భూములను జగన్ దోచేయాలని చూస్తున్నాడు. ఇడుపుల పాయలో భూములను కొట్టేశారు. రాష్ట్ర ప్రజల భూములపై జగన్‌రెడ్డి పెత్తనమేంటో అర్థం కావట్లేదు? ప్రజల ఆస్తులకు సంబంధించిన పట్టాదారు పుస్తకాలపై జగన్ బొమ్మలేంటి? మన ఆస్తులు మనం అమ్ముకోవాలంటే జగన్ అనుమతి తీసుకోవాలా? ప్రజలంటే బానిసలు అనుకుంటున్నాడు జగన్. కొత్త కొత్త చట్టాలు తెచ్చి ఆస్తులకే టెండర్ పెట్టాలని చూస్తున్నాడు. సైకో జగన్‌ను వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించి వైసీపీని భూస్థాపితం చేయాలని బాబు పిలుపిచ్చారు.

## ఏకపక్షంగా ఎన్డీయే గెలుపు..

రాష్ట్ర ప్రజల మూడ్ చూస్తుంటే కూటమి గెలుపు ఏక పక్షంగా కనిపిస్తోందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలలో విజయం సాధించడానికి జగన్‌రెడ్డి ఆడని డ్రామా లేదని, చెయ్యని దురాగతం లేదన్నారు. గత ఎన్ని కలలో ప్రజలను మోసం చేసి,అధికార మదంతో రాష్ట్రాన్ని ధ్వంసం చేసినట్టు ఈసారి సాధ్యం కాదన్నారు. రానున్న వారం చాలా ముఖ్యం. ఓడిపోతామని జగన్ అర్థమైంది. సర్వేలన్నీ ఎన్డీయే అనుకూలంగా వస్తున్నాయి. రాష్ట్రానికి పట్టిన శని మే 13తో విరగడవుతుంది. ఈ సంకేతాలన్నీ ఎన్డీయే ఏకపక్ష గెలుపునే సూచిస్తున్నాయని చంద్రబాబు ఉత్సాహంగా ప్రకటించారు.





# కూటమి వస్తే ఆగేది సంక్షేమం కాదు..
# జగన్ దోపిడీ!

- మే 13న సైకో పాలనకు ముగింపు
- పెద్దిరెడ్డి ముఠాను తరిమికొడదాం..
- 25 ఎంపీ, 160 ఎమ్మెల్యే సీట్లు కూటమివే
- బీసీ, మైనారిటీ సంక్షేమనికి ఢోకా లేదు
- తంబళ్లపల్లెకు అగ్రీ ప్రాసెసింగ్ యూనిట్లు
- కరవు అనంతను అన్నివిధాలా ఆదుకుంటా
- సీమ ప్రజాగళం సభల్లో చంద్రబాబు హామీ

తంబళ్లపల్లె, అనంతపురం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని సీఎం జగన్ బెదిరిస్తున్నాడు. ఆగేది సంక్షేమం కాదు, జగన్ దోపిడీ అని తెలుగుదేశం అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు. సంక్షేమం ముసుగులో జగన్ దోపిడీకి పాల్పడ్డాడని ధ్వజమెత్తుతూ 'కూటమి ప్రభుత్వం వస్తే సిసలైన సంక్షేమాన్ని అందిస్తాం. ప్రకటించిన మేనిఫెస్టో సహా సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగు పూలు పూస్తాయి. అందుకు నాదీ హామీ. మనదగ్గర స్పష్టమైన ప్రణాళిక ఉంది. కేంద్ర సహకారం సంపూర్ణంగా ఉంది. కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్రాభివృద్ధి పరుగులే' అని చంద్రబాబు ఉద్ఘాటించారు.వాలంటీర్లతో రాజకీయంగా నెగ్గాలన్న జగన్ కుట్ర విఫలమైందని, వద్దని వారిస్తున్నా చాలామంది వాలంటీర్లు జగన్‌ను నమ్మి రాజీనామాలు చేసి ఇప్పుడు బాధ పడుతున్నారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. కూటమి అధికారంలోకి వస్తుందని అంటూనే, కూటమి ప్రభుత్వం వచ్చాక జగన్ ఆదాయం ఆగిపోతుంది. కరెంటు బాదుడు ఆగుతుంది. ఇసుక మాఫియా ఆగిపోతుంది. పన్నులు, ధరల భారం ఆగిపోతుంది. ఎర్రచందనం స్మగ్లింగ్ ఆగిపోతుంది. గంజాయి, డ్రగ్స్ ఆగిపోతాయి. ఫైనల్‌గా మే 13న జగన్ ఫ్యాను ఆగిపోతుంది' అంటూ సభికుల హర్షధ్వానాల మధ్య చంద్రబాబు ఉత్సాహంగా ప్రకటించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం విస్తృతంగా పర్యటించిన చంద్రబాబు -తంబళ్లపల్లె, అనంతపురం లలో నిర్వహించిన ప్రజాగళం సభల్లో చైతన్యపూరితమైన ప్రసంగాలు చేశారు.కూటమి అభ్యర్థులుగా రాజంపేట, అనంతపురం ఎంపీ అభ్యర్థులు నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి, అంబికా లక్ష్మీనారాయణ, తంబళ్ల పల్లె ఎమ్మెల్యే అభ్యర్థి జయచంద్రారెడ్డి, అనంత అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్‌ను ఆశీర్వదించి అఖండ మెజార్టీతో గెలిపించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రజాగళం సభలలో తెలుగు తమ్ముళ్ల కసి, జనసైనికుల ఆవేశం, బీజేపీ కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే.. కూటమి విజయం ఖాయమన్నారు. కేంద్రంలో 400 ఎంపీ సీట్లతో నరేంద్రమోదీ మరోసారి ప్రధాని కాబోతున్నారని, ఏపీలో 25 ఎంపీ సీట్లకు 25ఎంపీ సీట్లు గెలుస్తున్నామని ప్రకటించారు. 160ఎమ్మెల్యేలతో మనం అసెంబ్లీకి వెళ్తున్నాం అని బాబు ప్రకటించారు.

## పాపాల పెద్దిరెడ్డి పనైపోయింది..

పాపాల పెద్దిరెడ్డి అవినీతి సొమ్ముతో బలిసి ఇష్టారీతిన ప్రవర్తిస్తున్నాడని ధ్వజమెత్తుతూ.. పెద్దిరెడ్డి, అతని తమ్ముడు, కొడుకును తరిమికొట్టాలని బాబు పిలుపునిచ్చారు. మంచినీళ్లడిగిన పాపానికి నింపు చూలాలపై దాష్టీకానికి దిగిన వైకాపా మూక పెద్దిరెడ్డి బలం చూసుకునే రెచ్చిపోతోందన్నారు. పోలీసులు సైతం చేష్టలుడిగి చూస్తున్నారంటే, రాష్ట్రంలో ప్రజలకు రక్షణ ఎక్కడ అని నిలదీశారు. పుంగనూరు నుంచి పెద్దిరెడ్డి, తంబళ్లపల్లె నుంచి తమ్ముడు ద్వారకానాథ్‌రెడ్డి, ఎంపీగా కొడుకు.. ముగ్గురూ ఈ ప్రాంతాన్ని కబళించే ప్రయత్నంలో ఉన్నారని, ఎన్నికలలో కూటమిని గెలిపించి రాక్షసగణాల పీడ విరగడ చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. పెద్దిరెడ్డిని మంత్రిని చేసింది దోపిడీ కోసమా? అని ప్రశ్నిస్తూ.. ఎర్రచందనం స్మగ్లర్ల పీడ విరగడ చేయడానికి రోషమున్న తమ్ముళ్లు మీసం మెలేయాలని చంద్రబాబు సభికులను ఉత్సాహపర్చారు. పెద్దిరెడ్డి పాపాల చిట్టా తనవద్ద అక్షరమక్షరం ఉందని, అధికారంలోకి రాగానే మక్కెలు విరగ్గొట్టి ప్రజలనుంచి లాక్కున్నది కక్కిస్తానని హెచ్చరించారు.

## నవ మాఫియాలే జగన్ నవరత్నాలు

నవరత్నాలు అమలుచేసి జగన్ రాష్ట్రాన్ని ఉద్ధరించలేదని, నవ మాఫియాలతో రాష్ట్రాన్ని దోచుకుని సర్వనాశనం చేశాడని చంద్రబాబు తీవ్ర స్వరంతో ధ్వజమెత్తారు. ఇంటా, బయటా అన్ని వైపుల నుంచి జగన్‌కు వ్యతిరేకత వస్తుండటంతో తట్టుకోలేక ఫ్రస్ట్రేషన్‌కు గురై ఏదేదో మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాపైనే సవాల్ చేస్తున్న జగన్ వయసెంత? అతని రాజకీయ అనుభవమెంత? జగన్‌రెడ్డీ నీ ఫ్రస్ట్రేషన్ పీక్స్‌కి చేరింది. నువ్వు ఓడిపోయే పరిస్థితి వచ్చింది. చేసిన పాపాలకు కోర్టుల్లో శిక్షపడే రోజు దగ్గర్లోనే ఉంది. సిద్ధమా? అని చంద్రబాబు నిప్పులు చెరిగారు. పదవికోసం ఎంతకైనాతెగించే దుర్మార్గుడు జగన్ అని ధ్వజమెత్తారు.

## కొత్త చట్టాన్ని బేషరత్తుగా రద్దు చేయాలి

జగన్‌కు రోషముంటే అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తున్న భూహక్కు చట్టాన్ని బేషరత్తుగా రద్దు చేయాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తులపై పెత్తనం చెలాయిస్తానంటే ఎవరు మాత్రం సహిస్తారని ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే ప్రయివేట్ భూములు, ఆస్తులను కైంకర్యం చేయడానికి ముందస్తుగా కొత్త చట్టం చేసుకున్నారని వైసీపీ సర్కారుపై దుమ్మెత్తిపోశారు. ఇప్పటికే ప్రకటించినట్టుగా కూటమి అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీపైనా, మలి సంతకం భూహక్కు చట్టం రద్దు దస్త్రంపైనే చేస్తానని చంద్రబాబు స్పష్టం చేశారు.

## ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

గతంలో ఎన్డీఏతో పొత్తులో ఉన్నప్పటికీ ఏ ముస్లిం సోదరుడికి అన్యాయం జరగలేదు. ముస్లింల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలిచ్చాం. ఎంతో ఇతోధిక సాయం చేశాం. వైసీపీ హయాంలోనే ముస్లింలకు తీరని అన్యాయం జరిగింది. మైనారిటీలపై కక్షగట్టి ఊచకోత కోసం సంఘటనలు కోకొల్లలు. ఆ పరిస్థితి నుంచి బయటపడాలంటే కూటమిని ఆదరించండి. ముస్లింల నాలుగు శాతం రిజర్వేషన్లు కాపాడే బాధ్యత మాది అని చంద్రబాబు హామీ ఇచ్చారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీకి కంచుకోట బీసీలని, అనంతపురం జిల్లాలో రెండు పార్లమెంట్లు బీసీలకు (కురబ, బోయ) ఇచ్చి సామాజిక న్యాయం చేశామన్నారు. బీసీల అభ్యున్నతికి డిక్లరేషన్ ప్రకటించామని, మేనిఫెస్టోలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రకటించామన్నారు.

## తంబళ్లపల్లెకు అగ్రీ ప్రాసెసింగ్ యూనిట్లు తెస్తాం

తంబళ్లపల్లెలో అనేక సమస్యలున్నాయి. హంద్రీ-నీవా నీళ్లు తెచ్చి చెరువులు నింపే బాధ్యత తనదని హామీ ఇస్తూ.. సాగునీరు వస్తే రైతులకు పెద్దఎత్తున ఆదాయం వస్తుందన్నారు. బంగారం పండించే రైతులు ఇక్కడ ఉన్నారు.మల్బరీ పట్టు, కూరగాయలు, పండ్లు, పూలు పండించే రైతులు ఉన్నారు. టమోటా రైతుల కోసం అగ్రీప్రాసెసింగ్ యూనిట్లు తెస్తామని ప్రామిస్ చేశారు. పల్ప్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ ఇండస్ట్రీయల్ పార్కులుతీసుకొచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నా రు. యువగళం ద్వారా ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## అన్నివిధాలా అనంత అభివృద్ధి

స్థానిక ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి నలభై ఏళ్ల నుంచి రాజకీయంలో ఉన్నా, తన తండ్రి విగ్రహం ఏర్పాటు తప్ప సాధించిన అభివృద్ధి శూన్యమని ఎద్దేవా చేశారు. కూటమి అధికారంలోకి రాగానే.. అనంతపురం నగరంలో భూగర్భ డ్రైనేజీ చేపడతామని, నగరాన్ని స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేస్తామన్నారు. డంపింగ్ యార్డ్, ఔటర్ రింగ్ రోడ్డు, పరిశ్రమలు ఏర్పాటు చేసి నగరానికి అనుసంధానం చేసే బాధ్యత టీడీపీదని హామీ ఇచ్చారు. బెంగళూరు నుంచి అనంతపురం నగర శివారు వరకు పెద్దఎత్తున పరిశ్రమలు నిర్మించి ఇండస్ట్రియల్ కారిడార్‌గా అభివృద్ధి చెందేందుకు దోహదపడతామన్నారు. అనంతపురం జిల్లాకు నీరిస్తే బంగారు పడించే రైతాంగం ఉంది. పరిశ్రమలు వస్తే మీ భూములకు విలువ పెరుగుతుంది. అనంతపురంలో సెంట్రల్ పార్క్‌ను అభివృద్ధి చేస్తాం. ప్రభుత్వ ఉద్యోగులు గౌరవంగా ఉద్యోగాలు చేసే పరిస్థితి తీసుకొస్తాం. సమస్యలు పరిష్కరించి బకాయిలు చెల్లిస్తాం. పింఛన్లు, జీతాలు ఒకటో తేదీనే అందజేస్తాం. ఉపాధ్యాయుల గౌరవం, ప్రతిష్ట పెంచుతామని చంద్రబాబు హామీ ఇచ్చారు.







చైతన్యరథం

# చేనేతకు నేనున్నా



- పరిశ్రమ ప్రోత్సాహానికి మేం సిద్ధం
- బీసీలకు ఐదేళ్లలో 1.5లక్షల కోట్లు
- బీసీలే టీడీపీకి వెన్నెముక
- అనంతను 'హార్టీ' హబ్‌గా చేస్తా
- ధర్మవరం ప్రజాగళంలో చంద్రబాబు హామీ

ధర్మవరం (చైతన్య రథం): ఆదినుంచీ టీడీపీకి వెన్నుముకగావున్న బీసీల అభ్యున్నతికి కూటమి కట్టుబడి ఉందని తెలుగుదేశం అధినేత చంద్రబాబు ప్రకటించారు. ధర్మవరంలో ఆదివారం నిర్వహించిన ప్రజాగళం సభలో అమిత్ షాతో కలిసి చంద్రబాబు మాట్లాడారు. చేనేత కార్మికులు ధర్మవరంలో అధికంగా ఉన్నారు. ఇప్పటికే బీసీ డిక్లరేషన్ ఇచ్చాం. బీసీలకు ఐదేళ్లలో రూ.1.50లక్షల కోట్లు ఖర్చుపెడతాం. ఆదరణ పథకం కింద ఏడాదికి రూ.5వేల కోట్లు ఖర్చుపెడతాం. స్వయం ఉపాధికి సంవత్సరానికి రూ.10వేల కోట్లు ఖర్చుపెడతాం. ధర్మవరం ప్రజలు టీడీపీని ఆదరించారని చంద్రబాబు అన్నారు. చేనేత పరిశ్రమను ప్రోత్సాహానికి మేం సిద్ధంగా ఉన్నాం. చేనేత కార్మికులకు సంవత్సరానికి రూ.24వేలు మీ అకౌంట్లలోకి వేస్తాం. పవర లూమ్‌లకు 500 యూనిట్ల విద్యుత్, హ్యాండ్ లూమ్‌కు 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా అందిస్తామని హామీ ఇచ్చారు. నాయీ బ్రాహ్మణులకు ఆదాయం బాగుండే దేవాలయాల్లో కనీస వేతనం రూ.25వేలు ఇప్పిస్తామని, షాపులకు 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా అందిస్తామని హామీ ఇచ్చారు.

### హార్టీకల్చర్ హాబ్‌గా అనంత

కేంద్ర ప్రభుత్వం రైతుకు యేటా రూ.6 వేలు సాయం చేస్తోంది. రాష్ట్రంలో రైతులకు వైసీపీ ప్రభుత్వంలో గిట్టుబాటు ధర రాలేదు. జగన్మోహన్‌రెడ్డి రూ.12,500 ఇస్తానని హామీ ఇచ్చి రూ.7,500కు కుదించారు. కేంద్రం ఇచ్చే డబ్బులను కూడా ఇవ్వకుండా రైతులను మోసం చేశారు. కేంద్రం ఇచ్చే డబ్బులు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే డబ్బులు కలిపి రూ.20 వేలు ఇచ్చే బాధ్యత నాది అని చంద్రబాబు ప్రకటించారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని, బిందు సేద్యం, తుంపర సేద్యం పునరుద్ధరిస్తామన్నారు. 90 శాతం సబ్సిడీతో అనంతపురాన్ని హార్టీకల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతానని చంద్రబాబు ప్రకటించారు.

### గుడ్ మార్నింగ్ ఎమ్మెల్యేకు గుడ్ బై చెప్పాలి

ఎస్సీల్లో ఏబీసీడీ క్యాటగిరీని జిల్లాలవారీగా తీసుకొస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. అనంతపురం పార్లమెంటు అభ్యర్థి పార్థసారధిని, ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్ యాదవ్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ధర్మవరానికి ఏంకావాలో చేస్తామని అమిత్ షా ప్రకటించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ధర్మవరాన్ని అభివృద్ధి చేస్తాం. ధర్మవరంలో కేతిరెడ్డి అని ఓ గుడ్‌మార్నింగ్ రెడ్డి ఉన్నాడు. ఇతనికి ధర్మవరం ప్రజలు శాశ్వతంగా గుడ్ బై చెప్పాలి. గుర్రం మీద స్వారీలు చేస్తాడు. భూములన్నీ సర్వే చేస్తాడు. ఆ తర్వాతి రోజు భూములన్నిటినీ మింగేస్తాడు. ఎర్రగుట్టను మింగేసిన అనకొండ కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి. గుప్త నిధుల కోసం అమ్మవారి ఆలయాన్ని పడగొట్టిన దుర్మార్గుడు. సోలార్ కంపెనీల వద్ద మామూళ్లు వసూలు చేశాడు. ఉప్పలపాడు రీచ్ నుండి లక్షలు విలువ చేసే ఇసుకను బెంగళూరుకు తరలించి అమ్ముకుంటున్నాడు. పరిటాల శ్రీరామ్ మీ అందరికోసం పని చేస్తున్నాడు. పొత్తులో భాగంగా బీజేపీ నుండి సత్యకుమార్ యాదవ్‌కు త్యాగం చేసిన వ్యక్తి శ్రీరామ్. శ్రీరామ్ బాధ్యత నేను చూసుకుంటా. పార్టీని అభిమానించే వాళ్లంతా సత్యకుమార్ యాదవ్‌కు ఓటు వేయాలి. కమలం గుర్తుపై ఓటు వేయాలని కోరుతున్నాను. సత్యకుమార్ యాదవ్ గెలిస్తే ఇది మూడు పార్టీల విజయమవుతుంది అని చంద్రబాబు పిలుపిచ్చారు.

### ధర్మవరానికి ఈ హామీలు ఇస్తున్నా

చేనేత కార్మికులకు కామన్ వర్క్ షెడ్ల ఏర్పాటు చేస్తామని, పెండింగ్‌లో ఉన్న టిడ్కో ఇళ్లను పూర్తిచేసి లబ్ధిదారులకు అందిస్తామని, జిల్లేడుపల్లి ప్రాజెక్టు నిర్వాసితలకు పరిహారం చెల్లిస్తామని, చిత్రావతి నదికి ఆనుకుని ఉన్న పొలాల్లో అక్రమంగా జరుగుతున్న ఇసుక తవ్వకాలను అరికడతామని చంద్రబాబు హామీ ఇచ్చారు. రాబోయే రోజులన్నీ మంచి రోజులే. మంచి శకునాలే. గెలుపు మనదే. ప్రమాణ స్వీకారానికి ముహూర్తం పెట్టుకోవడమే తరువాయి అని చంద్రబాబు ఉత్సాహంగా ప్రకటించారు.

# ల్యాండ్ గ్రాబర్ జగన్‌లో వణుకు

## ప్రశ్నించిన చంద్రబాబుపై కేసు

- జగన్ మెడకు రాజకీయ ఉరితాడుగా భూహక్కుల చట్టం
- రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత
- చట్టం దుష్పరిణామాలపై ప్రజల్లోకి తెదేపా
- కంగారుతో ఎన్నికల సంఘానికి వైసీపీ ఫిర్యాదు
- వెను వెంటనే సీఐడీ విచారణకు ఆదేశాలు
- చంద్రబాబు, లోకేష్, ఇతరులపై కేసు
- లోపాలను ప్రశ్నించటం తప్పా అని ప్రజాగ్రహం

రాష్ట్రంలో ఎన్నికలు దగ్గర పడుతుండడంతో రోజు రోజుకి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిలో కలవరం ఎక్కువ అవుతోంది. జగన్ ల్యాండ్ గ్రాబింగ్ చట్టంగా అపఖ్యాతి మూట గట్టుకున్న ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ పట్ల ప్రజల్లో వ్యతిరేకత తీవ్ర స్థాయికి చేరి.. ఎన్నికల ఫలితాలను తారుమారు చేసే స్థాయికి చేరుకుంది. ఎన్నికలు ఇక వారం రోజుల్లో జరగనుండగా, జగన్ రెడ్డిలో వణుకు తీవ్రమైంది. దీంతో కలవరపడిన ముఖ్యమంత్రి ఆదివారం నాడు తన ప్రచార కార్యక్రమాలను కూడా రద్దు చేసుకొని నష్ట నివారణ చర్యలపై దృష్టి పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. జగన్ రెడ్డి తిరిగి అధికారంలోకి వస్తే తమ భూములు తమకు మిగలవన్న ఆందోళన ప్రతి రైతును భయభ్రాంతులకు గురిచేస్తోంది. జగన్ ల్యాండ్ గ్రాబింగ్ చట్టంలోని పలు ప్రతిపాదనల దుష్పరిణామాలను తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, రెండు పార్టీల యంత్రాంగం ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ చీకటి చట్టం పట్ల ప్రజల ఆందోళనను గురించి వచ్చిన ఫీడ్ బ్యాక్ జగన్ రెడ్డికి నిద్ర లేకుండా చేసింది.

ఈ నేపథ్యంలో... కలవరానికి గురైన జగన్ శిబిరం విజయవాద సెంట్రల్ వైసీపీ శాసనసభ్యుడు మల్లాది విష్ణు చేత ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయించింది. ఐవిఆర్ఎస్ ఫోన్ కాల్స్ ద్వారా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై ప్రజల్లో అసత్య ప్రచారం చేస్తూ ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను టీడీపీ ఉల్లంఘించిందని విష్ణు శనివారం నాడు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఫిర్యాదు చేశారు. వెంటనే ఆయన విచారణ జరిపి ఆ ఫిర్యాదుపై తీసుకున్న చర్యలను సంఘానికి తెలపాలని సీఐడీని ఆదేశించారు.

ముఖ్యమంత్రి కనుసన్నలలో పనిచేస్తూ, తొత్తుగా మారిన సీఐడీ వెంటనే రంగంలోకి దిగింది. ఆదివారం ఉదయం చంద్రబాబు, లోకేష్, ఐవిఆర్ఎస్ కాల్స్‌ను, సాంకేతిక సహాయం అందించే మరో ఆరుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. గతంలో చంద్రబాబుపై పలు తప్పుడు కేసులు నమోదు చేసి ఆయనను రాజమహేంద్రవరంలోని కేంద్ర కారాగారంలో నిర్బంధించానికి కారణమైన సీఐడీ ఈ కేసులో ఎటువంటి చర్యలు చేపడుతుందోనన్న అంశంపై తీవ్ర చర్చ జరుగుతోంది. చంద్రబాబు చేసిన తప్పేంటి? దేశంలో ఎక్కడా లేనటువంటి ల్యాండ్ టైటిలింగ్ చట్టంలోని పలు ప్రతిపాదనలు, దుష్టపరిణామాలను చంద్రబాబు పలు బహిరంగ సభల్లో ప్రజలకు వివరిస్తున్నారు. ఆయన లేవనెత్తిన ప్రశ్నలు.

1. బీజేపీ పాలిత రాష్ట్రాలతో సహా దేశంలో మరెక్కడా లేని ల్యాండ్ గ్రాబింగ్ చట్టాన్ని జగన్ రెడ్డి ఎందుకు చేశారు?
2. నీతి ఆయోగ్ మోడల్ చట్టాన్ని ప్రతిపాదించడానికి ముందే జగన్‌రెడ్డి ఈ చీకటి చట్టాన్ని తీసుకు రావడం నిజమా? కాదా?
3. జగన్‌రెడ్డి చట్టాన్ని కేంద్రం మూడుసార్లు ఎందుకు తిరస్కరించింది?
4. కేంద్రంతో తీవ్ర లాబీయింగ్ చేసుకుని తన ల్యాండ్ గ్రాబింగ్ చట్టాన్ని జగన్ ఆమోదింప చేసుకోవడం నిజమా? కాదా?
5. భూముల యాజమాన్య హక్కులపై వివాదాల పరిష్కార పరిధి నుండి సివిల్ కోర్టులను ఎందుకు తప్పించారు.
6. తన మాటకు వంతపాడే అధికారులను భూముల టైటిల్ నిర్ణయించే వారిగా, ట్రిబ్యునల్ అథారిటీగా ఎందుకు నియమిస్తున్నారు?
7. ఆఖరి ప్రయత్నంగా వివాదాల పరిష్కారానికి హైకోర్టును మాత్రమే ఆశ్రయించాలని ప్రతిపాదిం చి భూములు కోల్పోనున్న రైతులకు న్యాయాన్ని అందని ద్రాక్ష పళ్లుగా చేయలేదా?
8. రైతుల భూ యాజమాన్యానికి సంబంధించి ముఖ్య మైన సమాచారాన్ని అమెరికాలోని తన వారికి చెందిన ఒక ప్రైవేటు కంపెనీ చేతుల్లో ఎందుకు పెట్టారు?
9. భూ యజమానులకు ఒరిజినల్ పత్రాలు ఇవ్వకుండా కేవలం జిరాక్స్ కాపీలు మాత్రమే ఇచ్చే ప్రతిపాదన ఉద్దేశం ఏమిటి?
10. ఈ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ లోని ప్రతిపాదనలు అన్నీ అధికారంలో ఉన్న వారి ఇష్టానుసారం భూ యాజమాన్య హక్కులను తారుమారు చేసే విధంగా ఎందుకు రూపొందించారు?

తీవ్ర అనుమానాస్పదమైన ఇటువంటి ప్రతిపాదనలతో తాత, ముత్తాతలు, తల్లితండ్రుల వద్ద నుంచి సంక్రమించిన భూములు, తమ స్వార్జిత భూములు అవలీలగా అన్యాక్రాంతమయ్యే అవకాశంపై చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. అదే విషయాన్ని క్లుప్తంగా ప్రజలకు తెలిపి వారిలో చైతన్యం కలిగించడానికి టీడీపీ యంత్రాంగం ప్రయత్నిస్తే అది తప్పెలా అవుతుంది?. ఈ ల్యాండ్ గ్రాబింగ్ చట్టంపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను, ఆందోళనలను నివృత్తి చేయలేని జగన్ రెడ్డి ప్రభుత్వం తనకు అలవాటైన అక్రమ కేసుల బాట పట్టడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని కలిగిస్తోంది.

# ఈనెల 8వ వరకు పోస్టల్ బ్యాలెట్‌కు అవకాశం

- మొదటి రోజు ఓటింగ్‌లో ఉద్యోగులకు తిప్పలు
- చాలా చోట్ల ఓట్ల గల్లంతు
- ఓటింగ్ కేంద్రాల వద్ద అధికార పార్టీ నేతల ప్రలోభాలు

అమరావతి, చైతన్యరథం: రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల విధుల్లో ఉండే ప్రభుత్వ ఉద్యోగులు, అంగన్వాడీలు, కాంట్రాక్ట్ ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఆదివారం నుండి ప్రారంభమయింది. చాలా చోట్ల ఓటింగ్‌కు వెళ్లిన ఉద్యోగులకు తిప్పలు తప్పలేదు. ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వేసే ఫెసిలిటేషన్ సెంటర్లలలో సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో గంటల తరబడి ఉద్యోగులు ఎండల్లో క్యూ లైన్లలో నిల్చోవాల్సి వచ్చింది. చాలా చోట్ల చాలా ఆలస్యంగా ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమయింది. ఇంకా చాలా మంది ఉద్యోగులకు ఫారమ్ 12 అందుబాటులోకి రాలేదు. దీంతో తమ ఓటు హక్కు కోల్పోతామేమోననే అందోళన ఉద్యోగుల్లో వ్యక్తమయ్యింది. దీన్ని గమనించిన ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు ఈనెల 8వ తేదీ వరకు అవకాశం కల్పించారు. పారమ్ 12 అందని వారు కూడా ఈనెల ఏడు, ఎనిమిది తేదీల్లో స్థానిక ఆర్వోల నుండి వాటిని పొంది అదే రోజు ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. కాగా చాలా సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు గల్లంతయ్యాయి. నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్లు గల్లంతు కావడంపై టీడీపీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఇక్కడ దాదాపు వంద ఓట్లు గల్లంతయ్యాయి. చాలా చోట్ల ఓటింగ్ కేంద్రాల వద్ద ఉద్యోగుస్తులను అధికార పార్టీ నేతలు ప్రలోభాలకు గురి చేశారు. అద్దంకిలో వైసీపీ అభ్యర్థి హనిమిరెడ్డి ఓటింగ్ కేంద్రం వద్దనే ఉద్యోగులను ప్రభావితం చేయడానికి ప్రయత్నించారు. అనంతపురం జిల్లాలోనూ వైసీపీ నేతలు ఈవిధంగానే ప్రయత్నించారు. వీరిని టీడీపీ నేతలు అడ్డుకున్నారు. ఫారమ్ 12 పై గెజిటెడ్ ఆఫీసర్లు సంతకాలు చేసి స్టాంప్ వేయాల్సి ఉండగా చాలా సెంటర్లలో వీరు సంతకాలు పెట్టినా స్టాంపులు వేయడం లేదు. దీంతో ఈ ఓట్లు మురిగిపోయే ఆకాశముంది. మొత్తంగా మొదటి రోజు ఓటింగ్ మందకొడిగా సాగింది. మరో మూడు రోజుల పాటు ప్రభుత్వ ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకోవచ్చు. ఈనెల 9వ తేదీన పోస్టల్ బ్యాలెట్ బాక్సులను సీల్ వేసి స్ట్రాంగ్ రూమ్‌లకు తరలిస్తారు.



# గజదొంగ ముఖ్యమంత్రిని రాష్ట్రం నుంచి తరిమి కొట్టండి!

- నెలరోజుల్లో రాష్ట్రానికి శని వదిలి ప్రజాప్రభుత్వం రాబోతోంది
- ఎన్ని కేసులు పెడతావో పెట్టుకో... ఈ లోకేష్ తగ్గేదే లేదు
- కూటమి విజయదుందుభి వార్తలతోనే అరాచకశక్తులు పరార్
- చంద్రబాబు సీఎం అయిన వందరోజుల్లో రాష్ట్రానికి పెట్టుబడుల వరద
- పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి గోదావరి జిల్లాలకు న్యాయం చేస్తాం
- ఏలూరు యువగళం సభలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

ఏలూరు: మన ఊర్లోనో, ఇంట్లోనో దొంగలుపడితే ప్రజలంతా కలిసి తరిమికొడతాం.. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా 420 ఉన్నారు. ఆయన ఆస్తులకన్నా కేసులు లిస్టు పెద్దది, రాబోయే ఎన్నికల్లో అందరం కలసికట్టుగా తిరుగుబాటు చేసి గజదొంగను తరిమితరిమి కొట్టాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఏలూరు క్రాంతి కళ్యాణ మండపం వద్ద ఆదివారం జరిగిన యువగళం సభలో యువనేత లోకేష్ యువతనుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమానికి జర్నలిస్టు గోపి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... నెలరోజుల్లో రాష్ట్రానికి పట్టిన శని వదిలిపోతుంది, ప్రజా ప్రభుత్వం రాబోతోంది. ఇప్పుడు ఏనోటా విన్నా జరుగు జగన్ జరుగు, ఖాళీ చేయి కుర్చీ అనే నినాదమే విన్పిస్తోందన్నారు. ఎన్నికల ఫలితాల్లో కూటమి విజయ దుందుభి మోగిస్తోందన్న వార్తలతోనే రౌడీలు,గూండాలు, స్మగ్లర్లు, గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లు రాష్ట్రం వదిలి పారిపోతారు. అయితే ఎక్కడికి వెళ్లినా వారిని వదిలిపెట్టను. భూమండలంలో ఎక్కడున్నా పట్టుకొచ్చి వడ్డీతో సహా చెల్లిస్తాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై మాట్లాడినందుకు నాపై తాజాగా సీఐడీ కేసుపెట్టారు, మై డియర్ జగన్, ఎన్ని కేసులు పెట్టుకుంటావో పెట్టుకో, ఈ లోకేష్ తగ్గేదే లేదు. ఈ ప్రభుత్వంలో ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు. ఇప్పుడు నాపై 24వ కేసు పెట్టారు. 2014కి ముందు ఏనాడు నాపై కేసు లేదు. ఏనాడు తప్పు చేయలేదు. నిప్పులాగా బతికాను. జగన్ లా పరదాలు కట్టుకుని తిరగలేదు. చెట్లు నరకలేదు, దమ్ము, ధైర్యంతో ఉన్నాం. తప్పుచేయలేదు కనుకే ప్రజల ముందుకు ధైర్యంగా వచ్చాం. బాంబులకే భయపడని కుటుంబం మాది, నీ చిల్లర కేసులకు భయపడతారా? చంద్రబాబును అక్రమంగా తప్పుడు కేసుల్లో ఇరికించి 53రోజులు జైలులో పెట్టారు. అదే సింహం జగన్‌ను ఇప్పుడు వేటాడుతోంది. చట్టాన్ని ఉల్లంఘించిన వారి కోసమే ఎర్రబుక్ పెట్టా. ఈ బుక్ సుప్రీంకోర్టు వరకు వెళ్లింది. చట్టాన్ని అతిక్రమించి ప్రజలను వేధించినవారి పేర్లు ఎర్రబుక్‌లో రాశా. అటువంటి వారిపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేసి కఠిన చర్యలు తీసుకుంటామని లోకేష్ స్పష్టం చేశారు.

## అది ముమ్మాటికీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టే!

జగన్ ప్రభుత్వం తాజాగా తెచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ముమ్మాటికీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టే. వైసీపీ నాయకులు భూములు కొట్టేసేందుకే ఈ నల్లచట్టం తెచ్చారు. రూపాయిరూపాయి కూడబెట్టి తాత, తండ్రులు వారసులకు భూమిలిస్తే పాస్‌పుస్తకాలపై జగన్ ఫోటోలు వేసుకోవడమేమిటి? సర్వే రాళ్లపై కూడా ఫోటోలే. ఈ యాక్ట్ ప్రకారం ఒరిజినల్స్ తమ వద్ద ఉంచుకొని ప్రజలకు జిరాక్స్ ఇస్తారట. భూమి ఎవరిదో అధికారులే నిర్ణయిస్తారట.భూకబ్జాలతో గత అయిదేళ్లుగా జనాన్ని ఎన్ని ఇబ్బందులు పెట్టారో చూశాం. అటువంటి వాటిని చట్టబద్ధం చేసేందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారు. జగన్ కు ఇంకొక అవకాశం ఇస్తే మీ బిడ్డను అని భూమి లాక్కుంటాడు. మీ భూమి నాది అంటాడు. చంద్రబాబు స్పష్టంగా చెప్పారు. ప్రభుత్వం ఏర్పడ్డాక రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు దస్త్రంపైనే. మళ్లీ పాత చట్టం తెస్తాం, పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ ఫోటో ఉండదని లోకేష్ చెప్పారు.

## ముఖ్యమంత్రిగా జగన్ ఘోరంగా ఫెయిల్!

జగన్ స్కూలులో ఫెయిల్, కాలేజిలో ఫెయిల్, ప్రతిపక్ష నాయకుడిగా ఫెయిల్, ముఖ్యమంత్రిగా ఘోరంగా ఫెయిల్. జగన్ పాలనలో అడుగడుగునా ప్రజల ఇబ్బందులు పడుతున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయి. బడుగు, బలహీనవర్గాలపై యథేచ్ఛగా దాడులు చేస్తున్నారు. జగన్ సర్కారు నూటికి నూరుశాతం ఫెయిల్యూర్ ప్రభుత్వం. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేకపోవడానికి గంజాయి ప్రధాన కారణం. గంజాయి మాఫియాలతో పచ్చని కుటుంబాలు నాశనమవుతున్నాయి. దిశచట్టం లేకుండా పోలీస్ స్టేషన్లు పెట్టారు. చట్టంలేని కారణంగా మహిళలను వేధించే సైకోలకు వెంటనే బెయిల్ వస్తోంది. రౌడీలు, బ్లేడ్ బ్యాచ్‌లు బహిరంగంగా తిరుగుతున్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి వందరోజుల్లో గంజాయికి ఫుల్ స్టాప్ పెడతాం. స్మగ్లర్లను వెంటాడతాం. వందరోజుల్లో రాష్ట్రంలో గంజాయి లేకుండా చేస్తామని లోకేష్ అన్నారు.

## ఒక్క అవకాశం పేరుతో రాష్ట్రానికి తీరనినష్టం

గత ఎన్నికల్లో ఒక్క అవకాశం పేరుతో ఎంతో నష్టపోయాం.రాజధాని లేదు, పోలవరం నాశనమైంది, పెట్టుబడులు, ఉద్యోగాలు పోయాయి. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమైంది. గతంలో 10ఓట్ల తేడాతో రాష్ట్రంలో ఓ ఎంపి అభ్యర్థి ఓడారు. మంగళగిరిలో 2014లో 12 ఓట్లతో టిడిపి అభ్యర్థి ఓడారు. యువత ఎక్కడ ఉన్నా ఎన్నికల సమయానికి వచ్చి ఓటు వినియోగించుకోండి. గత అయిదేళ్లుగా రాష్ట్ర యువత చాలా నష్టపోయారు. రాష్ట్రానికి అత్యధిక పన్నులు కట్టే అమర్ రాజా సంస్థ విస్తరణ యూనిట్ వైసిపి వేధింపులతో తెలంగాణాకు వెళ్లిపోయింది.పొల్యూషన్, లేబర్ శాఖలతో వారిని వేధించారు. పెట్టుబడిదారులకు భరోసా కలగాలంటే కూటమి అభ్యర్థులు 160స్థానాలు గెలవాలి. జీవితంలో జగన్ సిఎం కాడని భరోసా వస్తేనే పెట్టుబడులు వస్తాయి. చంద్రబాబు సిఎం అయిన వందరోజుల్లో రాష్ట్రానికి పరిశ్రమలు వరదలా వస్తాయి. అధికారంలోకి వచ్చాక గోదావరి జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న పోలవరం, చింతలపూడి లిఫ్ట్ వంటి సాగునీటి ప్రాజెక్టులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తాం, గత ప్రభుత్వం 72 శాతం పూర్తిచేసిన పోలవరం ప్రాజెక్టుకు జగన్ రివర్స్ టెండరింగ్‌తో బ్రేక్ వేశారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక ఆగిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తాం. జగన్ బటన్ నొక్కుతున్నాడు. కానీ ఆ బటన్‌కు కరెంటులేదు, డబ్బులు పడటం లేదు. ఉమ్మడి మ్యానిఫెస్టోలో పొందుపర్చిన విధంగా పాత స్కూలు ఫీ రీఎంబర్స్‌మెంట్ విధానం అమలుచేస్తాం. కళాశాలల్లో ఆగిపోయిన మార్కుల లిస్టులను వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేసి విద్యార్థులకు అప్పగిస్తామని లోకేష్ చెప్పారు.

## సింగిల్ సింహం మట్టికరవడం ఖాయం

ముఖ్యమంత్రి జగన్ సింహం సింగిల్ అంటున్నాడు. సింహం ఎక్కడైనా పరదాలు కట్టుకుని వస్తుందా. వేటాడేందుకు రెండు సింహాలు వచ్చాయి, ఒకటి చంద్రబాబు, రెండు పవనన్న. జగన్ నీ టైమ్ అయిపోయింది. మే 13న రెండు సింహాల మధ్య నువ్వు మట్టి కరవడం ఖాయం. జగన్ నేను అనాథను అంటున్నాడు. తండ్రిని చంపి జడ్జి ముందు నేను అనాథను, కాపాడమని అడిగినట్లుగా ఆయన వ్యవహారశైలి ఉంది. ఎన్నిలపుడు జగన్ రెండు డ్రామాలు రక్తికట్టిస్తారు. మొదటిది శవరాజకీయాలు, రెండోది సానుభూతి. 2014లో తండ్రి శవాన్ని వాడారు. 2019లో బాబాయి శవాన్ని వాడారు. ఇటీవల పెన్షన్లు ఇవ్వకుండా 32 మంది వృద్ధులు చంపి ఆ శవాలతో రాజకీయం చేయాలని చూశారు. ఈ మధ్య జగన్‌పై స్పెషల్ గులకరాయి పడింది. ఆ రాయి సిఎంకు తగిలి, తర్వాత వెల్లంపల్లి రెండుకళ్లకు తగిలిందట. గులకరాయి కూడా కోడికత్తి లాంటిదే. సిఎం బస్సు యాత్ర చేసేటప్పుడు తొలిరోజు చిన్నగా ఉన్న బ్యాండేజి శ్రీకాకుళం వెళ్లాక పెద్దదైంది. బ్యాండేజీ తీశాక కనీసం అక్కడ చిన్న గీత కూడా లేదు. జగన్ సినిమాల్లోకి వెళ్లి ఉంటే బ్రహ్మానందంతో పోటీ పడేవారు. గతంలో కోడికత్తి తర్వాత బాబాయ్ శవం లేచింది. ఇప్పుడు ఎవరి శవం లేస్తుందోనన్నదే తన భయమని లోకేష్ వ్యంగ్యం ప్రదర్శించారు.

## వెళ్లిపోయిన పరిశ్రమలను తిరిగి రప్పిస్తాం

గత టిడిపి హయాంలో రెండు డిఎస్సీలు ఏర్పాటు చేశాం, 32వేల మందికి టీచర్ ఉద్యోగాలు ఇచ్చాం. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా 2.2 లక్షలమంది శిక్షణ ఇవ్వగా, 1.20లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయి. గతంలో పశ్చిమగోదావరిని గుండెల్లో పెట్టుకుని అభివృద్ధి చేశాం. గతంలో ఆక్వారంగాన్ని ప్రోత్సహించాం, విద్యుత్ సబ్సిడీ ఇచ్చాం. పట్టిసీమ పూర్తిచేశాం, చింతలపూడి ప్రాజెక్టు 80శాతం పూర్తిచేశాం, డిఫెన్స్‌కు భూములు, ఫార్మాకు భూములు కేటాయించాం. ఈ ప్రభుత్వం చేతగానితనం వల్ల అవన్నీ తెలంగాణాకు వెళ్లాయి. 2019లో ఒక్క అవకాశం మాయలో మోసపోయాం. జగన్ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 2.3లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తానన్నారు, చివరికి జాబ్‌లెస్ క్యాలెండర్ ఇచ్చారు, ప్రతిఏటా కానిస్టేబుల్ పోస్టులు అన్నారు, ఒక్క[illegible] పరిశ్రమలు పక్కరాష్ట్రాలకు వెళ్లిపోయాయి. 25కి 25కి ఎంపీలు ఇస్తే ఢిల్లీ మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తామన్నారు.31మంది ఎంపిలు అయ్యారు. ఏనాడైనా ప్రత్యేక హోదా,నిధుల గురించి అడిగిరా? పోలవరం ప్రాజెక్టు గురించి అడిగారా? ప్రభుత్వ అనాలోచిత చర్యలతో అమర్‌రాజా,లులూ, రిలయన్స్, జాకీ పక్క రాష్ట్రానికి పారిపోయాయి. ఒక్క ఛాన్స్ వల్ల రాష్ట్రం ఎంత నష్టపోయిందో యువత అంతా ఆలోచించాలి. మరో నెలలో టీడీపీ-జనసేన ప్రభుత్వం వస్తుంది, తొలి సంతకం మెగా డీఎస్సీపైనే, 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాలు ఇస్తాం, నిరుద్యోగులకు 3వేల నిరుద్యోగ భృతి ఇస్తాం. గతంలో వెళ్లిపోయిన పరిశ్రమలు రప్పించి, యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటాం. ఏపి ప్రజలకు పిలుపునిస్తున్నా, మేలుకోండి ఆంధ్రులారా... ఎన్నాళ్లు ఉద్యోగాలకోసం వలస వెళ్తాం. మనకు ఆత్మగౌరవం, పౌరుషంలేదా, రాజధాని కట్టు కోలేమా, రాష్ట్రానికి రాజధాని ఏర్పాటుచేసుకోవాలి. పక్కరాష్ట్రాల వారు ఉద్యోగాలకోసం మనవద్దకు వచ్చేలా అభివృద్ధి చేసుకోవాలి. ఇందుకోసం అత్యధిక మెజారిటీతో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించాలని లోకేష్‌పిలుపు ఇచ్చారు.

## బడేటి చంటి, మహేష్‌యాదవ్‌లను గెలిపించండి!

గోదావరి గర్జన అదిరిపోయింది, గోదావరి యూత్ పవర్ సూపర్. ద్వారకాతిరుమల ఆలయం ఉన్న పుణ్యభూమి ఈనేల. గోదావరి వాసుల మమకారం, వెటకారం కూడా సూపర్. ఇక్కడి ప్రజల ప్రేమ, ఆప్యాయత ఎవరూ మరువలేరు. ప్రపంచానికి రొయ్యలు, చేపలు పంపేది గోదావరి జిల్లాల నుంచే. ఏ రంగంలో చూసినా గోదావరి వాళ్లు నెం.1గా ఉంటారు. కష్టాన్ని నమ్ముకున్న వాళ్లు గోదావరి వాసులు. సాంప్రదాయంగా కోడి పందాలు వేస్తారు, వచ్చే సంక్రాంతికి వచ్చి ఇక్కడ కోడిపందాలు చూస్తా. గతంలో ఇదే గడ్డపై యువగళం పాదయాత్ర చేశా. ఇప్పుడు యువగళం సభకు ఇక్కడకు రావడం నా అదృష్టం.గత ప్రభుత్వ హయాంలో రూ1200 కోట్లతో బడేటి బుజ్జి ఏలూరును అభివృద్ధి చేశారు, ఇక్కడి ఎమ్మెల్యేగా ఉన్న నాని కరోనా సమయంలో మంత్రిగా ఉన్నా ఎంతోమంది చనిపోయారు, బాధేస్తోంది. వైద్యఆరోగ్య మంత్రిగా పనిచేసి, సొంత ప్రజల ఆరోగ్యాన్ని కాపాడలేకపోయారు. తాగునీరు కలుషితమైనపుడు నేనువచ్చా, ఇప్పటికీ అసమస్య పరిష్కారంలేదు.కార్పొరేటర్లు ప్రజలను వేధిస్తున్నారు. ఇదే రాజకీయం అనుకుంటున్నారు. ఎన్నికల తర్వాత అసాంఘిక శక్తులకు తగిన గుణపాఠం చెబుతాం. ఏలూరులో ఆగిపోయిన పనులన్నీ తిరిగి ప్రారంభించాలంటే ఎమ్మెల్యే, ఎంపిలను గెలిపించాలి. ఆనాడు బడేటి బుజ్జి ఏ ఆశయాలతో అభివృద్ధిచేశారో అదే ఆశయాలను చంటి ముందుకు తీసుకెళ్తారు. ప్రజల గురించి అహర్నిశలు ఆలోచించే వ్యక్తి చంటి. ఈసారి ప్రతిఓటు కీలకమైనది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని పవనన్న చెప్పిన మాటను అందరూ గుర్తు తెచ్చుకోవాలి. ఏలూరులో భూకబ్జాదారులు, గంజాయి బ్యాచ్‌ల భరతం పట్టాలంటే చంటిని అత్యధిక మెజారిటీతో అసెంబ్లీకి పంపాలి. కేంద్రం నుంచి నిధులు రాబట్టి అభివృద్ధి చేసేందుకు ఎంపి అభ్యర్థి మహేష్ యాదవ్‌ను గెలిపించాలి. ఆయన ఎంపి అయితే నిధులు, పెట్టుబడులు తెస్తారని లోకేష్ చెప్పారు.



# కేసులకు భయపడేది లేదు

## ఏలూరు యువగళం సభలో యువత ప్రశ్నలు - నారా లోకేష్ సమాధానాలు

ఏలూరు: ఈ ప్రభుత్వం పెట్టే తప్పుడు కేసులకు భయపడేది లేదని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పష్టం చేశారు. పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయటంతో పాటు యువతకు పెద్దఎత్తున ఉపాధి కల్పిస్తామన్నారు. ఏలూరులోని క్రాంతి కళ్యాణ మండపం వద్ద ఆదివారం జరిగిన యువగళం సభలో యువతనుద్దేశించి లోకేష్‌మాట్లాడారు. కార్యక్రమానికి జర్నలిస్టు గోపి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా యువత అడిగిన పలు ప్రశ్నలకు లోకేష్ సమాధానం ఇచ్చారు.



**జర్నలిస్ట్ గోపి:** ఎన్నికలు ఇక వారం మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు కూడా మీరు కేసులు పెట్టించుకోవాలా?

**నారా లోకేష్:** ఈ ప్రభుత్వంలో ఎవరైనా ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు. నాపై 23 కేసులు పెట్టారు. ఇప్పుడు అఫిడవిట్ రివైజ్ చేయాలి. నాపై 24వ కేసు వచ్చింది. ఎస్సీ, ఎస్టీ, హత్యాయత్నం కేసులు పెట్టారు. 2019కి ముందు నేను ఏనాడూ పోలీస్ స్టేషన్‌కు వెళ్లలేదు. ఇప్పుడు 6,7 సార్లు పోలీస్ స్టేషన్‌కు వెళ్లా. పోలీస్ స్టేషన్ మా అత్తగారిల్లులా మారింది. భయపడటం లేదు. మేం ఏనాడూ తప్పుచేయలేదు. నిప్పులా బతికాం. అందుకే జగన్ రెడ్డిలా మేం పరదాలు కట్టుకుని తిరగడం లేదు. ఏలూరులో ఆ చెట్లేం పాపం చేశాయి. జగన్ వస్తున్నాడని చెట్లను నరికించారు. మేం తప్పు చేయలేదు కనుకనే ధైర్యంగా ముందుకు వెళ్తున్నాం.

**జర్నలిస్ట్ గోపి:** దళితులపై దాడుల గురించి ఎన్నో వార్తలు వినాల్సి వచ్చింది. మీ ప్రభుత్వంలో ఇలాంటి వినపడవు అని హామీ ఇస్తారా?

**నారా లోకేష్:** చంద్రబాబు హయాంలో దళితులపై ఏనాడు దాడులు జరగలేదు. అత్యాచారాలు జరగలేదు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు గంజాయి మత్తులో తన దళిత డ్రైవర్ ను కిరాతకంగా చంపి డోర్ డెలివరీ చేశారు. అలాంటి వ్యక్తిని జగన్ రెడ్డి తన పక్కనే పెట్టుకుంటారు. కల్తీ మద్యంపై వీడియో పెట్టిన ఓం ప్రతాప్ ను పాపాల పెద్దిరెడ్డి రాత్రికిరాత్రే అతడిని చంపారు. ముఖ్యమంత్రి చుట్టూ ఉన్నవారే దాడులు చేస్తే ఇక రేపు మనకు భవిష్యత్ ఎలా ఉంటుంది? దళిత సోదరులకు చంద్రబాబు 27 సంక్షేమ పథకాలు తీసుకువచ్చారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, పీజీ ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీ విద్య తీసుకువచ్చిన వ్యక్తి చంద్రబాబు. అదీ దళితుల అభ్యున్నతి పట్ల మా చిత్తశుద్ధి.

**యువకుడు:** నా ఒక్క ఓటు వేయకపోతే వచ్చే నష్టం, లాభం ఏమిటి? ఫీజు రీయింబర్స్‌మెంట్ గతంలో డైరెక్ట్ గా కాలేజీలకు ఇచ్చేవారు. జగన్ రెడ్డి వచ్చిన తర్వాత బకాయిలు పెట్టారు. దీనికి పరిష్కారం చూపాలి.

**నారా లోకేష్:** ఒక్క అవకాశం పేరుతో మనం నష్టపోయాం. రాజధాని లేకుండా పోయింది. పోలవరం నాశనం అయింది. పెట్టుబడులు రాలేదు, పరిశ్రమలు రాలేదు. ఉద్యోగం, ఉపాధి లేదు. ప్రతి ఓటు ముఖ్యమే. గతంలో 10 ఓట్ల తేడాతో ఎంపీలు గెలిచినవారు, ఓడిపోయిన వారు ఉన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో 2014లో 12 ఓట్ల తేడాతో టీడీపీ ఓడిపోయింది. ప్రతి ఓటు ముఖ్యం. దానిని సద్వినియోగం చేసుకోవాలి. జగన్ రెడ్డి ఫీజు రీయింబర్స్ మెంట్ బటన్ నొక్కుతున్నా డబ్బులు పడటం లేదు. హాల్ టికెట్లు, సర్టిఫికెట్లు కావాలంటే విద్యార్థులను డబ్బులు చెల్లించమంటున్నారు. మేం వచ్చిన తర్వాత పాత ఫీజురీయింబర్స్ మెంట్ విధానం అమలు చేస్తాం. యువగళం పాదయాత్రలో ఓ వ్యక్తి తన బాబుకు ఫీజు రీయింబర్స్‌మెంట్ రాలేదని చెప్పారు. ఇప్పుడే అప్పు చేసి లక్షా80వేలు ఫీజు కట్టి సర్టిఫికెట్ తీసుకెళ్తున్నానని చెప్పారు. ఇలా ఎన్నో వేలమంది ఉన్నారు. వచ్చే ప్రభుత్వంలో పాత స్కూల్ ఫీజు రీయింబర్ మెంట్ విధానం అమలుచేస్తాం. నిన్న కడప ఎయిర్‌పోర్ట్ లో ఫ్లైట్ ఎక్కుతుంటే అక్కడున్న సిబ్బంది కూడా వారి పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పడలేదని చెప్పారు. మన ప్రభుత్వంలో వన్ టైం సెటిల్‌మెంట్ చేసి సర్టిఫికెట్లు అందేలా చేస్తాం.

**యువతి:** యువత ఇక్కడ ఐటీ ఉద్యోగాలు లేక హైదరాబాద్ వెళ్తున్నారు. ఐటీతో పాటు ఇతర రంగాల ఉద్యోగాలపై కూడా అవగాహన కల్పిస్తారా? మా నాన్న గారికి 98డీఎస్సీ ద్వారా 25ఏళ్లకు ఉద్యోగం వచ్చింది. వారిని పర్మినెంట్ చేస్తామని ఎక్కడా చెప్పలేదు.

**నారా లోకేష్:** జగన్ రెడ్డి ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగాలు క్రమబద్ధీకరణ చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పారు. మేం వచ్చిన తర్వాత పరిశీలించి చర్యలు తీసుకుంటాం. హైదరాబాద్‌లో చంద్రబాబునాయుడు సైబర్ టవర్స్ నిర్మించి ఐటీని ప్రోత్సహించారు. నేడు హైదరాబాద్ ఐటీలో 15 లక్షల మంది పనిచేస్తున్నారు. విశాఖలో డేటా సెంటర్ కోసం అదానీతో ఒప్పందం చేసుకున్నాం. భూములు కూడా కేటాయించాం. జగన్ రెడ్డి వచ్చిన తర్వాత వారు వెళ్లిపోయారు. ఐటీ శాఖ మంత్రి పరిశ్రమలపై ప్రశ్నిస్తే కోడిముందా, గుడ్డు ముందా అని మాట్లాడతారు. విశాఖలో ఐటీ పరిశ్రమ లు తీసుకువస్తాం. ఆనాడు క్యాండ్యుయెంట్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ లాంటి పరిశ్రమలు తీసుకువచ్చాం. నేడు వైకాపా చేతగానితనం వల్ల పక్క రాష్ట్రాలకు వెళ్లి పోయాయి. వంద రోజుల్లో ఈ పరిశ్రమలన్నీ ఆంధ్ర రాష్ట్రానికి వస్తాయి. చంద్రబాబు అంటే బ్రాండ్. జగన్ రెడ్డి అంటే జైలు. చంద్రబాబునాయుడును చూస్తే కియా, సెల్‌ఫోన్ తయారుచేసే కంపెనీలు గుర్తుకు వస్తాయి. జగన్ ను చూస్తే బూమ్ బూమ్, ప్రెసిడెంట్ మెడల్, ఆంధ్రా గోల్డ్, 9 గుర్రాలు, గంజాయి గుర్తుకువస్తాయి. మేం పెట్టుబడులు తీసుకువచ్చి ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తాం.

**రాంప్రసాద్:** ఏలూరు కాలువల్లో మా చిన్నప్పుడు నీళ్లు చూశాం. మీ ప్రభుత్వంలో మళ్లీ చూడొచ్చా?

**నారా లోకేష్:** పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి నీరు అందిస్తాం. అందుకే పట్టిసీమ, చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్. పోల వరం పనులు మనం 72శాతం పూర్తిచేస్తే జగన్ రివర్స్ గేర్ వేశారు. నేడు ఆ ప్రాజెక్టే ప్రమాదంలో పడింది.

**దుర్గాప్రసాద్:** నేను డీఎస్సీ ఆస్పిరెంట్‌ను. మీరు డీఎస్సీ ఖాళీలు భర్తీచేస్తారని నాకు నమ్మకం ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు సరైన పౌష్టికాహారం అందివ్వడం లేదు. మీరు వచ్చిన తర్వాత పరిస్థితిలో మార్పు తీసుకువస్తారా? ఏలూరులోని గవర్నమెంట్ డిగ్రీ కాలేజీకి ఇప్పటికీ భవనాలు లేవు. కనీసం మరుగుదొడ్లు కూడా లేవు. ఈ సమస్యలకు మీరు పరిష్కారం చూపిస్తారా?

**నారా లోకేష్:** చంద్రబాబు తొలి సంతకం మెగా డీఎస్సీపైనే. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మెస్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు పెంచలేదు. కానీ ఖైదీలకు రావాల్సిన డబ్బులు మాత్రం పెంచారు. ఖైదీలకు ఇచ్చే గౌరవం విద్యార్థులకు ఇవ్వడం లేదు. మేం వచ్చిన తర్వాత మెస్ ఛార్జీలు పెంచుతాం. ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి మొదటి మూడేళ్లలో శాశ్వత భవనాలు నిర్మిస్తాం.

- (మిగతా వివరాలు 7లో)



**శేషవర్ధన్ నాయుడు:** ఈ ముఖ్యమంత్రి 420 ముఖ్యమంత్రి, దగా ముఖ్యమంత్రి, ఖైదీ నెం.6093. యువకులకు అన్యాయం చేశారు. దీనిపై 5 గంటలు చర్చించినా చాలదు. నేను బెంగుళూరులో జాబ్ చేస్తాను. మీ రాజధాని ఏంటి అని అడిగారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తీసుకువచ్చారు. నా స్నేహితుడికి ఉన్న అరెకరం భూమి పోతే వారి పరిస్థితి ఏమిటి? మా భూములు సేఫా, కాదా?

**నారా లోకేష్:** పొరపాటున ఇంకో అవకాశం ఇస్తే జగన్‌రెడ్డి మీ భూములు లాక్కుంటారు. మీ బిడ్డను కదా అని మీ భూములు కబ్జా చేస్తారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేసే రెండో సంతకం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుపై చేస్తారు. పాతవిధానం తీసుకువస్తాం. పట్టాలపై జగన్‌రెడ్డి ఫోటో ఉండదు. గతంలో ఏ విధం గా భూహక్కులు కల్పించామో ఆ విధానం తీసుకు వస్తాం. మనది ఒకే రాష్ట్రం,ఒకే రాజధాని అమరావతి.



**తంగిరాల అక్షయశ్రీ:** మీరు, చంద్రబాబు ఎప్పుడు మాట్లాడినా రాయలసీమ, అమరావతిని అభివృద్ధి చేస్తామని చెబుతారు. మా గోదావరి జిల్లాలకు మీరు ఏం చేస్తారు?

**నారా లోకేష్:** టీడీపీ హయాంలో గోదావరి జిల్లాల్లో ఆక్వారంగాన్ని ప్రోత్సహించాం. ఎగుమతుల్లో నెం.1గా నిలిపాం. పామాయిల్ రైతులను పెద్దఎత్తున ప్రోత్సహిం చాం. వరికి మద్దతు ధర కల్పించాం. కాకినాడలో ఐటీ పరిశ్రమలు తీసుకువచ్చాం. డిఫెన్స్, ఫార్మాలో ఎక్కువ అవకాశాలు ఉన్నాయని భావించి ఒప్పందాలు చేసు కున్నాం.జగన్‌రెడ్డి వచ్చిన తర్వాత పరిశ్రమలను వెనక్కి పంపారు. నెల రోజులు ఓపికపట్టండి. మొదటగా మేజర్ రహదారులన్నీ సిమెంట్ రహదారులుగా చేస్తాం. గతంలో మాదిరిగా పరిశ్రమలు తీసుకువస్తాం, ఆక్వా రంగాన్ని ప్రోత్సహిస్తాం.



**చాందిని:** మన విద్యారంగంలో ఏమేం మార్పులు తీసుకువస్తారు? ఉద్యోగాల భర్తీ ఏవిధంగా చేస్తారు?

**నారా లోకేష్:** కేజీ నుంచి పీజీ వరకు కరిక్యులమ్ ను రీవ్యాంప్ చేస్తాం. జగన్‌రెడ్డి పాలనలో మహిళలపై దాడులు పెరిగాయి.మహిళలను గౌరవించేలా ప్రక్షాళన చేస్తాం. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియ మిస్తాం. పాఠశాలల రేషనలైజేషన్ పేరుతో జగన్‌రెడ్డి తీసుకువచ్చిన 117జీవోను రద్దుచేస్తాం. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, విదేశీ విద్య, స్కూల్ ఫీజు రీయింబర్స్ మెంట్, పీజీ రీయింబర్స్‌మెంట్ పథకాలు తిరిగి అమలుచేస్తాం. టీడీపీ హయాంలో 11 డీఎస్సీల ద్వారా 1,70,000 పోస్టులు భర్తీ చేశాం. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే తొలి సంతకం మెగా డీఎస్సీపైనే. సింగిల్ నోటిఫికేషన్ ద్వారా ప్యూన్ నుంచి గ్రూప్స్ వరకు పోస్టులు భర్తీచేస్తాం. యూనిఫైడ్ జాబ్ కేలండర్ తీసుకువచ్చి ఐదేళ్లలో ఉద్యోగాలు భర్తీ చేస్తాం.

# కేసులకు భయపడేది లేదు





**మౌస్మిత:** నేను డెంటల్ డాక్టర్‌ను. ఐదేళ్లు కష్టపడి చదివాను. ప్రభుత్వ ఉద్యోగాల్లో మాకు ఇచ్చేవి రెండు. అవి కూడా అందడం లేదు. మా వరకు అందడం లేదు. మీరు వచ్చిన తర్వాత ఏం చేస్తారు? మీ ఉద్దేశంలో ఈ ప్రభుత్వం పాస్ అయిందా, ఫెయిల్ అయిందా?

**నారా లోకేష్:** జగన్‌రెడ్డి స్కూల్లోనే ఫెయిల్, కాలేజీలో ఫెయిల్, ప్రతిపక్ష నాయకుడిగా ఫెయిల్, ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఘోరంగా ఫెయిల్యూర్. ప్రజ లు అడుగడుగునా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అన్ని ధరలు పెరిగాయి. రైతు ఆత్మహత్యలు పెరిగాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేవు. బడుగు, బలహీన వర్గాలపై దాడులు పెరిగాయి. కార్పోరేషన్లకు ఇవ్వాల్సి న నిధులు ఇవ్వరు. ఈ ప్రభుత్వం నూటికి నూరు శాతం ఫెయిల్యూర్ ప్రభుత్వం. డెంటల్ పోస్టుల భర్తీపై పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

**జర్నలిస్ట్ గోపీ:** అనాటి పరిస్థితులను మనం టీడీపీలో చూడవచ్చా.

**నారా లోకేష్:** టీడీపీ ఒక యూనివర్శిటీ లాంటిది. బాలయోగిని, ప్రతిభాభారతిని, ఎర్రన్నాయుడుని రాజకీయంగా ప్రోత్సహించింది తెలుగుదేశం పార్టీ. అన్న ఎన్టీఆర్ డాక్టర్లు, ఇంజనీర్లు, మీడియా మిత్రులకు రాజకీయంగా అవకాశం కల్పించారు. అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు కూడా డాక్టర్లు, మీడియా మిత్రులకు అవకాశం కల్పించారు. తెలుగువారు ఎక్కడున్నా నెం.1 ఉండాలనేదే మా లక్ష్యం. కులం, మతం మాకు తెలియదు. తెలంగాణ నుంచి ముఖ్యమంత్రులు అయిన ఇద్దరు టీడీపీ యూనివర్శిటీ నుంచే వచ్చారు. అదీ తెలుగుదేశం గొప్పదనం.

**యువతి:** మా అమ్మ అంగన్ వాడీ ఆయమ్మగా 19 ఏళ్లుగా పనిచేస్తున్నారు. వారికి ఎలాంటి ప్రమోషన్లు ఇవ్వడం లేదు. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత మా అమ్మలాంటి వారికి న్యాయం చేయాలి. గతంలో బడేటి బుజ్జిది చాలా మంచి మనసు. ఇప్పుడున్న ఎమ్మెల్యే ఇష్టానుసారంగా చేస్తున్నారు. మరోవైపు ఏలూరులో కార్పొరేటర్ల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. కార్పొ రేటర్ బుజ్జివరపు రమేష్ 30 నుంచి 40 ఇళ్లు కబ్జా చేశారు. మాకు వచ్చిన ఇల్లు కూడా కబ్జా చేశారు. ఎమ్మెల్యే చుట్టూ తిరిగినా పరిష్కారం లభించలేదు. అలాంటి కార్పొరేటర్‌కు ఎమ్మెల్యే అండగా ఉన్నారు. ఇలాంటి ఎమ్మెల్యేను మీరు గెలిపిస్తారా? టీడీపీని గెలిపిస్తేనే మనకు భవిష్యత్ ఉంటుంది. మన బుజ్జి లాంటి మనస్తత్వం ఉన్న వ్యక్తి చంటి. ఆయనను గెలిపించండి.

**నారా లోకేష్:** అందుకే ఎర్రబుక్ తీసుకువచ్చాం. చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలను ఇబ్బందులు పెట్టిన నాయకులు, అధికారులపై న్యాయవిచారణ చేయించి కఠిన చర్యలు తీసుకుంటాం. చంద్రబాబు హయాంలో అంగన్ వాడీల సమస్యలు పరిష్కరించారు. జీతాలు రెండుసార్లు పెంచారు. జగన్ రెడ్డి హయాంలో జీతాలు పెంచలేదు. అంగన్ వాడీలు ధర్నాలు కూడా చేశారు. మేం అండగా నిలిచాం. వైకాపా ప్రభుత్వం అంగన్ వాడీలపై కేసులు పెట్టారు, లాఠీఛార్జీ చేశారు. కొంతమంది టీచర్లను జైలుకు కూడా పంపారు. వచ్చేది ప్రజా ప్రభుత్వమే. అంగన్ వాడీలకు న్యాయం చేస్తాం.

**యువతి:** 20 డివిజన్ కార్పొరేటర్ మాకు 25 ఏళ్లుగా జీవనాధారమైన బుక్ షాప్ విషయంలో అన్యాయం చేశారు. మీరు ఆదుకోవాలి.

**నారా లోకేష్:** చంద్రబాబుని చూస్తే రౌడీలు, బ్లేడ్ బ్యాచ్,గంజాయి స్మగ్లర్లు భయపడతారు, వణుకుతారు. చంద్రబాబునాయుడు కూటమికి మెజార్టీ వచ్చిందని ఎప్పుడైతే ఫ్లాష్ న్యూస్ వస్తుందో ఇలాంటి రౌడీలు, బ్లేడ్ బ్యాచ్ లు రాష్ట్రాన్ని వదిలి పారిపోతారు. కానీ ఎక్కడకు పోయినా వదిలిపెట్టం. వడ్డీతో సహా కక్కిస్తాం.



**జర్నలిస్ట్ గోపీ:** మమ్మల్ని గెలిపించడం మాత్రమే కాదు.. 160 సీట్లలో గెలిపిస్తేనే పరిశ్రమలు రావడానికి భరోసా ఉంటుందని చెబుతున్నారు. ఈ స్థాయిలో గెలిపించాలని చెప్పడం వెనుక మీ ఉద్దేశం ఏమిటి?

**నారా లోకేష్:** గత ఐదేళ్లుగా చాలా మంది నష్టపోయారు. పెట్టుబడులు పెట్టిన వారిపై కేసులు పెట్టి వేధించారు. అమర్ రాజా బ్యాటరీ యజమాని గల్లా జయదేవ్ టీడీపీ ఎంపీ అని వేధించారు. దీంతో తెలంగాణలో వారి ప్లాంట్ ను విస్తరించారు. పారిశ్రామిక వేత్తలు పెట్టుబడులు పెట్టాలంటే భరోసా కావాలి. 160 స్థానాల్లో కూటమి గెలవాలి. జీవితంలో జగన్ రెడ్డి ఇక ముఖ్యమంత్రి కాదు అని నమ్మకం కలిగితేనే పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తారు. అప్పుడే యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

**సూర్య:** నేను జావా లాంటి అనేక కోర్సులు చేశాను. కానీ యాప్ డెవలప్ చేయాలంటే ఖర్చు అవు తుంది. ఈ ప్రభుత్వం ఎలాంటి ప్రోత్సాహకాలు అందిం చడం లేదు. మీరు ప్రోత్సహిస్తారా?

**నారా లోకేష్:** మీలాంటి యువకులను ప్రోత్సహిం చేందుకు ఆనాడు విశాఖలో స్టార్టప్ విలేజ్ ఏర్పాటు చేశాం. అనేక స్టార్టప్‌లు వచ్చాయి. జగన్‌రెడ్డి పాలనలో స్టార్టప్‌లు ఇబ్బందుల్లో పడ్డాయి. ఎంట్రోపెన్యూర్ అంటే జగన్‌రెడ్డికి అవగాహన లేదు. నెల రోజులు ఓపిక పట్టండి. స్టార్టప్ విలేజ్ ద్వారా యువతను ప్రోత్సహిస్తాం.

**జర్నలిస్ట్ గోపీ:** ఏ యువత ప్రశ్నించినా ఉద్యోగాల గురించే మాట్లాడుతున్నారు. దీనిపై మీరు ఏం సమాధానం చెబుతారు?

**నారా లోకేష్:** నేడు యువతకు ఉద్యోగాలు లేవు, పరిశ్రమలు లేవు. లక్షలు ఖర్చుపెట్టి పిల్లలను చదివిస్తున్నారు. పాదయాత్రలో వారి ఆవేదన నాకు అర్థమైంది. అందుకే చంద్రబాబు ఒక్కో జిల్లాకు ఒక్కో ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి వికేంద్రీకరణ చేశారు. పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారు. టీడీపీ హయాంలో 6లక్షల ఉద్యోగాలు కల్పించారని ఈ ప్రభుత్వమే ఒప్పుకుంది. వచ్చే ప్రభుత్వంలో పెద్దఎత్తున పరిశ్రమలు తీసుకువచ్చి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. ఇందుకోసం సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలి.

**నవ్య:** జగన్‌రెడ్డి తీసుకువచ్చిన దిశ చట్టం అసలు ఉందా? రోజూ అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి. దీనిని ఎలా అరికడతారు? ఏలూరుకు ఎలాంటి పరిశ్రమలు తీసుకువస్తారు?

**నారా లోకేష్:** గంజాయి వల్ల అఘాయిత్యాలు జరుగుతున్నాయి. అసలు దిశ చట్టమే లేదు. పోలీస్ స్టేషన్ మాత్రం ఉంది. నిర్భయ చట్టం ద్వారా నిందితులను కఠినంగా శిక్షిస్తే భయపడేవారు. ఇప్పుడు రౌడీలు, బ్లేడ్ బ్యాచ్‌లు రెచ్చిపోతున్నారు. మేం ఎవరినీ వదిలిపెట్టం. వంద రోజుల్లో గంజాయికి ఫుల్ స్టాప్ పెడతాం. ఏలూరులో డిఫెన్స్ సెక్టార్‌ను ప్రోత్సహిస్తే జగన్‌రెడ్డి పట్టించుకోలేదు. మేం వచ్చిన తర్వాత ఆగిపోయిన పనులు ప్రారంభిస్తాం.



**ఎంఎస్ కే నాయుడు:** నేను కాపు సామాజిక వర్గానికి చెందినవాడిని. టీడీపీ హయాంలో కాపు కార్పొరేషన్ ద్వారా కాపులకు బ్యాంకు రుణాలు అందించారు. నేడు జగన్ రెడ్డి మాపై కక్షసాధింపుగా కాపు కులస్థులను ఆదుకోవడం లేదు. మన ప్రభుత్వం రాగానే ఏం చేస్తారు?

**నారా లోకేష్:** చంద్రబాబు కాపుల కోసం కార్పొరేషన్ ఏర్పాటుచేసి దామాషా ప్రకారం ఉపకులాల వారీగా నిధులు కేటాయించారు. నిరుపేదలను పేదరికం నుంచి బయటకు తీసుకువచ్చేందుకు కృషిచేశారు. బీసీ, ఎస్సీ, బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా కూడా నిధులు మంజూరుచేసి ఆదుకున్నాం. వచ్చే ప్రభుత్వంలో దామాషా ప్రకారం కార్పొరేషన్ కు నిధులు కేటాయిస్తాం. పేదరికానికి కులం, మతం ఉండదు. శాశ్వతంగా పేదరికాన్ని నిర్మూలిస్తాం. రుణాలు, సబ్సిడీలు ఇచ్చి ఆదుకుంటాం.

**బాలు:** 2019లో మద్యపాన నిషేధం చేస్తానని ఓ పెద్దమనిషి హామీ ఇచ్చారు. మద్యపాన నిషేధం సంగతి తర్వాత చీప్ లిక్కర్లన్నీ ఇక్కడే ఉన్నాయి. దీనివల్ల మా తండ్రి మద్యానికి బానిసై కుటుంబాన్ని పట్టించుకోవడం లేదు. దీనిపై మీరేం చేస్తారు?

**నారా లోకేష్:** మద్యాన్ని నియంత్రిస్తాం. పాత మద్యం విధానం అమలుచేస్తాం.బెల్ట్ షాపులకు ఫుల్‌స్టాప్ పెడతాం. మొదటివంద రోజుల్లో ఇవన్నీ చేస్తాం.



**నీహా:** రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకువచ్చేందుకు మీరు ఏం గ్యారెంటీ ఇస్తారు? ముస్లిం మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్ విషయంలో, బాలికల విద్య విషయంలో ఎలాంటి గ్యారెంటీ ఇస్తారు?

**నారా లోకేష్:** మన రాష్ట్రంలోనే ఉద్యోగాలు కల్పిస్తాం. అందుకే బాబు ష్యూరిటీ-భవిష్యత్ కు గ్యారెంటీ అని చెప్పాం. గతంలో హైదరాబాద్ ను అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుది. నెల రోజుల్లో మన ప్రభుత్వం వస్తుంది. బాబు ష్యూరిటీ-భవిష్యత్ కు గ్యారెంటీ. చంద్రబాబు ముస్లిం మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్‌ను కాపాడతామని హామీ ఇచ్చారు. అవసరమైతే సుప్రీంకోర్టులో బెస్ట్ లాయర్స్‌ను పెడతామని చెప్పారు. విద్యకు సంబధించి బెస్ట్ అవలైబుల్ స్కూల్స్, పీజీ, కాలేజీ ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీ విద్య లాంటి పథకాలు తిరిగి ప్రారంభిస్తాం.



**యామిని వర్మ:** క్యాస్ట్ ఈక్వాలిటీ గురించి మాట్లా డుతున్నా. మేం ఎంత కష్టపడినా మాకు ర్యాంకులు రావడం లేదు. ఉద్యోగాల కోసం పరిశ్రమలు ఎక్కువగా తీసుకువస్తారా?

**నారా లోకేష్:** కియా, ఫాక్స్ కాన్, జోహో, హెచ్ సీఎల్ వచ్చింది టీడీపీ హయాంలోనే. 39వేల పరిశ్రమ లు తీసుకువచ్చి 6లక్షల మందికి ఉద్యోగాలు కల్పిం చాం. మళ్లీ పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తాం. కేంద్రం ఓసీల్లో నిరుపేదలకు 10శాతం రిజర్వేషన్ తీసుకువచ్చింది. బడుగు, బల హీనవర్గాలతో పాటు, నిరుపేద ఓసీలకు ఉద్యోగాలు, చదువుల్లో అవకాశాలు కల్పించే బాధ్యత టీడీపీ తీసుకుంది.



చైతన్యరథం

# జగన్‌కు మరో షాక్!

# పోలీస్ బాస్‌పై ఈసీ వేటు

- డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి బదిలీ
- ఇద్దరు డీఎస్పీలపైనా చర్యలు
- చంద్రబాబుపై దుష్ప్రచారం.. సజ్జల భార్గవ్‌పై సీఐడీ విచారణకు ఆదేశం

అమరావతి: సీఎం జగన్‌కు ఎన్నికల సంఘం భారీ షాక్ ఇచ్చింది. దాదాపు మూడేళ్లుగా జగన్ భక్త అధికారిగా నడుచుకున్న డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిపై ఎట్టకేలకు ఆదివారం ఈసీ బదిలీ వేటు వేసింది. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన నెలన్నర తర్వాత.. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని, పోలీసు యంత్రాంగం అధికార పార్టీకి పూర్తిగా కొమ్ముకాసేలా పనిచేస్తోందం టూ పలుమార్లు ప్రతిపక్షం ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఈసీ ఈ ఆదేశాలు జారీ చేసింది. తక్షణమే విధుల నుంచి వైదొలగాలని పేర్కొంది. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఆయనకు ఎలాంటి బాధ్యతలు అప్పగించొద్దని పేర్కొంటూ సీఎస్ జవహర్ రెడ్డికి ఆదేశాలిచ్చింది. డీజీపీగా నియమించేందుకు సోమవారం ఉదయం 11గంటల్లోగా ముగ్గురు సీని యర్ ఐపీఎస్ అధికారుల పేర్లను పంపించాల్సిందిగా ఈసీ ఉత్తర్వుల్లో పేర్కొంది. వీరందరికీ సంబంధించిన ఐదేళ్ల పనితీరు నివేదిక, విజిలెన్స్ క్లియరెన్స్ నివేదికల్ని కూడా కమిషనుకు పంపించాల్సిందిగా సూచించింది. గత కొంతకాలంగా విపక్షాల నుంచి పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు రావడంతో ఈసీ చర్యలకు ఉపక్రమించిం ది. ఈసీ ఆదేశాల మేరకు డీజీపీని బదిలీ చేస్తూ సీఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు జీవో నెంబర్ 850 విడుదల చేశారు.

అదే విధంగా అధికారపార్టీ తొత్తులుగా పనిచేస్తున్న ఇద్దరు డీఎస్పీలపైనా ఎన్నికల సంఘం వేటు వేసింది. అంతే కాకుండా సోషల్ మీడియాలో టీడీపీ అధినేత చంద్రబాబుపై తప్పుడు ప్రచారం చేస్తున్న వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ సజ్జల భార్గవరెడ్డిపై సీఐడీ విచారణకు ఎన్నికల సంఘం ఆదేశించింది.

ఎన్నికల్లో డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి ఏకపక్షంగా వ్యవ హరిస్తున్నారంటూ విపక్ష పార్టీలు గత కొంతకాలంగా తీవ్ర ఆరోపణలు చేస్తున్నాయి. ఆయన పక్షపాత వైఖరిని అవలంబిస్తున్నారని విపక్ష పార్టీల నేతలు అనేక సందర్భాల్లో విమర్శించాయి. ఇదే విషయమై ఎన్నికల సంఘానికి పలుమార్లు ఫిర్యాదులు కూడా చేశారు. ఈ ఫిర్యాదులను పరిశీలించిన కేంద్ర ఎన్నికల కమిషన్.. డీజీపీపై చర్యలకు ఉపక్రమించింది.

డీజీపీ రాజేంద్రనాథరెడ్డి తొలి నుంచి వైకాపా కార్యకర్తలా పనిచేస్తున్నారన్న విమర్శలు మూటగట్టుకు న్నారు. చంద్రబాబు సహా టీడీపీ నేతలు, కార్యకర్తలపై దమననీతినే పాటించారు. కేవలం టీడీపీని అణిచివేసేందుకే తనను జగన్ డీజీపీ పదవిలో కూర్చోబెట్టారన్నట్లుగా వ్యవహరించారు. పతిపక్షాలపై అధికార వైసీపీ నేతలు ఎన్ని దాష్టీకాలుకు పాల్పడినా డీజీపీ ఏ రోజూ పట్టించుకోలేదు. ప్రతిపక్ష నాయకులు, ప్రభుత్వ విధానాల్ని ప్రశ్నించేవారిని ఉక్కుపాదంతో అణచివేసేందుకు ప్రయత్నించారు. తప్పుడు కేసులు పెట్టి, అక్రమంగా అరెస్టు చేయించారు. ప్రభుత్వ వైఫల్యాల్ని ప్రశ్నించినవారి గొంతులు నొక్కారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టినవారినీ కేసులతో వేధించారు. విపక్ష పార్టీలు, ఉద్యోగ సంఘాలు నిరసనకు పిలుపునిచ్చినా గృహ నిర్బంధాలు చేశారు. మాచర్లలో వైకాపా నాయకులు విధ్వంసానికి దిగి, తెదేపా నాయకుల ఇళ్లు, పార్టీ కార్యాలయాలకు నిప్పంటించి విధ్వంసకాండకు పాల్పడితే వాళ్లనే వెనకేసుకొస్తూ,ప్రతిపక్షానిదే తప్పన్నట్లుగా మాట్లాడారు. వైకాపా అరాచకాలపై ఫిర్యాదు చేసేందుకు విపక్ష పార్టీల్లో ఎంత ముఖ్యనేతలు వెళ్లినా ఆయన అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాతే విపక్ష నేతలకు ఆయన కలుసుకునే అవకాశం ఇచ్చారు.



### సీనియర్లను పక్కనపెట్టి మరీ..

డీజీపీ హోదా కలిగిన 11 మంది సీనియర్ ఐపీఎస్ అధికారులను పక్కనపెట్టేసి మరీ కేవీ రాజేంద్రనాథరెడ్డిని ఇన్‌ఛార్జి డీజీపీగా నియమించిన జగన్ ప్రభుత్వం.. రెండేళ్లుగా ఆయన్ను అదే హోదాలో కొనసాగించింది. పూర్తిస్థాయి డీజీపీ ఎంపిక కోసం అర్హులైన అధికారుల వివరాలతో జాబితా పంపాలని కేంద్ర హోంశాఖ పదే పదే లేఖలు రాసినా పట్టించుకోలేదు. డీజీపీ నియామకం విషయంలో సుప్రీంకోర్టు ఆదేశాలను సైతం పట్టించుకోలేదు. జగన్‌కు పూర్తిగా అనుకూలమైన వ్యక్తి కావటంతో సీనియారిటీ జాబితాలో చివరన ఉన్నప్పటికీ రాజేంద్రనాథరెడ్డిని ఇన్‌ఛార్జి డీజీపీ పదవి వరించింది. 1992 బ్యాచ్ అధికారైన ఆయన అదనపు డీజీపీ నుంచి డీజీపీ హోదాకి పదోన్నతి పొందిన కొద్ది రోజుల్లోనే...ఇన్‌ఛార్జి డీజీపీగా నియమిస్తూ 2020 ఫిబ్రవరి 15న జగన్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డీజీపీగా ఉన్న గౌతం సవాంగ్‌ను ఆకస్మికంగా, అర్ధాంతరంగా ఆ పోస్టు నుంచి పక్కకు తప్పించి.. ఆ స్థానంలో ఇన్‌ఛార్జి డీజీపీగా కేవీ రాజేంద్రనాథరెడ్డిని నియమించిన జగన్ ప్రభుత్వం నిబంధనలను తుంగలో తొక్కింది.

### ఇద్దరు డీఎస్పీలు బదిలీ

రాష్ట్రంలో ఇద్దరు డీఎస్పీలపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంది. వివాదాస్పద అధికారులను బదిలీ చేస్తూ ఆదివారం ఆదేశాలు జారీ చేసింది. అనంతపురం టౌన్ డీఎస్పీ వీరరాఘవరెడ్డి, రాయచోటి డీఎస్పీ సయ్యద్ మహబూబ్ బాషాలను బదిలీ చేసింది. టీడీపీ నేతల ఫిర్యాదుపై విచారణ జరిపిన ఈసీ ఈ చర్యలు తీసుకుంది. అనంతపురం టౌన్ లో తమ పార్టీ నేతలపై అక్రమ కేసులు బనాయించారని టీడీపీ ఆరోపించింది. వైసీపీ అధికారంలోకి వచ్చాక గత మూడేళ్లుగా అనంతపురం టౌన్ లో వీరరాఘవరెడ్డి తమ నేతలను వేధింపులకు గురిచేస్తున్నారని మండిపడింది. నాన్ బెయిలబుల్ కేసులు పెడుతూ టీడీపీ జిల్లా నేతలను జైలు పాలు చేశారని ఆరోపించింది. ఇటీవల టీడీపీ నేతపై రౌడీషీట్ ఓపెన్ చేశారు. దీనిపై టీడీపీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుపై విచారణ చేపట్టిన ఎన్నికల సంఘం.. డీఎస్పీ వీరరాఘవరెడ్డిపై వేటు వేసింది. అదేవిధంగా అన్నమయ్య జిల్లా రాయచోటీ డీఎస్పీ సయ్యద్ మహబూబ్ బాషా పైనా వేటు వేసింది. ఈ ఇద్దరు అధికారులను వెంటనే బాధ్యతల నుంచి తప్పుకోవాలని ఆదేశించింది. తమ కింది అధికారులకు ఛార్జ్ అప్పగించి విధుల నుంచి రిలీవ్ కావాలని ఈ మేరకు డీజీపీ ఉత్తర్వులు ఇచ్చారు.

### సజ్జల భార్గవ్‌పై విచారణకు ఈసీ ఆదేశం

తెలుగుదేశం పార్టీపై వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎన్నికల సంఘం సీరియస్‌గా తీసుకుంది. అంతే కాకుండా సోషల్ మీడియాలో టీడీపీ అధినేత చంద్రబాబుపై తప్పుడు ప్రచారం చేస్తున్న వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ సజ్జల భార్గవ రెడ్డిపై సీఐడీ విచారణకు ఆదేశించింది. టీడీపీ చేసిన ఫిర్యాదుపై ఈసీ చర్యలకు ఉపక్రమించింది. ఇంటివద్దనే పింఛన్లు అందకపోవడానికి చంద్రబాబు నాయుడే కారణం అని ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా వైసీపీ ప్రచారం చేసింది. వైసీపీ సోషల్ మీడియా ఇంఛార్జ్ సజ్జల భార్గవ రెడ్డి ఆధ్వర్యంలో ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా ఓటర్లను, పింఛన్ లబ్ధిదారులను తప్పుదోవ పట్టించేలా ఫోన్లు చేశారని ఈసీకి టీడీపీ ఫిర్యాదు చేసింది. కుట్రతో, విద్వేషాలు రగిల్చేలా తప్పుడు ప్రచారం చేశారని భార్గవ రెడ్డిపై టీడీపీ నేత వర్ల రామయ్య ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా వైసీపీ ఐవిఆర్ఎస్ కాల్స్ పై సీఐడీ దర్యాప్తు చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. విచారణ చేసి వెంటనే నివేదిక ఇవ్వాలని సీఐడీ డీజీకి ఆదేశాలు జారీ చేసింది.

# అభివృద్ధికి చిరునామా చంద్రబాబు

- క్విడ్ ప్రోకో సంస్కృతికి ప్రతీక జగన్
- సుపరిపాలనకు మారు పేరు చంద్రబాబు
- దుష్ట పాలనకు నిలువెత్తు సాక్ష్యం జగన్‌రెడ్డి
- చంద్రబాబును చిరకాలం గుర్తు చేసే చారిత్రాత్మక చర్యలు
- జగన్‌రెడ్డి అంటే గుర్తుకు వచ్చేది విధ్వంసం
- ఎవరు కావాలో తేల్చుకోవాలన్న కనకమేడల



ఢిల్లీ, చైతన్యరథం: ఉన్నత విలువలు గల రాజ కీయాలకు ప్రతీక చంద్రబాబు పాలన అయితే దిగ జారుడు రాజకీయాలకు చిరునామా జగన్ పాలన అని టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ పేర్కొన్నారు. చంద్రబాబు పాలనతో పోల్చుకునే అర్హత కూడా జగన్ రెడ్డికి లేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అద్దంలో చూసు కుంటే చంద్రబాబే కనిపిస్తున్నారని ఆయన చెల్లెలు షర్మిలానే చెప్పిందని, జగన్‌కు చెప్పుకోవడానికి ఏమీ లేక చంద్రబాబు పరిపాలనా దక్షత ముందు నిలబడ లేకపోతున్నాడని అన్నారు. అద్దంలో తన ముఖాన్ని తాను కూడా చూసుకోలేని దుస్థితిలో జగన్ ఉన్నారని అన్నారు. ఎటూ ఓడిపోతున్నానని తెలిసి ఓటమిని సహించలేక, భరించలేక హింసాత్మక చర్యలకు దిగి ప్రజలను భయపెట్టి గెలవాలని జగన్‌రెడ్డి చూస్తున్నా దని ఆరోపించారు. ఆదివారం ఢిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రవీంద్రకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అంటే అభివృద్ధి గుర్తుకువస్తుందని, ముఖ్యంగా హైదరా బాద్‌ను ఐటి సిటీగా మార్చడంలో ఆయన కృషి కని పిస్తుందని, ఖండాంతరాల్లో ఆయన ఖ్యాతి వ్యాపించిం దని చెప్పారు. అదే జగన్ పాలన అంటే అంతా క్విడ్ ప్రోకోనే కనిపిస్తుందని, నీకెంత నాకెంత అనేదే తప్ప చెప్పుకోవడానికి ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా లేదన్నారు. చంద్రబాబు హయంలో క్రీడల రంగంలో మౌలిక సదుపాయాలను కల్పించి ఆంధ్రప్రదేశ్‌లో ఆఫ్రో ఆసియన్ గేమ్స్, జాతీయ క్రీడలను నిర్వహించారని చెప్పారు. అదే జగన్ పరిపాలనలో కాసినోలు నిర్వహిస్తూ గ్లాంబింగ్ ఆడించారని, ఆడుదాం ఆంధ్రా పేరుతో ఆంధ్రానే ఆడుకున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు హయంలో అటు హైదరాబాద్‌లో గానీ, ఇటు సీమాంధ్రలో గానీ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన విద్యా సంస్థలను నెలకొల్పారని, అదే జగన్ పాలనలో బుల్‌డోజర్లు వచ్చాయని, అంతా విధ్వంసమేనని, ప్రముఖ విద్యా సంస్థలను కూడా కూల్చారని చెప్పారు. చంద్రబాబు తన పాలనలో గుడ్ గవర్నెన్స్‌ను తీసుకొచ్చారని, అదే జగన్ పాలన చెడు పరిపాలనకు ఒక మోడల్‌గా మారిందని చెప్పారు. చంద్రబాబు పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు ప్రయోజ నాలు అందించడమే కాక వారిని సాధికారులను కూడా చేశారని చెప్పారు. అదే జగన్ పాలనలో సామాజిక న్యాయం చేస్తున్నామని చెప్పి దళిత డ్రైవర్‌ను హత్య చేసి ఇంటికి పార్శిల్ చేస్తారని, బడుగు,బలహీన వర్గాల నిధులన్నింటినీ దారి మళ్లించారని, వారి ప్రయోజనం చేకూర్చే పథకాలన్నింటినీ రద్దు చేశారని కనకమేడల రవీంద్ర కుమార్ తెలిపారు.

చైతన్యరథం

# బ్రాహ్మణి ప్రచార దూకుడు

- ఎయిమ్స్ ఎకో పార్క్ దగ్గర వాకర్స్‌తో, ఉండవల్లి కరకట్టపై మత్స్యకారులతో మాటామంతీ
- అభివృద్ధిలో మంగళగిరిని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని హామీ







మంగళగిరి: ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి ఎయిమ్స్ ఆవరణలోని ఎకో పార్క్‌ను నారా బ్రాహ్మణి ఆదివారం సందర్శించారు. వాకర్స్‌తో ముఖా ముఖీ నిర్వహించారు. గడిచిన ఐదేళ్లుగా ఈ పార్క్ నిర్వహణకు తమ సొంత డబ్బులు పెట్టుకుంటున్నా మని ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారంలేదని బ్రాహ్మణి దృష్టికి వాకర్స్ తీసుకొచ్చారు. పార్క్ ప్రవేశ రుసుము రద్దు చేయాలని, ట్రాక్‌లు నిర్మించాలని, మంగళగిరిలో వాకర్స్ సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు స్థలం కేటాయించి షెడ్డు నిర్మించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన బ్రాహ్మణి అధికారంలోకి రాగానే అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఎకో పార్క్‌ను హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్క్‌లా తీర్చిదిద్దు తామన్నారు. మంగళగిరి అభివృద్ధి పై నారా లోకేష్ ప్రత్యేక దృష్టి పెట్టారని, ఇక్కడి ప్రజలందరికీ సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటా మని చెప్పారు.



మత్స్యకారులను అన్ని విధాలా ఆదుకుంటామని, వారికి సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటామని బ్రాహ్మణి భరోసా ఇచ్చారు. ఉండవల్లి కరకట్ట దగ్గర కృష్ణానదిలో చేపలు పట్టి అమ్మకం సాగించే మత్స్య కారులతో బ్రాహ్మణి మాట్లాడారు. వారి సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు హయాంలో చేపలు పట్టుకునేందుకు రెండెకరాల స్థలం ఇచ్చారని, గడిచిన ఐదేళ్లలో కనీసం ఇక్కడ మార్కెట్ కూడా ఏర్పాటు చేయలేదని మత్స్యకారులు వాపోయారు. కరోనా సమయంలో ప్రభుత్వం ఆదుకోకపోవడంతో తిండి లేక అల్లాడుతున్న 4 వేల మందికి నారా లోకేష్ భోజనం పెట్టి, నిత్యావసర వస్తువులు అందించారని చెప్పారు. ఇళ్ల స్థలాలు కేటాయించాలని, చేపల మార్కెట్ ఏర్పాటు చేయాలని, వేట లేని సమయంలో ఉపాధి కల్పించాలని, తమ బిడ్డల పెళ్లిళ్లు చేసుకోవడానికి కల్యాణ మండపం కట్టించాలని బ్రాహ్మణిని మత్స్యకారులు కోరారు. మత్స్యకారుల కష్టాలను చూసి బ్రాహ్మణి చలించి పోయారు. అధికారంలోకి రాగానే హామీలన్నీ నెరవేరుస్తామని, ఉచితంగా ఇంటి స్థలాలతో పాటు కమ్యూనిటీ హాల్ కట్టించి ఇస్తామని చెప్పారు. మత్స్యకారుల సంక్షేమానికి చంద్రబాబు అనేక పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశారని రాబోయే రోజుల్లో మరింత సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటారని ఆమె భరోసా ఇచ్చారు.



## మత్స్యకారులతో నారా బ్రాహ్మణి మాటామంతీ







చైతన్యరథం

# కబ్జాలు, సెటిల్‌మెంట్లతో అరాచక పాలన

## - తుని సభలో పవన్ విమర్శలు

తుని: రాష్ట్రంలో సాగుతున్న జగన్‌రెడ్డి అరాచక పాలనపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఘాటుగా స్పందించారు. మూడు కబ్జాలు... ఆరు సెటిల్మెంట్‌లుగా వైసీపీ పాలన ఉందని విమర్శించారు. కాకినాడ జిల్లా తునిలో ఆదివారం నిర్వహించిన వారాహి విజయభేరి సభలో ఆయన ప్రసంగించారు. వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదనే కూటమిగా వస్తున్నామని, రాష్ట్రంలో కూటమి అభ్యర్థుల్ని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే ఉద్యోగులకు భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా ఏడాదికి 4 లక్షల చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగభృతి కింద నెలకు రూ.3 వేల ఆర్థిక సాయం చేస్తాం. కాలుష్య రహిత పరిశ్రమలు స్థాపిస్తాం. తుని నుంచి విశాఖకు లోకల్ రైలు సదుపాయం కల్పిస్తాం. తునిలోని వంద చెరువుల్లో మంత్రి, స్థానిక ఎమ్మెల్యే దాడిశెట్టి రాజా మట్టి తవ్వేశారు. జర్నలిస్టులు పైనా దాడులు చేశారు. ఓ విలేకరిని చంపేశారు. అన్యాయానికి పాల్పడితే సహించేది లేదు. తుని మార్కెట్ యార్డులో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. కోర్టులు చెబుతున్నా వినిపించుకోకుండా తాండవ నదిలో అక్రమ తవ్వకాలు జరిపి వైకాపా పెద్దలు ఇసుక అమ్ముకున్నారు.

తునిలో హేచరీస్ పెట్టాలంటే రూ.10 లక్షలు డిమాండ్ చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రూపాయి లంచం లేకుండా హేచరీస్‌కు అనుమతిసామని పవన్ భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వ ఏర్పాటు ఇప్పటికే ఖాయమైందని, మెజార్టీ కోసమే మనమంతా కలిసి పని చేయాలని పవన్ పిలుపునిచ్చారు.

వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం గురించి ప్రస్తావిస్తూ... ఆయనకు కుమార్తె ఉందన్న సంగతే తనకు తెలియదన్నారు. ముద్రగడ ఇంట్లో గొడవలు పెట్టాలనుకోవట్లేదని వ్యాఖ్యానించారు. ముద్రగడ, ఆయన కుమార్తె క్రాంతిని మళ్లీ కలుపుతానన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆమెను జనసేన నుంచి నిలబెడతానని చెప్పారు. వైకాపా అవినీతి కోటలు బద్దలు కొడుతున్నామని, భవిష్యత్ అంతా మనదేనని పవన్ ధీమా వ్యక్తం చేశారు.



## పాపాల పెద్దిరెడ్డీ.. 13న శిక్ష తప్పదు: లోకేష్

అమరావతి: మంత్రి పెద్దిరెడ్డి ఇలాకాలో జరుగుతున్న అరాచకాలపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి మండలం కూటగోళ్లపల్లిలో నిండు గర్భిణిపై వైసీపీ మూకలు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. పాపాల పెద్దిరెడ్డీ! నీ పాపాలు శిశు పాలుడిని మించిపోయాయి. తాగునీరు అడగటమే నిండుగర్భిణి చేసిన పాపమా? ఏంటీ దౌర్జన్యం? ఏంటీ అమానవీయ దాడి? అధికారమదంతో ఇన్నాళ్లు సాగించిన అరాచకాలకు ప్రజాక్షేత్రంలో దోషులుగా నిలవక తప్పదు. కూటగోళ్లపల్లిలో వైపీసీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి సతీమణి సమక్షంలో తాగు నీరు కోసం నిలదీసిందని నిండు గర్భిణిపై పెద్దిరెడ్డి ముఠాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. మీ పాపాలకు మే 13న జనం తగిన శిక్ష విధిస్తారు పెద్దిరెడ్డీ అని హెచ్చరించారు.

## సాయిధరమ్ తేజ్‌పై దాడికి యత్నం

పిఠాపురం: కాకినాడ జిల్లా పిఠాపురంలో జనసేనాని పవన్ కళ్యాణ్ తరఫున ప్రచారం నిర్వహిస్తున్న సినీ నటుడు సాయి ధరమ్ తేజ్‌పై వైసీపీ దుండగులు దాడికి ప్రయత్నించారు. ఎన్నికల ప్రచారం చేస్తున్న సమయంలో.. ఆయనపై డ్రింక్ బాటిల్స్ విసిరారు. పిఠాపురం నియోజకవర్గం తాటిపర్తిలో ఆదివారం ఘటన చోటు చేసుకుంది. ఈ దుర్ఘటనలో సాయి ధరమ్ తేజ్‌కి తృటిలో ప్రమాదం తప్పింది. ఆయన పక్కనే ఉన్న జనసేన వీరాభిమాని నల్ల శ్రీధర్‌కు బాటిల్ తగలటంతో కంటిపై గాయమయింది. అంతకుముందు కూడా సాయి ధరమ్ తేజ్ రోడ్ షోలో భాగంగా తాటిపర్తి నుంచి చిన్న జగ్గంపేట వెళుతున్న సమయంలోనూ వైసీపీ శ్రేణులు కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. బాణసంచా బాంబులు వేస్తూ హల్‌చల్ చేశారు. అంతేకాదు.. జనసేన శ్రేణులు, మెగా అభిమానులతోనూ వాగ్వాదానికి దిగారు. పోలీసులు రంగంలోకి దిగి, జనసేన శ్రేణులను నియంత్రించి, వైసీపీ వారిని వదిలేశారు. తాటిపర్తి గజ్జలమ్మ గుడి సెంటర్ వద్ద మరోసారి దాడికి యత్నించడం ప్రజలను నివ్వెరపర్చింది.

## సీఎం సొంత జిల్లాలో శాంతి,భద్రతలు శూన్యం

### - కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ధ్వజం

కడప: సీఎం జగన్మోహన్‌రెడ్డి సొంత జిల్లాలో శాంతి, భద్రతల పరిస్థితి దారుణం గా ఉందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మండిపడ్డారు. ఈ ఎన్నిక ల్లో ఎన్డీఏ కూటమి గెలిచిన తర్వాత ఏపీ నుంచే డబుల్ ఇంజిన్ సర్కార్ మొదలవు తుందన్నారు. ఏపీ ప్రగతిలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాత్ర కీలక పాత్ర పోషించా రని తెలిపారు. కాంగ్రెస్ నేత, మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకి సైతం భారతరత్న ఇచ్చిన ఘనత మోదీ ప్రభు త్వానికి చెందుతుందని అన్నారు. ఆది వారం కడపలో రాజ్‌నాథ్ సింగ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సభలో సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీలపై రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర విమర్శలు గుప్పించారు.రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందన్నారు. వైసీపీ ప్రభుత్వం, మంత్రులు అవినీతిలో మునిగిపోయారన్నా రు. ఒకే దేశం.. ఒకే ఎన్నిక మోదీ ప్రభుత్వం లక్ష్యమని ఉద్ఘాటించారు. పదేళ్ల తర్వాత దేశంలో ఎవరికీ కాంగ్రెస్ పార్టీ గుర్తు లేకుండా పోతుందని విమర్శించారు. మోదీ విశ్వ గురుగా అవతరించి దేశాన్ని పాలిస్తున్నారని ఉద్ఘాటించారు. ఈ ఎన్ని కల్లో తెలుగుదేశం- బీజేపీ - జనసేన కూటమి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

అత్యధిక పార్లమెంట్ సీట్లను ఎన్డీఏ కూటమి గెలుచుకుంటుం దన్న విశ్వాసం ఉందన్నారు. 2014లో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు భారత్ ప్రపంచంలో 11వ స్థానంలో ఉండేదని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. నేడు ప్రపంచంలో మన దేశం మూడో స్థానానికి చేరడంతో మోదీ కృషి ఎనలేనిదని చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఏపీలో 25 లక్షల ఇండ్లను మంజూరు చేస్తే.. కేవలం ఇండ్ల స్థలాలు ఇచ్చి ముఖ్యమంత్రి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేతులు దులుపుకున్నారని విరుచుకుపడ్డారు. కరోనా తర్వాత పేదలకు కేంద్ర ప్రభుత్వం ఐదు కేజీల బియ్యం చొప్పున ఉచితంగా అందిస్తోందని గుర్తుచేశారు. డబుల్ ఇంజిన్ సర్కారుతో దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. రూ. 58 వేల కోట్లతో దేశంలో నేషనల్ హై వే రోడ్లు నిర్మించామని తెలిపారు. ఈ ఎన్నికల్లో అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని రాజ్‌నాథ్ సింగ్ కోరారు.



కూటమి గెలుపు.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మలుపు



వెంకన్న సాక్షిగా.. కలిసి పనిచేద్దాం. డబుల్ ఇంజన్ సర్కారు నెలకొల్పుదాం



అగ్రనేతల చిర్నవ్వులు.. రేపటి వికసిత ఆంధ్ర కుసుమాలు

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

# బాబును మళ్లీ రప్పిద్దాం..!

[illegible]

-బాబును మళ్లీ రప్పిద్దాం...!!

## మాటకు మాట



బ్యాండు ట్రైటింగ్ యక్ట్‌పై చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారు: జగన్మోహన్ రెడ్డి



[illegible]

నరకం చూస్తున్న పింఛనుదారులు..

# వృద్ధుల పాలిట యముడు!

[illegible]

నీరుకొండ ప్రసాద్

[illegible]

వయోవృద్ధులు, నడవలేని స్థితిలో ఉన్నవారికి కూడా ఇంటికెళ్లి పింఛను ఇస్తామన్నారు. ఈ ఫార్ములా వినడానికి బాగానే ఉన్నా అమలు అంత సులభం కాదు. లబ్ధిదారుల అకౌంట్‌లో అమౌంట్ పడాలంటే ఆధార్‌తో తప్పనిసరిగా లింక్ ఉండాలి. లబ్ధిదారులు తమ అకౌంట్ ఉన్న బ్యాంక్ బ్రాంచికెళ్లి నగదు డ్రా చేయడం వ్యయ ప్రయాసలతో కూడుకున్న వ్యవహారం. దగ్గరలోని గ్రామ, వార్డు సచివాలయాలకే మండు టెండలో వెళ్లలేని స్థితి ఉంది. మరి ఎక్కడో మండల కేంద్రంలో కిలోమీటర్ల దూరం వెళ్లి, ఓచర్లు రాయించుకొని, బ్యాంకుల వద్ద క్యూలైన్లలో నిలబడి, డబ్బు తీసుకోవడం ఎంత కష్టమో చెప్పతరం కాదు. ప్రభుత్వ కొత్త విధానం పింఛనుదారుల్లో 70శాతం మందికి ఈ దుస్థితి ఎదురు కావడం ఆందోళనకరం.

## చంద్రబాబుపై దుష్ప్రచారంలో..

# జగన్, సజ్జలకూడా కుట్రదారులే

### వారిద్దరిపైనా చర్యలు తీసుకోవాలని సీఈఓకు వర్ల రామయ్య ఫిర్యాదు

- జగన్ రెడ్డి సేవలో తరిస్తున్న సీఎస్‌నూ మార్చేయాలి
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై రాష్ట్ర ప్రజలకు వాస్తవం తెలియజేసే హక్కు మాకుంది
- తప్పుడు చట్టం.. అందుకే ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా ప్రజలకు నిజాలు చెప్పాం
- డీజీపీపై ఈసీ చర్యలు హర్షణీయం




అమరావతి (చైతన్యరథం): పెన్షన్ల పంపిణీ వ్యవహారంలో చంద్రబాబు కుట్ర చేస్తున్నారంటూ వైసీపీ చేసిన దుష్ప్రచారంలో సజ్జల భార్గవ్ రెడ్డితో పాటు జగన్ మోహన్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డిలు కూడా కుట్రదారులేనని, ఎఫ్ఐఆర్‌లో వారిద్దరి పేర్లు కూడా నమోదు చేయాలని రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి (అడిషనల్ సీఈవో) హరేంధిర ప్రసాద్‌కు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య ఫిర్యాదు చేశారు. వైసీపీ ఫిర్యాదుపై ఎంత వేగంగా చర్యలు తీసుకున్నారో అంతే వేగంగా నలుగురు ఆడబిడ్డలపై తప్పుడు పోస్టులు పెట్టిన వారిని గుర్తించి, అరెస్ట్ చేయించి వారికి న్యాయం చేయాలని వర్ల రామయ్య ఈసీని కోరారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ ఇప్పటివరకు ఎన్నికల కమిషన్‌కు మేము ఎన్నో ఫిర్యాదులు చేశాం. వాటిపై ఏమి చర్యలు తీసుకున్నారో మాకు తెలియదన్నారు. కానీ తెలుగుదేశం పార్టీపై వైసీపీ ఫిర్యాదు చేయగానే మా అధినేతలపై కేసులు నమోదు చేయాలని ఆదేశించిన ఎన్నికల కమిషన్, మా ఫిర్యాదులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? జగన్ మోహన్ రెడ్డి, సజ్జల రామకృష్ణ రెడ్డి, సజ్జల భార్గవ్ రెడ్డిలు మా నాయకులను ఇష్టం వచ్చినట్లు దుర్భాషలాడుతున్నారు. వారి వాయిస్ రికార్డులను కూడా ఎన్నికల కమిషన్‌కు ఇచ్చాం. వాటిపై స్పందన లేదు. పెన్షన్ పంపిణీ వ్యవహారంలో చంద్రబాబు కుట్ర చేస్తున్నారని వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని గత వారం మేమిచ్చిన ఫిర్యాదుకు సజ్జల భార్గవ్ రెడ్డిపై కేసు నమోదు చేశారు. కానీ జగన్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి కూడా ఈ కుట్రలో భాగమే. వీరిద్దరి పేర్లు కూడా ఎఫ్ఐఆర్‌లో పెట్టి దర్యాప్తు చేయాలి. ఇంటివద్ద పెన్షన్‌లు ఇవ్వకుండా చేయడానికి వారే బాధ్యులని వర్ల తెలిపారు.

**డిజిపి జగన్ తొత్తని ఈసీ గుర్తించింది**

డిజిపిగా ఉండడానికి రాజేంద్రనాథ్ రెడ్డికి అర్హత లేదు. డిజిపిగా ఆయన పనికిరారు. సీనియర్లను కాదని రాజేంద్రనాథ్ రెడ్డిని జగన్ రెడ్డి డిజిపి చేశాడు. అందుకే రాజేంద్రనాథ్ రెడ్డి జగన్ రెడ్డి రుణం తీర్చుకుంటున్నారు. ఈ డిజిపి ఉంటే ఎన్నికలు సజావుగా సాగవు. డిజిపి పక్షపాత వైఖరి అవలంభిస్తున్నారు. తెదెపా కార్యకర్తలపై వైసీపీ వారు చిన్న ఫిర్యాదు చేసినా నాన్ బెయిలబుల్ సెక్షన్‌లు పెట్టి వారిని రిమాండ్‌కు పంపిస్తున్నారు. వైసీపీ వారి మీద పెద్ద కేసు పెట్టినా వారిపై బెయిలబుల్ కేసు పెట్టి రక్షిస్తున్నారు. ఈ విషయాలన్నీ సాక్షాధారాలతో సహా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశాం. మార్చి 16న ఎన్నికల కోడ్ వస్తే రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడుతాం, స్వేచ్ఛగా ఓటెయ్యండని ప్రజలకు నమ్మకం కల్పించడానికి ఒక్క ప్రెస్ మీట్ కూడా ఇప్పటివరకు డిజిపి పెట్టకపోవడం, సీనియర్లతో ఎన్నికల ప్రక్రియపై సమీక్షించకపోవడం ఆశ్చర్యంగా ఉంది. ఎన్నికల ప్రక్రియకు నాకు సంబంధం లేదు, జగన్ రెడ్డి సేవలో తరించడమే నా డ్యూటీ అన్నట్లు డిజిపి వ్యవహరించారు. అందుకే డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డిని తక్షణమే తొలగించి సమర్థవంతుడైన అధికారిని డిజిపిగా నియమించాలని కోరాం. మా అభ్యర్థనను విని, డిజిపి వ్యవహార శైలిని గ్రహించిన ఎన్నికల సంఘం డీజిపిపై వేటు వేయడం సంతోషాన్నిచ్చింది. మా ఫిర్యాదులను పరిశీలించి డిజిపిని బదిలీ చేసినందుకు ఎన్నికల కమిషన్‌కు అభినందనలు. ఇంకా జగన్ రెడ్డి బృందం నుంచి సీఎస్ జవహార్ రెడ్డి ఒక్కరే ఉన్నారు. ఆయనను కూడా వీలైనంత త్వరగా బదిలీ చేసి ఎన్నికలు సజావుగా సాగుతాయని, భయం లేకుండా ప్రజలు ఓటు వినియోగించుకోవచ్చని నమ్మకాన్ని ఇవ్వాలని మరోసారి ఎన్నికల కమిషన్‌ను కోరుతున్నామన్నారు.

**అది తప్పుడు చట్టమే**

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై రాష్ట్ర ప్రజలకు నిజానిజాలు తెలియజేసే హక్కు మాకుంది. అది తప్పుడు చట్టం. ఈ చట్టాన్ని అమలు చేయడానికి వీలు లేదు, అధికారంలోకి వచ్చాక ఈ చట్టాన్ని రద్దు చేస్తామని ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజలకు మేమే తెలియజేశాం. అధికారంలోకి వచ్చాక రెండో సంతకాన్ని దాని మీదే చంద్రబాబు పెట్టబోతున్నారు. అందులో తప్పేముంది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా జగన్ రెడ్డి భూములను కొట్టేయాలని చూస్తున్నాడు. ఇది నిజం. వైసీపీ నాయకులు ఎందుకు భయపడుతున్నారు? నలుగురు ఆడబిడ్డల ఫోటోలను అర్ధనగ్నంగా మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేయడం పెద్ద కేసా..లేదా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై ప్రజలకు నిజా నిజాలు తెలియజేయడం పెద్ద కేసా? నలుగురు ఆడబిడ్డల ఫోటోలను మార్ఫింగ్ చేసిన అగంతకులను గుర్తించి నాన్ బెయిలబుల్ కేసు పెట్టి వెంటనే వారిని అరెస్ట్ చేయాలి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై వైసీపీ చేసిన ఫిర్యాదుపై ఎన్నికల కమిషన్ ఎంత త్వరగా చర్యలు తీసుకుందో అంత త్వరగా నలుగురు ఆడబిడ్డలకు న్యాయం చేయాలని వర్ల డిమాండ్ చేశారు.

**తెలిసి తప్పు చేసిన ఏ అధికారిని ఉపేక్షించం**

దొడ్డిదారిన, కొందరు అధికారులను అడ్డంపెట్టుకొని ఎన్నికల్లో గెలవాలనే ప్రయత్నాన్ని జగన్ రెడ్డి మానుకోవాలి. ఐదేళ్లుగా మీరు ప్రజలకు, రాష్ట్రానికి ఏమి చేశారో ప్రజలకు తెలియజేయండి. ప్రజాక్షేత్రంలో మాతో తలపడండి. ప్రజలు మా పక్షానే ఉన్నారు. జగన్ రెడ్డి బృందం మొత్తం శంకరగిరి మాన్యాలు పట్టిపోతారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తెలిసి తప్పులు చేసిన ఏ ఒక్క అధికారిని ఉపేక్షించేదే లేదని వర్ల రామయ్య హెచ్చరించారు.

ఎన్నికల కమిషన్‌ను కలిసిన వారిలో వర్ల రామయ్యతో పాటు మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, తెదెపా ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడూరి అఖిల్, గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బందారు వంశీకృష్ణ, తదితరులు ఉన్నారు.

**హెలిప్యాడ్ ధ్వంసంపై ఫిర్యాదు**

పొన్నూరు పట్టణంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎన్నికల పర్యటనను అడ్డుకునేందుకు కుట్రతోనే హెలిప్యాడ్ ధ్వంసం చేశారని, బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని టీడీపీ నేతలు గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు, శాసనమండలి మాజీ సభ్యుడు ఏఎస్ రామకృష్ణ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఇప్పటికే ఉన్న హెలిప్యాడ్‌ను పవన్ కల్యాణ్ వినియోగించుకోవటం కోసం ఆర్ అండ్ బీ అధికారుల సూచనల మేరకు తగు పనులు చేశామన్నారు. అయితే శనివారం తెల్లవారుజామున 4 గంటలకు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళి సూచనల మేరకు అతని అనుచరులు, వైసీపీ నాయకులు ఈ హెలీప్యాడ్ ను పూర్తిగా ధ్వంసం చేశారు. ఎన్నికల తరుణంలో రాజకీయ కుట్రకు పాల్పడి హెలిప్యాడ్ విధ్వంసానికి కారకులైనవారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# జనం భూమిలో..జగన్ చిచ్చు

- నిజం మాట్లాడితే నోటీసులిస్తారా?
- జగన్ తొత్తులుగా మారిన అధికారులు
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి మండిపాటు

అమరావతి(చైతన్యరథం): జగన్ రెడ్డి తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రజల భూముల పాలిట పెనుముప్పుగా మారిందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి మండిపడ్డారు. నిజాలు మాట్లాడిన టీడీపీ అధినేత చంద్రబాబు, యువనేత లోకేష్‌లకు సీఐడీ నోటీసులివ్వడం దుర్మార్గమన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీ భూ యాజమాన్య హక్కు చట్టం (ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్-2022) ప్రజల భూముల పాలిట ముప్పులా మారింది. ఇది పూర్తిగా హక్కుదారుల వ్యతిరేక చట్టం. ప్రజలు గమనించాలి. లేకుంటే ఎవరికీ భూమి ఉండదు. ఈ చట్టంతో భూముల యజమానులకు రక్షణ అసలే ఉండదు. వారికి తెలియకుండానే భూములు కోల్పోతారు. హక్కు పత్రాలు, దస్తావేజులు చిత్తుకాగితాలతో సమానంగా మారిపోతాయి. ఎవరైనా భూమిని వివాదాస్పదం చేస్తే అమ్మకానికి వీలుండదు. బ్యాంకు రుణాలకు నోచుకోలేరు. భూ యాజమాన్య హక్కులను తేల్చే అధికారాన్ని సివిల్ కోర్టుల పరిధి నుంచి తొలగించి.. అధికారులకు అప్పగించడం ప్రజల ఆస్తులు దోచుకోవడానికే. పేద, మధ్యతరగతికి చెందిన వారి భూములు దోపిడీ చేసేందుకు, ఎవరి ఆస్తులనైనా వివాదాస్పదంగా మార్చేందుకే ఈ చట్టం తెచ్చారు. వివాదం వస్తే అసలైన భూ యజమాని కూడా ల్యాండ్ టైటిలింగ్ అప్పిలేట్ అధికారి, హైకోర్టు చుట్టూ తిరగాల్సి ఉంటుంది. ల్యాండ్ టైటిలింగ్ చట్టం పూర్తిగా లోపాలమయంగా ఉంది. రైతుకు ఏమాత్రం మేలు జరగదు. ఎవరి భూమిని ఎవరైనా హక్కుదారునిగా పొందే అవకాశం ఉంది. ఇలాంటి భూ వివాదాలు పెరిగి శాంతిభద్రతలకు ముప్పువాటిల్లే ప్రమాదం ఉంటుందని ఆనం అభిప్రాయపడ్డారు.

**నిజం మాట్లాడితే నోటీసులిస్తారా?**

సీఎం జగన్, డీజీపీ రాజేంద్రనాధరెడ్డి ఆదేశాల మేరకు చంద్రబాబు, లోకేష్‌లకు నోటీసులివ్వడానికి సీఐడీ అధికారులు పరిగెత్తుకుంటూ మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చారు. ఏం తప్పు చేశారో తెలపాలి. జగన్ ఒక చెత్త ల్యాండ్ టైట్లింగ్ యాక్టు తీసుకొచ్చారు. దానిపై మేం ప్రశ్నించాం, నిజం చెప్పడం తప్పా? ప్రజలు ఆ చట్టం వల్ల నష్టపోతున్నారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్టు వల్ల ప్రజలు ఇబ్బంది పడతారని చెప్పడం తప్పా? దేశంలో ఏ రాష్ట్రం కూడా ఈ ల్యాండ్ టైట్లింగ్ యాక్టు తీసుకురాలేదు. జగన్‌కు ఎందుకింత తొందరపాటు. మరో నెల రోజుల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి కాబోతున్నారు. నెలలో జగన్ రెడ్డి ఇంటికి వెళ్తాడు. ఈ లోపల ల్యాండ్ టైట్లింగ్ యాక్టు తీసుకురావాల్సిన అవసరమేమొచ్చింది. జగన్ చేసే ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు మేం వత్తాసు పలకాలా? ప్రజాస్వామ్యంలో ప్రశ్నించకూడదా? పెన్షన్లు ఇవ్వకుండా వాలంటీర్లను చంద్రబాబు ఆపేశాడని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రాజేంద్రనాధరెడ్డి, సీఎస్ జవహర్ రెడ్డి దీనిపై మాట్లాడాలి. ఈ తప్పుడు ప్రచారాలు సీఐడీ అధికారుల దృష్టికి రాలేదా? మీరు మా మీద పింఛన్ల పంపిణీపై దుష్ప్రచారం చేశారు. అయినా మేం మీ మీద దుష్ప్రచారం చేయలేదు. కేవలం ఈ ల్యాండ్ టైట్లింగ్ యాక్టు లోని వాస్తవాలు చెప్పాం. సీఐడీ నోటీసు ఇవ్వాలన్నా, కేసు ఫైల్ చేయాలన్నా జగన్ ప్రచారం ఆపుకొని రాత్రికి రాత్రి తాడేపల్లికి వస్తాడు. మరుసటి రోజు ప్రచారం ఆపుకుంటాడు. ఎవరైనా ఎన్నికల సమయంలో ప్రచారాలు ఆపుకుంటారా? ఎఫ్ఐఆర్ నమోదు చేయించడానికి, కేసులు పెట్టించేందుకు, నోటీసులిచ్చేందుకు ప్రచారం ఆపుకోవడం సైకో లక్షణం. ఎన్నికల ప్రచారం ముఖ్యమా? చంద్రబాబుకు నోటీసులిప్పించడం ముఖ్యమా? జగన్‌కు చిన్న గులకరాయి తగిలితే చంద్రబాబు హత్యా ప్రయత్నం చేయించారన్నారు. చంద్రబాబును హంతకుడన్నప్పుడు సీబీఐ ఏం చేస్తోంది? జగన్ నెలలో కుర్చీ దిగడం ఖాయం. అధికారులు ఇకనైనా మారాలి. ఇలాగే ఉంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. మా ఆస్తుల పత్రాలు మీ ఇళ్లల్లో పెట్టుకుంటామంటే మేం ఒప్పుకోం. రేపు మా పిల్లల పెళ్లిళ్లకు భారతి రెడ్డి, మీ ఫొటోలతో పెళ్లికార్డులు ప్రింట్ చేయించమంటారు. ఆ చట్టం తీసుకొచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదు. టీవీల్లో కనబడాలనే పిచ్చోళ్లుంటారు గానీ, రాళ్ల మీద ఫొటోలు వేయించుకునే పిచ్చోళ్లు ఎక్కడైనా ఉంటారా? సర్వే రాళ్లపై జగన్ ఫోటోలేమిటి? మరుగుదొడ్లల్లో మీ ఫొటోలు పెట్టుకుంటే బాగుంటుందని ఆనం ఎద్దేవా చేశారు.

**మాట్లాడుతూనే ఉంటాం**

ల్యాండ్ టైట్లింగ్ చట్టం మీద మాట్లాడుతూనే ఉంటాం. రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాల గురించి రోజు మాట్లాడుతాం. అడగడానికి మీరెవరు? ఏ హక్కు ఉందని మమ్మల్ని అడుగుతారు? ప్రజలు నష్టపోతుంటే మాట్లాడాల్సిన హక్కు మాపై ఉంది. మమ్మల్ని ఎవరూ ఆపలేరు. అవ్వా తాతల మరణాలన్నింటికీ సీఎస్ జవహర్ రెడ్డే బాధ్యత. ఆ పాపం అనుభవిస్తారు. మేం అధికారంలోకి వచ్చాక వడ్డీ తో సహా మూల్యం చెల్లించుకోవాలి. రాష్ట్రం మొత్తం ల్యాండ్ టైట్లింగ్ గురించి మాట్లాడుతూనే ఉంటామని ఆనం వెంకట రమణారెడ్డి స్పష్టం చేశారు.

# పోస్టల్ బ్యాలెట్‌పై అంత గోప్యత దేనికి?

## - సీఈఓకు టీడీపీ నేత పట్టాభి ప్రశ్న

- రాష్ట్రంలో ఎంత మంది ఉద్యోగులను ఎన్నికల విధుల్లోకి తీసుకున్నారు?
- ఎంత మందికి ఫారం 12 ఇచ్చారు, తిరిగిచ్చిదెందరు?
- మొదటి రోజు రాష్ట్రంలో పోస్టల్‌బ్యాలెట్ ఓటింగ్ శాతం ఎంత?
- నిజాలు చెబుతుంటే సీఐడీ కేసులా?

అమరావతి(చైతన్యరథం): పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌పై మితిమీరిన గోప్యత ఎందుకు పాటిస్తున్నారని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) ముఖేష్ కుమార్ మీనాను టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ప్రశ్నించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆదివారం పట్టాభి మీడియాతో మట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్‌పై సీఈఓ అవసరంలేని గోప్యత పాటిస్తున్నారని విమర్శించారు. అసలు పోస్టల్‌బ్యాలెట్ పై అన్ని పార్టీలకు అధికారికంగా సమాచారం ఇచ్చారా ? రాష్ట్రంలో ఎంత మంది ఉద్యోగులను ఎలక్షన్ విధుల్లోకి తీసుకున్నారు.? జిల్లాల వారీగా ఎంతమందిని విదుల్లోకి తీసుకున్నారో ఆ జాబితాను ఎందుకు బయటకు చెప్పడంలేదు. పోస్టల్ బ్యాలెట్ కోసం ఎంత మందికి ఫారం12 ఇచ్చారు. పూర్తి చేసిన ఫామ్ 12లను తిరిగి ఎంత మంది సమర్పించారు. ఏపీలో ఎంతమందికి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే అవకాశం కల్పించారు. ఎన్నికల విధుల్లోకి ఎంతమందిని తీసుకున్నారో చెప్పరు. ఫామ్ 12లు ఎన్ని వచ్చాయో చెప్పరు. జిల్లాల వారీగా ఆ సమాచారం రాజకీయ పార్టీలకు ఇవ్వరు. వెంటనే సీఈఓ మీనా ఈ సమాచారాన్ని బయట పెట్టాలి. పోస్టల్ బ్యాలెట్ సెంటర్లలో అంతా గందరగోళం నెలకొంది. అక్కడ .. ఇక్కడ అని పోస్టల్ బ్యాలెట్ సెంటర్ల చుట్టూ ఉద్యోగులను ఎండలో తిప్పుతూ ఇబ్బంది పెడుతున్నారు. ఫామ్ 12 ఇచ్చిన ప్రదేశంతో సంబంధం లేకుండా ఆ ఉద్యోగస్తులకు ఓటు ఎక్కడైతే ఉందో అక్కడే ఓటు వినియోగించుకునే అవకాశం కల్పించాలి.

### ఎందుకు దాస్తున్నారు

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను ఏ కారణంతో దాచి పెడుతున్నారు? మీ వైఫల్యాలను కప్పి పుచ్చుకోవడానికి ఓటింగ్ శాతాన్ని దాచిపెడుతున్నారా? మొదటి రోజు రాష్ట్రంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పర్సంటేజ్ ఎంత? పోలైన ఓట్ల వివరాలతో ఎన్ని ఫార్మెట్ 1లు సీఈఓ దగ్గరకి వచ్చాయి. ఫార్మెట్ 1 వివరాలు చెప్పకుంటే రేపు కౌంటింగ్‌లో ఎలా ట్యాలీ అవుతుంది. ఏం చూసి ట్యాలీ చేసుకోవాలి? ప్రతి నియోజకవర్గంలోని ఆర్వో పరిధిలో ఉన్న ఫెసిలిటేషన్ సెంటర్లలో ఎన్ని పోస్టల్ ఓట్లు నమోదు అయ్యాయి అనేది ఫార్మెట్ 1 లో నింపాలి కదా. అసలు ఎన్ని ఫార్మెట్ 1లు సీఈఓ దగ్గరకు వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు మీ దృష్టిలో విలువ లేదా? పోస్టల్ ఓట్లను మీరు కౌంటింగ్ చేయరా? ఎందుకని దృష్టి పెట్టడంలేదు. పోస్టల్ బ్యాలెట్ సమాచారం కోసం ఎన్ని సార్లు ఎన్నికల కమిషన్ చుట్టూ మా పార్టీ నేతలు తిరగాలి. తక్షణమే పోస్టల్ ఓటింగ్‌పై పూర్తి సమాచారాన్ని పబ్లిక్ డొమైన్ లో పెట్టాలి. ప్రతి రోజు మీడియాకు ఆ సమాచారాన్ని విదుదల చేయాలి. పట్టాభి డిమాండ్ చేశారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పై ఎందుకు అంత గోప్యం పాటిస్తున్నారో సీఈఓ సమాధానం చెప్పాలి. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను ఎందుకు రహస్యంగా ఉంచుతున్నారని పట్టాభి ప్రశ్నించారు.

### చట్టపరంగా ఎదుర్కొంటాం

రాష్ట్రంలో ప్రతిపక్ష అభ్యర్థులపై చాలా దాడులు జరుగుతున్నాయి. ఎంతమందిపై సీఈఓ చర్యలు



తీసుకున్నారు. ఎన్ని కేసులు పెట్టించారు. ఇవాళ రాష్ట్రంలో జగన్ రెడ్డి తెచ్చిన ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్‌తో ప్రజలకు చాలా నష్టం జరుగుతుంది. ఆ నిజాలు ప్రజలకు తెలియజేయడం తప్పని వైసీపీ నుండి ఫిర్యాదు రాగానే మీరు సీఐడీ విచారణకు ఆదేశించారు. చట్టపరంగా దాన్ని ఎలా ఎదుర్కోవాలో మాకు తెలుసు. దానికి మేము భయపడబోమని పట్టాభి స్పష్టం చేశారు.

### ఈసీ ఆదేశాలపైనే మేము ప్రశ్నించాం

ఇళ్లవద్దకు వెళ్లి పింఛన్లు ఇవ్వొద్దని ఈసీ ఆదేశాల్లో ఉందా? పింఛన్‌దారులు ఇబ్బంది పడకుండా సజావుగా ప్రక్రియను కొనసాగించాలని ఈసీ చెప్పింది. పింఛన్ల పంపిణీలో వాలంటీర్లను దూరం పెట్టాలని, ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలని చెప్పింది ఎలక్షన్ కమిషనే కదా. ఎలక్షన్ కమిషన్ అంత స్పష్టంగా ఆదేశాలు ఇచ్చినా... ఇక్కడ ఉన్న చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి, వైసీపీకి కొమ్ముకాస్తున్న కొంత మంది అధికారుల కారణంగా పలువురు వృద్ధులు పింఛన్ల కోసం ఎండల్లో తిరిగి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. దాన్నే మేము ప్రశ్నించాం. దానిపైనే మేము నిలదీశామని పట్టాభి చెప్పారు.

### వైసీపీ దుష్ప్రచారంపై చర్యలు తీసుకోరా?

వైసీపీ ఆధ్వర్యంలో రకరకాలుగా వాయిస్ కాల్స్, మెసేజ్‌లతో పింఛన్లను టీడీపీ అడ్డుకుందని దుష్ప్రచారం చేస్తుంటే దానిపై సీఐడీ ఎందుకు కేసు పెట్టడంలేదు. దానిపై మేము ఫిర్యాదు చేశాం కదా. మా ఫిర్యాదులపై చర్యలు తీసుకోరా? మేము నిజాలు చెబుతుంటే మాపై సీఐడీ కేసులు పెడుతున్నారు. మరో వైపు మీరు ఇచ్చిన ఆదేశాలు తుంగలో తొక్కి ఒక చీఫ్ సెక్రటరీ ఇష్టానుసారం వ్యవహరిస్తుండటం వల్ల వృద్ధుల ప్రాణాలు పోతుంటే ఆ నెపాన్ని టీడీపీపైకి నెట్టి విష ప్రచారం చేస్తున్నవారిపై చర్యలు తీసుకోరా.? ఎన్నికలప్పుడు ప్రజలకు నిజాలు చెప్పే హక్కు మాకు లేదా? మా నేతలు చంద్రబాబు, లోకేష్‌లు ఉన్న నిజాలనే ప్రజలకు తెలియజేస్తుంటే సీఐడీ విచారణకు ఆదేశించారు. తప్పు చేయనప్పుడు మేము భయపడం. ఇప్పటికైనా వైసీపీ చేస్తున్న దుష్ప్రచారంపై వెంటనే ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోవాలి. జరుగుతున్న దాడులను ఉక్కు పాదంతో అణిచివేయాలి. పోస్టల్ బ్యాలెట్ పై వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టాలి. ఎవరైతే ఫామ్ 12 ఇవ్వలేదో వారికి మళ్ళీ మే7, 8 తేదీలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 వరకు వాళ్ల సొంత నియోజకవర్గాల్లో ఉన్న ఫెసిలిటేషన్ సెంటర్లలో ఫామ్ 12 ఇచ్చే అవకాశం ఉంది. ఉద్యోగస్తులు ఈ అవకాశం వినియోగించుకోవాలి. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగడానికి టీడీపీ అన్ని రకాలుగా అధికారులకు, ఎన్నికల కమిషన్‌కు సహకరిస్తుంది. అధికారంలో ఉన్న పార్టీలాగా గూండాయిజం, రౌడీయిజం చేయడం మాకు తెలియదు. ఎన్నికల కమిషన్ కూడా వెంటనే మేము అడిగిన సమారం అందించి పారదర్శక ఎన్నికలకు సహకరిచాలని పట్టాభి కోరారు.

# జన నీరాజనాలతో హెూరెత్తిన నారా రోహిత్ ఎన్నికల ప్రచారం

- రోహిత్ కారుపై పూల వర్షాలు కురిపించిన తెలుగు తమ్ముళ్లు
- పసుపు మాయంగా మారిన ఉమ్మడి పశ్చిమ గోదావరి
- కొవ్వూరు, గోపాలపురం నియోజకవర్గాల్లో రోడ్ షో
- తణుకు నియోజకవర్గ యువతతో ఆత్మీయ సమావేశం






పశ్చిమ గోదావరి జిల్లా: తెలుగుదేశం, జనసేన, బీజేపీ అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ ప్రముఖ సినీ నటుడు నారా రోహిత్ చేపట్టిన మన కోసం మన నారా రోహిత్ పర్యటన రెండో రోజు కొనసాగింది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు, గోపాలపురం నియోజకవర్గాల్లో నారా రోహిత్ రోడ్ షో నిర్వహించారు. నారా రోహిత్ కు కార్యకర్తలు, నాయకులు నీరాజనం పలికారు. నారా రోహిత్ పర్యటనతో రోడ్లన్నీ పసుపు మయంగా మారాయి. అడుగడుగునా రోహిత్ కాన్వాయ్‌పై పూల వర్షాలు కురిపించారు. కూటమి రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి, కొవ్వూరు ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు, గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజును గెలిపించాలని కార్యకర్తలను అభిమానులను నారా రోహిత్ కోరారు. నిలిచిపోయిన రాష్ట్రాభివృద్ధి తిరిగి వేగం పుంజుకోవాలంటే కూటమి అధికారంలోకి రావాలని, అందుకోసం ప్రజలందరూ కృషి చేయాలని నారా రోహిత్ కోరారు.

అనంతరం తణుకు నియోజకవర్గంలో పర్యటించిన నారా రోహిత్ యువతతో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ.... "2019లో మనం తప్పు చేశాం. రాష్ట్రాన్ని జగన్ చేతిలో పెట్టాం. మీరంతా ఎంతో కష్టపడి చదువుకున్నారు. ఉద్యోగాలు రాక ఎంతో ఇబ్బందులు, కష్టాలు పడుతున్నారు. ఈ ఐదేళ్లలో మన రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదు. ఒక్క ఐటీ కంపెనీ రాలేదు. మీరందరూ ఆలోచించాలి. మీకు తెలిసినవారికి కూడా చెప్పండి. ఈ రాష్ట్రం బాగుపడాలంటే ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలి. చంద్రబాబు మళ్లీ సీఎం అవ్వాలి. ఆయనకు తోడుగా పవన్ కల్యాణ్ ఉండాలి. అందరూ పోరాడి జగన్ అనే ఈ రాక్షసుడిని తరిమి కొట్టాలి. టీడీపీ, జనసేన కార్యకర్తలపై అనేక తప్పుడు కేసులు పెట్టారు. నా మీద కూడా పెట్టారు. మా పెదనాన్న చంద్రబాబును అరెస్టు చేశారు. పవన్ కల్యాణ్ పై కూడా కేసులు పెట్టారు. వారికి తెలిసిందొక్కటే అవతలివారిని తొక్కేయడం. కానీ వారికి తెలియదు. మనం బంతిలాంటివారం. వారు కింద వేసి కొట్టే కొద్దీ మేము మరింత ఫోర్సుతో పైకి లేస్తాం. ఇన్ని రోజులు ఓపిక పట్టాం. ఇప్పుడు సమయం వచ్చింది. లాస్ట్ పంచ్ మనదైతే దాని కిక్కే వేరు అనే పవన్ కల్యాణ్ డైలాగ్ లాగ గెలుపునకు మనమే కారణం కావాలి. మన భవిష్యత్ మన చేతుల్లోనే ఉంది. అందరూ ఆలోచించుకోవాలి. ఈ పరీక్ష మీ చేతుల్లోనే ఉంది. ఇవాళ మీరు ఓటు వేయకుండా ఐదేళ్లు బాధపడద్దు. తప్పక ఓటేయండి. మీ భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది కాబట్టి మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోండి. మీ భవిష్యత్తును రాసుకొనే అవకాశం మీ చేతుల్లోనే ఉంది. సరైన నిర్ణయం తీసుకోండి. కూటమిని గెలిపించి చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేయాలి. అలాగే పవన్ కల్యాణ్ ఎంతో కష్టపడ్డారు. పవన్ కల్యాణ్ డబ్బులు, హెూదాలు ఆశించరు. ఆయన మన కోసం కష్టపడుతున్నారు. అందరి కోసం ఆయన బయటికి వచ్చి కష్టపడుతున్నారు. చంద్రబాబుకు 74 ఏళ్లు. ఆయన ఇంతగా తిరగాల్సిన అవసరం లేదు. కాని ఆయన మన కోసం, జనం కోసం కష్టపడుతున్నారు. ఆయన కష్టాన్ని గుర్తించి ఓటు వేసి టీడీపీ మళ్లీ అధికారంలోకి వచ్చేలా చేయాలని నారా రోహిత్ యువతకు పిలుపిచ్చారు.

# అంబటి రాంబాబుకు ఓటేయొద్దు ప్లీజ్..

- సెల్ఫీ వీడియోలో సొంత అల్లుడి విజ్ఞప్తి
- అంత నీచుడిని తన జీవితంలో చూడలేదని తీవ్ర వ్యాఖ్యలు
- మంచితనం, మానవత్వం ఏ కోశానా లేని వ్యక్తి అంటూ విమర్శలు



అమరావతి: వైసీపీ కీలక నేత.. సంబరాల రాంబాబుగా పేరు తెచ్చుకున్న మంత్రి అంబటి రాంబాబుకి ఓటెయ్యొద్దంటూ ఆయన అల్లుడు సెల్ఫీ వీడియో విడుదల చేశారు. అంబటి రాంబాబుపై ఆయన సొంత అల్లుడు డాక్టర్ గౌతమ్ సంచలన ఆరోపణలు చేశారు. తన మామకు ఓటేయొద్దంటూ ప్రజలకు విజ్ఞప్తి చేశాడు. ఈమేరకు డాక్టర్ గౌతమ్ సోషల్ మీడియాలో ఓ వీడియో మెసేజ్ రిలీజ్ చేశాడు. వీడియోలో ఆయన చేసిన ఆరోపణలు యథాతథంగా..

"నమస్కారం.. నా పేరు డాక్టర్ గౌతమ్. నేను మంత్రి అంబటి రాంబాబు అల్లుడిని. అది నా దురదృష్టం. దానికి ఎవరూ ఏమీ చేయలేరు. అయితే, ఈ వీడియో చేయాలా వద్దా అని చాలాసార్లు ఆలోచించి, చేయటం నా బాధ్యత అనుకున్న తర్వాతే ఈ వీడియో చేస్తున్నాను. అంబటి రాంబాబు అంత నీచుడు, నికృష్టుడు, దరిద్రుడు, శవాల మీద పేలాలు ఏరుకునే రకాన్ని నేను నా జీవితంలో ఇంతవరకూ చూడలేదు. రోజూ పొద్దున దేవుడికి దండం పెట్టుకునేటపుడు ఇంతటి నీచుడిని నా జీవితంలో ఇంకోసారి ఎంటర్ చేయద్దు స్వామీ అని మొక్కుకుంటున్నా. అంత భయంకరమైన వ్యక్తి. ఈ విషయం ఇప్పుడు ఎందుకు చెబుతున్నానంటే.. తను పోటీ చేయబోయే పోస్టు అలాంటిది. ఏ పోస్టుకు అయితే మంచితనం, మానవతా విలువలు, కనీస బాధ్యత ఉండాలో అవేమీ లేని వ్యక్తి అంబటి రాంబాబు.

అఫ్ కోర్స్.. అందరికీ హండ్రెడ్ పర్సెంట్ ఇందులో అన్ని లక్షణాలు ఉండక్కర్లేదు. అయితే, ఇందులో 0.0001 శాతం లక్షణాలు కూడా లేని వ్యక్తి అంబటి రాంబాబు. ఇలాంటి వారికి ఓటేస్తున్నామంటే మనకు తెలియకుండానే కొన్నింటిని ప్రోత్సహిస్తున్నట్లు. సమాజంలో ఎవరైతే నిస్సిగ్గుగా, ఎంత పెద్ద అబద్ధాన్నైనా పెద్ద గొంతేసుకుని నిజం చేయొచ్చనే కాన్ఫిడెన్స్ తో బతుకుతారో అలాంటి వారికి ఓటేస్తున్నట్లు.. ఎంత లేకిపనైనా చేసి సమాజంలో చాలా హుందాగా బతకొచ్చు అని అనుకునే వాళ్లకు ఓటేస్తున్నట్లు.. ఏదైనా చేయొచ్చు, సిగ్గులేకుండా సిగ్గులేనితనాన్ని ప్రోత్సహించవచ్చని అనుకునే వాళ్లకు ఓటేస్తున్నట్లు.. ఇలాంటి వాళ్లకు ఓటేస్తే సమాజం తలరాత మారి రేపటి సమాజం కూడా ఇలాగే తయారవుతుంది. దీనిని ప్రజలు గమనించి, సరైన బాధ్యతతో ఓటువేసి సరైన అభ్యర్థిని ఎన్నుకోవాలని, ఎన్నుకుంటారని ఆశిస్తూ సెలవు" అంటూ డాక్టర్ గౌతమ్ ఈ వీడియోలో పేర్కొన్నారు.

## నిండుగర్భిణిపై వైసీపీ మూకల దాడి

- సమస్యలపై ప్రశ్నించటమే పాపం



కడప: ఎన్నికల ప్రచారాన్ని అడ్డుకుందన్న కోపంతో ఎనిమిది నెలల గర్భిణి పై వైసీపీ మూకలు దాడిచేసి తీవ్రంగా గాయపర్చారు. ఈ ఘటన ఆదివారం మధ్యాహ్నం అన్నమయ్య జిల్లా ములకల చెరువు మండలంలో చోటు చేసుకుంది. ఘటనపై బాధితురాలి కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం... తంబళ్లపల్లి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ద్వారకానాథ్‌రెడ్డి సతీమణి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా వేపుడుకోట పంచాయతీ కోటకోళ్లపల్లెకు చెందిన మల్లికార్జున, ఆయన భార్య కల్యాణి గ్రామ సమస్యలపై ఆమెతో మాట్లాడారు. గ్రామానికి ఏం చేశారని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. దీంతో ఆగ్రహించిన వైసీపీ నాయకులు గర్భిణీ అని కూడా చూడకుండా కల్యాణిని కాళ్లతో తన్ని విచక్షణారహితంగా దాడి చేశారు. అడ్డుకోబోయిన భర్త మల్లికార్జునను సైతం చితకబాదారు. గాయపడిన దంపతులను 108 వాహనంలో మదనపల్లి ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

# రైతు ద్రోహి జగన్‌రెడ్డి

## అసమర్థ పాలనతో సాగురంగాన్ని నిర్వీర్యం చేశారని మండిపడ్డ ఎన్డీఏ నేతలు

- వైసీపీ పాలనలో 6000 మంది రైతుల ఆత్మహత్య
- దేశంలో 3వ స్థానం, కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానం
- కొత్త చట్టంతో రైతులు, పేదల భూములు కొట్టేసే కుట్ర
- ఎన్నికల్లో జగన్‌రెడ్డికి బుద్ధి చెప్పాలని పిలుపు

అమరావతి(చైతన్యరథం): జగన్‌రెడ్డి అసమర్థ పాలనతో వ్యవసాయరంగాన్ని, రైతులను అన్ని విధాలా ముంచేశాడని ఎన్డీఏ కూటమి నేతలు మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ విధానాల కారణంగా రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం ఏ విధంగానూ ఆదుకోకపోవటంతో సాగులో నష్టాలు వచ్చి, పెట్టుబడులు కూడా రాక అప్పుల పాలై, వాటిని తీర్చలేక రైతులు ఉరికొయ్యల పాలవుతున్నారని కూటమి నేతలు మండిపడ్డారు. దేశంలోనే కౌలు రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం రెండో స్థానంలో ఉండటం బాధాకరమన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో తెలుగురైతు అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, బీజేపీ నాయకుడు పాతూరి నాగభూషణం, జనసేన నాయకుడు శివశంకర్ విలేకరులతో మాట్లాడారు.

### చేతులెత్తేసిన జగన్‌రెడ్డి: మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి

మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... విత్తనం నుండి విక్రయం వరకు రైతులను ఆదుకోవడంలో జగన్ ప్రభుత్వం చేతులెత్తేసిందని విమర్శించారు. వైసీపీ పాలనలో వ్యవసాయం కుదేలైంది. సూక్ష్మ సేద్యంలో రాష్ట్రవాటా చెల్లించడం చేతగాక కేంద్ర వాటా నిధులను కూడా వదులుకున్న చేతగాని చెత్త ప్రభుత్వం అన్నారు. సబ్సిడీలు ఇచ్చి కేంద్రం ఆదుకుంటున్నా రాష్ట్రం చేతగానితనంతో పామాయిల్ సాగును గాలికొదిలేశారు. ఆక్వారంగంలో జోన్ నాన్ జోన్ విధానాన్ని తీసుకొచ్చి విద్యుత్‌ఛార్జీలు, ఫీడ్ రేట్లు పెంచి ఆక్వా రంగాన్ని కుదేలు చేశారు. ప్రకృతి వైపరీత్యాల్లో నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీని అందించాల్సిన ప్రభుత్వం బాధ్యత విస్మరించి రైతులను కష్టాలపాలు చేసింది. ఇన్సూరెన్స్ కంపెనీకి ప్రీమియం చెల్లించకుండా అబద్ధాలు చెప్పారు. చివరికి టీడీపీ అధినేత చంద్రబాబు అసెంబ్లీలో నేలపై కూర్చుని ఆందోళన చేస్తే అప్పటికప్పుడు అర్ధరాత్రి ప్రీమియం చెల్లించారని మర్రెడ్డి అన్నారు.

### నిలువునా దగా..

ధాన్యం కొనుగోళ్ల పేరుతో రైతులను నిలువునా దగా చేశారు. ప్రైవేట్ వ్యాపారులను కొనకుండా చేశారు. తప్పని పరిస్థితుల్లో వైసీపీ బ్రోకర్లకు రైతులు ధాన్యాన్ని అమ్ముకునేలా చేసి డబ్బులు దండుకున్నారు. వైసీపీ పాలనలో వరిసాగు తగ్గిపోయింది. ప్రభుత్వ విధానాలతో రైతులు క్రాప్ హాలిడేలు ప్రకటిస్తున్నారు. ఏపీలో వరి రైతులు మద్దతు ధరలో క్వింటాల్‌కు రూ.225 చొప్పున నష్టపోతున్నారని కేంద్ర నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. గతంలో వైసీపీ రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ కూడా మీడియా ముందుకు వచ్చి రైతులు నష్టపోతున్నారంటూ ఆవేదనను వ్యక్తం చేశారు. జగన్ పాలనలో వాస్తవానికి రైతులు క్వింటాల్‌కు రూ.500 వరకు నష్టపోతున్న పరిస్థితి ఉంది. వ్యవసాయం గిట్టుబాటు కాక, ప్రభుత్వం ఆదుకోక వైసీపీ పాలనలో 6,000 మంది రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. రైతుల ఆత్మహత్యల్లో ఏపీ 3వ స్థానంలో ఉంది. కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉందని మర్రెడ్డి చెప్పారు.

### ప్రజలే బుద్ధి చెప్పాలి

వృథాగా సముద్రం పాలవుతున్న నీటిని వాడుకునేందుకు ప్రాజెక్టులు చేపట్టి రైతులకు టీడీపీ సాగునీరు అందిస్తే, ఆ ప్రాజెక్టులను గాలికొదిలేసి రాష్ట్ర రైతాంగాన్ని జగన్ రెడ్డి దగా చేశాడు. గిట్టుబాటు ధర ఇవ్వకుండా రైతులను వ్యవసాయానికి దూరం చేసి, వారి భూములను కొట్టేసేందుకు జగన్ రెడ్డి కుట్ర చేశాడు. ఉత్తరాంధ్రలో కొబ్బరి, జీడి మామిడి రైతులను ఏడిపించారు. రాయలసీమలో పెద్దిరెడ్డి కోసం మామిడి రైతులను ఇబ్బంది పెట్టారు. వేరుశనగ రైతులను పట్టించుకోలేదు. కోస్తాలో మిరప రైతులు తెగుళ్లతో నష్టపోతుంటే వారిని కాపాడేందుకు వైసీపీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని మర్రెడ్డి విమర్శించారు.

నేడు మళ్లీ గుట్టుచప్పుడు కాకుండా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకు వచ్చి పేదల భూములను కొట్టేసేందుకు జగన్ రెడ్డి, జే గ్యాంగ్ చూస్తున్నారు. దీనిపై మంత్రులు బొత్స, ధర్మాన, ప్రభుత్వ సలహాదారులు సజ్జల, అజయ్ కల్లం ప్రజల్లోకి వచ్చి పచ్చి అబద్ధాలు చెతున్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చాలా ప్రమాదకరమైంది. అధికారులను చెప్పుచేతుల్లో పెట్టుకుని ప్రజల ఆస్తులను కాజేసేందుకు జగన్ యత్నిస్తున్నారు. జగన్‌రెడ్డి అధికారం శాశ్వతం చేసుకుని ప్రజల హక్కులను తన గుప్పిట్లో పెట్టుకోవాలనుకుంటున్నారు. రైతుద్రోహి జగ్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెప్పాలని మర్రెడ్డి పిలుపు ఇచ్చారు.

### రైతు వ్యతిరేక ప్రభుత్వం: శివశంకర్

జనసేన నాయకుడు శివశంకర్ మాట్లాడుతూ...రైతు వ్యతిరేక చర్యలతో వైసీపీ ప్రభుత్వం రైతులను రోడ్ల పాలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల ఆత్మహత్యల నివారణకు జగన్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులను పెడచెవిన పెట్టి.. రైతులకు కొత్త సమస్యలు సృష్టించారు. కౌలు రైతులకు రుణాలు అందకుండా చేశారు. కౌలు రైతుల ప్రాణాలు తీశారు. ధరల స్థిరీకరణ పథకం అని చెప్పి రైతులను దగా చేశారు. పండించిన పంటను అమ్ముకోలేని దుస్థితిలో రైతులు ఉన్నారు. రైతు భరోసా కేంద్రాలు అలంకారప్రాయంగా మారాయి. ధాన్యం



కొనుగోళ్లలో వైసీపీ నేతలు కోట్లు దండుకున్నారు. ఈక్రాప్ విధానాన్ని వైసీపీ కార్యకర్తలకు అనుకూలంగా మార్చుకుని రైతులను దోచుకున్నారని శివశంకర్ విమర్శించారు.

### వైసీపీని గద్దె దించాలి

ఐదేళ్ల పాలనలో రైతులకు జగన్ రెడ్డి ప్రభుత్వం చేసిన సాయం ఒక్కటి కూడా లేదు. డ్రైన్ల మరమ్మత్తులకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. తుపాన్‌తో నష్టపోయిన రైతులకు కేంద్రం ఇచ్చిన సాయంతో కలిపి మొత్తం తానే ఇచ్చినట్లు వైసీపీ అబద్ధాలు చెప్పుకుంది. ఫ్రీ క్రాప్ ఇన్సూరెన్స్ పెద్ద బూటకం. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్ల బిగింపునకు తెలంగాణ ప్రభుత్వం అంగీకరించలేదు. రైతులకు నష్టం జరుగుతుందని తెలిసినా అప్పులకోసం జగన్ రెడ్డి మీటర్ల బిగింపుకు ఒప్పుకున్నారు. రైతులపై అప్పుల భారాన్ని మోపారు. జాతీయ సర్వేల ప్రకారం ఏపీలో ఒక్కో రైతుపై రూ.2,40,000 వరకు అప్పు భారం ఉంది. సున్నా వడ్డీ పేరుతో ముందే వడ్డీలు దోచేశాడు. డ్రిప్ ఇరిగేషన్, సోలార్ పంపు సెట్లను లేకుండా చేశాడు, వ్యవసాయ యాంత్రీకరణను తుంగలో తొక్కాడు. పాడి రైతులకు ఇస్తానన్న బోనస్ ఇవ్వకుండా వంచించాడు. ఏపీలో ఉన్న డెయిరీలను అమూల్ కు ధారాదత్తం చేశాడు. 403 మండలాల్లో కరువు ఉంటే 106 మండలాల్లో మాత్రమే కరువు ఉందని ప్రకటించి దగా చేశాడు. సాయిల్‌హెల్త్ కార్డులు ఇస్తానని గొప్పలు చెప్పుకుని రైతులను మోసం చేశాడు. ఏవిధంగా చూసినా వైసీపీ ప్రభుత్వ రైతు కంటక ప్రభుత్వం. దీన్ని రైతులు గ్రహించాలి. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతులను మోసం చేసి దోచుకుందే కానీ ఎలాంటి మేలు చేయలేదు. రైతులు ఆలోచించి వైసీపీని గద్దె దించాలని శివశంకర్ అన్నారు.

### జైలుకెళ్లటం ఖాయం

బీజేపీ నాయకుడు పాతూరి నాగభూషణం మాట్లాడుతూ.. చరిత్రలోనే మొదటిసారిగా జగన్ రెడ్డి పాలనలో నాగార్జున సాగర్ రైట్ కెనాల్ నుండి సాగునీరు రాక దర్శి నియోజకవర్గం తాళ్లూరులో పంటలు ఎండిపోయిన పరిస్థితి నెలకొందన్నారు. జగన్ పాలనలో రైతులకు సాగునీరు, రాష్ట్ర ప్రజలకు తాగునీరు లేని పరిస్థితి ఏర్పడింది. అబద్ధాలు చెప్పడంలో జగన్ దిట్ట. అదే విధంగా ఒక నిజాన్ని అబద్ధం అని భ్రమింపజేసేలా ప్రజలను మోసగిస్తాడు. ఈనాడు, జోతి పేపర్లు పిచ్చి రాతలు రాస్తున్నాయని వైసీపీ నేతలు అంటున్నారు.

జగన్‌రెడ్డి ఏకంగా పార్టీ తరుపునే పేపర్ నడుపుతూ ప్రజలను ఏమారుస్తూ మభ్య పెడుతున్న విషయం గుర్తించాలి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ప్రజల ఆస్తులను కొట్టేయడానికి కుట్ర చేస్తున్నారు. ఈ చట్టాన్ని కేంద్రం తీసుకు వచ్చిందని మళ్లీ పచ్చి అబద్ధాలు చెతున్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో జనాలను మోసం చేయాలని చూస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే జెరాక్స్ పత్రాలు చెత్త బుట్టలో వేయడానికి కూడా పనికి రావు. టీఆర్వోల చేతిలో అధికారం పెట్టి పేదల భూములను కాజేయాలని చూస్తున్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను మూడు సార్లు కేంద్రం తిప్పి పంపినా రాష్ట్రం ఆమోదింపచేసుకోవటం వెనుక ఉన్న కుట్ర ఏమిటి? వివాదాలు సృష్టించి పేదల భూములు వివాదాస్పద రిజిస్టర్‌లోకి ఎక్కిస్తే పేద ప్రజలు హైకోర్టు చుట్టూ తిరగగలరా అని నాగభూషణం ప్రశ్నించారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టమని కేంద్రం చెప్పిందని మోసం చేస్తున్నారు. జగన్ రెడ్డి అప్పులు తెచ్చుకోవడానికి మీటర్లు పెట్టి దోచుకుంటున్నాడు. జగన్ రెడ్డి రైతులను తాకట్టు పెట్టి అప్పులు చేస్తున్నాడు. వైసీపీ నేతలు దోపిడే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారు. విశాఖలో విజయసాయిరెడ్డి దోపిడీని చూసి అక్కడి జనం భయపడుతున్నారు. జూన్ 4 తరువాత అవినీతి చేసిన వారు జైలుకు వెళ్లాల్సిందే అని ప్రధాని మోదీ ఇప్పటికే చెప్పారు. ప్రధాని చెప్పినట్లుగా జగన్ జైలుకు వెళ్లడం ఖాయమని నాగభూషణం అన్నారు.

### రూ. 10 వేల కోట్లు నష్టపోయిన రాష్ట్రం

జగన్‌రెడ్డి నిర్ణయాలతో కేంద్రం నుండి సబ్సిడీల రూపంలో రావాల్సిన రూ. 10 వేల కోట్లు ఏపీ ప్రజలు నష్టపోయారు. ఓటమి భయంతో వైసీపీ నేతలు ఏది పడితే అది మట్లాడుతున్నారు. అవినీతితో కూడబెట్టిన డబ్బులు ఖర్చు పెట్టి ఎన్నికల్లో గెలవాలనుకుంటున్నారు. వైసీపీ ఎన్ని కుయుక్తులు చేసినా రాష్ట్ర ప్రజలు నమ్మడంలేదు. రైతులను కష్టాలు తీర్చి, వ్యవసాయాన్ని లాభసాటిగా చేయటమే ఎన్డీఏ కూటమి ముఖ్య ఉద్దేశం. కూటమి అధికారంలోకి రాగానే వైసీపీ తీసుకు వచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తాం, గిట్టుబాటు ధర కల్పిస్తాం, రైతులను ఆదుకుంటాం. రైతు ద్రోహి జగన్‌రెడ్డిని చిత్తు చిత్తుగా ఓడించాలని నాగభూషణం పిలుపు ఇచ్చారు.

# స్థిరాస్తులే లేని జగన్ కుటుంబానికి లక్షలాది కోట్ల ఆస్తులా?

- తండ్రి నుంచి ఆస్తులేమీ రాలేదని అఫిడవిట్‌లో చెప్పిన జగన్
- వైఎస్ సీఎం అయ్యాక లక్షల కోట్లు కొట్టేసిన జగన్
- జగన్ రెడ్డిపై 32 క్రిమినల్ కేసులు... అన్నీ మనీలాండరింగ్ కేసులే
- జగన్ రెడ్డి కంపెనీలన్నీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలే...
- లిమిటెడ్ కంపెనీలైతే గుట్టు బయటపడుతుందన్న భయం
- 19 ఏళ్ల క్రితం పెట్టుబడి విలువనే చూపిస్తూ వాస్తవ విలువను దాచిపెట్టి జగన్ మోసం
- ప్యాలెస్‌లు, భారీ మాల్, సాక్షి పత్రికను అఫిడవిట్‌లో చూపని జగన్
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి ధ్వజం



అమరావతి(చైతన్యరథం): స్థిరాస్తులే లేని జగన్ కుటుంబానికి లక్షలాది కోట్ల ఆస్తులెలా వచ్చాయని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి ప్రశ్నించారు. తండ్రి నుండి వారసత్వంగా స్థిరాస్తులేమీ రాలేదని జగన్‌రెడ్డి తన అఫిడవిట్‌లో పేర్కొన్నాడు. మరి స్థిరాస్తులు లేకుండా జగన్ రెడ్డి ఇంత తక్కువ కాలంలో అన్ని లక్షల కోట్లను ఎలా సంపాదించారో చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాటాడుతూ ప్రజలు కట్టబెట్టిన అధికారాన్ని లక్షల కోట్లు కూడబెట్టుకోవడానికి ఉపయోగించిన జగన్ రెడ్డి ఆస్తులు లెక్కపెట్టాలంటే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ఆడిటర్లు సరిపోరన్నారు. జగన్ అక్రమ ఆస్తుల సామ్రాజ్యంలో భాగమైన సాక్షి దినపత్రిక, టీవీ, ఉంటున్న ఇల్లు, తిరుగుతున్న కారు గురించి కూడా అఫిడవిట్‌లో చెప్పుకోలేని దుస్థితిలో జగన్ రెడ్డి ఉన్నారు. జగతి పబ్లికేషన్స్ లో నేరుగా వైఎస్ జగన్మోహన్ రెడ్డికి 0.7 శాతం వాటా, భారతి రెడ్డికి 80 శాతంకు పైగా వివిధ కంపెనీల ద్వారా వాటాలున్నా ఎన్నికల అఫిడవిట్‌లో మాత్రం పొందుపరచలేదు. 2004లో నికర ఆస్తులు రూ.1.74 కోట్లుగా చూపించిన జగన్ రెడ్డి 2024 ఎన్నికల అఫిడవిట్ లో ఆస్తి మొత్తం రూ.757 కోట్లు అని చెప్పారు. అయితే ఆస్తుల మార్కెట్ విలువ, బినామీ పేర్లతో ఉన్నవాటి విలువ కలిపితే జగన్ ఆస్తుల విలువ రూ.8 లక్షల కోట్లు దాటుతుంది.

రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యే వరకు జగన్ వద్ద స్థిరాస్తులేమీ లేవు. తండ్రి అధికారంలోకి రాగానే అడ్డగోలుగా దోపిడీకి పాల్పడినందుకు జగన్ రెడ్డిపై 32 క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఈ కేసులన్నీ హవాలా, మనీ లాండరింగ్ కు సబంధించినవే. భారతదేశంలో ఏ ముఖ్యమంత్రిపై ఇన్ని మనీ లాండరింగ్ కేసులు లేవు. రాజశేఖర్ రెడ్డి నుండి ఒక్క రూపాయి కూడా స్థిరాస్తిగా జగన్ రెడ్డికి రాలేదని అఫిడవిట్ లో పేర్కొన్నాడు. తండ్రి ఆస్తులు వారసత్వంగా కొడుక్కు వస్తాయనేది వాస్తవం. పులివెందులలో బాక్రాపురంలో ఉన్న ఆస్తులను, హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నెందర్ 2లో ఉన్న ఇంటిని జగన్ రెడ్డికి రాజశేఖర్ రెడ్డికి గిఫ్ట్ డీడ్ కింద ఇచ్చారు. బాక్రాపురం లో భారతి రెడ్డికి గిఫ్ట్‌గా ఆస్తులను వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇచ్చారు. అసలు జగన్ రెడ్డికి గిఫ్ట్‌గా ఆస్తులను ఇవ్వాల్సిన అవసరం రాజశేఖర్ రెడ్డికి ఏముంది. తన తదనంతరం ఆ ఆస్తులు వచ్చేది బిడ్డలకే కదా? మరి ఆ గిఫ్ట్‌లు షర్మిలకు ఎందుకు ఇవ్వలేదు. జగన్ రెడ్డి, భారతిరెడ్డికి మాత్రమే ఎందుకు ఇచ్చారు. ఏ తండ్రినా ఇల్లు ఒక్కరికే ఇవ్వరు. జగన్ రెడ్డికి ఇచ్చిన గిఫ్ట్‌ల మీద అనుమానాలు ఉన్నాయి. ఇటీవల వైఎస్ సునీత మాట్లాడుతూ.. ఆస్తులకు సంబంధించి తనను సంతకాలు పెట్టమన్నారని.. అందులో భారతి పేరు ఉందని చెప్పుకొచ్చింది. ఈ గిఫ్ట్‌లు పెద్ద బోగస్. ఈ గిఫ్ట్ డీడ్ లపై వెంటనే విచారణ చేపట్టాలి. వైఎస్ షర్మిలకు న్యాయం చేయాలని ఆనం డిమాండ్ చేశారు.

**వాస్తవ విలువ దాచి..**

వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యే వరకు వైఎస్ కుటుంబానికి ఆస్తులు ఏమీ లేవని జగన్ రెడ్డే అఫిడవిట్ లో స్పష్టం చేశాడు. జగన్ తాతల కాలం నుండే వందల కోట్ల ఆస్తులు ఉన్నాయని వైసీపీ నేతల కొడుతున్న డబ్బాలు, చెబుతున్న అబద్ధాలను ఇకనైనా ఆపాలి. జగన్ ఎప్పుడో 19 ఏళ్ల కింద పెట్టిన పెట్టుబడుల విలువనే నేడు చూపిస్తే నమ్మేందుకు ప్రజలు అమాయకులు అనుకుంటున్నారా. జగన్ అఫిడవిట్ ప్రకారం భారతి సిమెంట్స్‌లో జగన్ రెడ్డి ప్రకటించింది రూ.36 కోట్లు. వాస్తవ విలువ మాత్రం నేడు రూ.960 కోట్లుగా ఉంటుంది. సాక్షి పేపర్‌ను ఎందుకు అఫిడవిట్‌లో చూపించలేదు. ఏ కంపెనీని చూసినా పెట్టిన పెట్టుబడి ధరే కానీ, వాస్తవ విలువ చూపించలేదు. జగన్ రెడ్డి పెట్టుబడుల వాస్తవ విలువ నేడు రూ. 1458 కోట్లు ఉంటుంది. జగన్ భార్య భారతి రూ.32 కోట్లు ఉన్నట్లు చూపారు. వారి కంపెనీల్లో వాటాల అసలు ధర నేడు రూ.1,522 కోట్లు ఉంటుంది. అసలు జగన్ రెడ్డి ప్రకటించిన కంపెనీల్లో ఒక్కటి కూడా లిమిటెడ్ కంపెనీ లేదు. అన్నిప్రైవేట్ కంపెనీలే. లిమిటెడ్ కంపెనీలు అయితే దాన్ని స్టాక్ ఎక్సేంజిలో చూపించాలి. అలా చూపించడం జగన్ రెడ్డికి ఇష్టం లేదు. స్టాక్స్ లోకి వెళితే జగన్ బండారం బయటపడుతుందని.. ఎలా సంపాదించాడో తెలుస్తుంది కాబట్టి ఏ ఒక్క కంపెనీ కూడా లిమిటెడ్ కంపెనీగా పెట్టలేదు. ఈ కంపెనీల వాస్తవ విలువ రూ.3 లక్షల కోట్లకు పైనే ఉంటుందని ఆనం చెప్పారు.

**అఫిడవిట్‌లో చూపించకుండా..**

హైదరబాద్‌లోని లోటస్‌పాండ్ లో ఉన్న ఇంటి విలువ దాదాపు రూ.300 కోట్లు ఉంటుంది. దీనిని అఫిడవిట్‌లో చూపించలేదు. బెంగళూరులో 30 ఎకరాల్లో ఉన్న ప్యాలెస్‌ను, మంత్రి బిల్డర్స్ దగ్గర కొన్న భారీ మాల్‌ను కూడా అఫిడవిట్‌లో చూపించలేదు. ఆస్తులు, యాక్చువల్ వాల్యూవేషన్‌లో తప్పులు ఉన్నాయని జగన్ రెడ్డి నుండి ఎలక్షన్ కమిషన్ మరో అఫిడవిట్ తీసుకోవాల్సిన అవసరం ఉంది. జగన్‌రెడ్డికి అధికారికంగా ఉన్న ఆస్తుల విలువే వేల కోట్లలో ఉంది. అనధికారికంగా లక్షల కోట్లలో ఉన్నాయి. షిరిడి సాయి ఎలక్ట్రికల్స్, అరబిందో, అరబిందో సీ పోర్ట్ ల్లో లక్షల కోట్లలో బ్లాక్ మనీ ఉంది. అత్యంత ధనిక ముఖ్యమంత్రి జగన్ రెడ్డే. అన్ని కేసులు ఉన్నా ముఖ్యమంత్రిగా అయిన ఏకైక వ్యక్తి జగన్ ఒక్కడే. నేడు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో పులివెందుల వ్యక్తికి చెందిన క్రిటికల్ రివర్ కంపెనీ చేతిలో ప్రజల ఆస్తులను పెట్టి కొట్టేయడానికి నేడు జగన్ యత్నిస్తున్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే వీటిన్నంటినీ బయటకు తీస్తామని ఆనం స్పష్టం చేశారు.

**ఆనం చెప్పిన జగన్ దోపిడీ లెక్కలు:**

1.) మద్యంలో కమీషన్లు రూ.1,05,000 కోట్లు 2.) 22(ఎ), అసైన్డ్ భూముల కుంభకోణం రూ.1,00,000 కోట్లు 3.) ఇండోసోల్(జగన్ బినామీ) కుంభకోణం రూ.75,000 కోట్లు 4.) జి.ఐ.ఎస్ విద్యుత్ ఒప్పందాల కుంభకోణం రూ.50,000 కోట్లు 5.) టీడీఆర్ బాండ్ల కుంభకోణంరూ.50,000 కోట్లు 6.) విశాఖ భూముల కుంభకోణం రూ.40,000 కోట్లు 7.) ఇసుక దోపిడీ రూ.60,000 కోట్లు 8.) ఎర్రచందనం కుంభకోణం రూ.25,000 కోట్లు 9.) గ్రావెల్ దోపిడీ రూ.22,000కోట్లు 10.) సిలికా, బీచ్ శాండ్, క్వార్ట్జ్ దోపిడీరూ.17,000 కోట్లు 11.)గంజాయి, డ్రగ్స్ వాటా రూ.37,000 కోట్లు 12.) ప్రభుత్వ కొనుగోళ్లలో కమీషన్లు రూ.16,000 కోట్లు 13.) కూకట్‌పల్లిలో 11 ఎకరాల లేపాక్షి భూములు రూ.15,000 కోట్లు 14.) స్మార్ట్ మీటర్లు, ట్రాన్స్‌ఫార్మర్ల కొనుగోలు, తదితరాల్లో రూ.15,000 కోట్లు 15.) బాక్సైట్ మైనింగ్ కుంభకోణం రూ.15,000 కోట్లు 16.) కోవిడ్ మందులు, కిట్ల కొనుగోళ్లలో రూ.14,000 కోట్లు 17.) భారతి సిమెంట్ దోపిడీ రూ.12,000 కోట్లు 18.) రేషన్ బియ్యం కుంభకోణం రూ.7,000 కోట్లు 19.) ఇళ్ల స్థలాల కొనుగోలు కుంభకోణం రూ.7,000 కోట్లు 20.) బైజూస్, విద్యా కానుక, నాడు-నేడులో దోచింది రూ.4,500 కోట్లు 21.) పోర్టుల్లో అవినీతి రూ.4,000 కోట్లు 22.) సాగునీటి ప్రాజెక్టుల్లో కమీషన్లురూ.2,500 కోట్లు 23.) సాక్షికి ప్రకటనల రూపంలో దోపిడీ రూ.1,600 కోట్లు 24.) అమూల్ కమీషన్ రూ.1,000 కోట్లు 25.) జే ట్యాక్స్‌రూ.40,000కోట్లు 26.) సీబీఐ ఛార్జిషీట్లో నిర్ధారించినవి రూ.43,000 కోట్లు 27.) సీబీఐ నిర్ధారించాల్సిన ఆస్తుల విలువ రూ.60,000 కోట్లు.

**మొత్తం విలువ:** రూ.8,23,600 కోట్లు పైగా ఉంది. తన తండ్రి చేతుల మీదుగా ప్రారంభించిన సాక్షి పత్రిక టీవీ కూడా నాది అని చెప్పుకోలేని దుస్థితిలో జగన్ రెడ్డి ఉన్నాడని ఆనం అన్నారు.

# టీడీపీ నేతల వాహనాలకు నిప్పు

**- వైసీపీ మూకల దుశ్చర్య**

గుంటూరు: అధికార వైసీపీని వీడుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుండటంతో ఆ పార్టీ వారు అక్కసుతో, ఆగ్రహంతో రెచ్చిపోయి దాడులకు తెగపడుతున్నారు. బాధితులు ఆరోపిస్తున్నారు. తాజాగా గుంటూరు ఆటోనగర్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. పలు వాహనాలకు దుండగులు నిప్పు పెట్టారు. అయితే, వాహనాలకు నిప్పు పెట్టింది వైసీపీ వాళ్లేనని స్థానికులు ఆరోపిస్తున్నారు. టీడీపీ అభ్యర్థి నసీర్.. అగ్ని ప్రమాద ప్రాంతానికి చేరుకుని ఘటనను పరిశీలించారు. వైసీపీ వాళ్లే నిప్పు పెట్టారని స్థానికులు ఆరోపించగా.. వారికి అండగా ఉంటామని టీడీపీ అభ్యర్థి భరోసా ఇచ్చారు. ఈ ప్రాంతానికి చెందిన పలువురు ఆటో వర్కర్స్.. ఇటీవలే టీడీపీలో చేరారు.

దీనిని దృష్టిలో ఉంచుకున్న దుండగులు.. అక్కసులో టీడీపీలో చేరిన వారి షాపుల్లోనే వాహనాలకు నిప్పంటించారు. చుట్టూ అనేక షాపులు ఉన్నప్పటికీ.. కేవలం టీడీపీలో చేరిన వారి షాపుల్లోనే అగ్ని ప్రమాదం సంభవించడాన్ని గమనించిన బాధితులు.. ఇది వైసీపీ నేతల పనే అని ఆరోపిస్తున్నారు.

# ప్రజలు పోలింగ్ బూత్‌లకు వచ్చే పరిస్థితి లేదు

- పెద్దిరెడ్డి చేతుల్లో పుంగనూరు పోలీసులు
- తక్షణం చర్యలు తీసుకోవాలి
- రాష్ట్రపతి, ప్రధాని, ఈసీ, సీజేఐకి బీసీవైపీ నేత రామచంద్ర యాదవ్ లేఖ

పుంగనూరు: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సామ్రాజ్యం పుంగనూరులో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందంటూ భారత చైతన్య యువజన పార్టీ (బీసీవైపీ) నాయకుడు రామచంద్ర యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దిరెడ్డి అరాచకాలు కళ్లముందే కనిపిస్తున్నప్పటికీ పోలీసులు ఆయనకే కొమ్ముకాస్తున్నారన్నారు. ఈ మేరకు రాష్ట్రపతి, ప్రదాని, ఈసీ, సీజేఐకి ఆయన లేఖలు రాశారు. రాజకీయ ప్రత్యర్థులను ఎన్నికలకు దూరం చేసేందుకు పెద్దిరెడ్డి ప్రయత్నిస్తున్నారన్నారు. పెద్దిరెడ్డికి దాసోహమైన పోలీసులు బాధితులపైనే అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. పెద్దిరెడ్డి శాసించడం.. పోలీసులు పాటించడం పరిపాటిగా మారింది. పెద్దిరెడ్డికి చట్టానికి అతీతుడా? ఆయన అరాచకాలు పోలీసులకు కన్పించవా? తక్షణం చర్యలు తీసుకోకపోతే ప్రజాస్వామ్యానికి విఘాతం కలుగుతుందన్నారు. సదుం మండలంలో తమపై రాళ్ల దాడి చేసి, వాహనాలు ధ్వంసం చేశారన్నారు. వైసీపీ మూకల దాడిలో పది వాహనాలు, మూడు ప్రచార రథాలు, నాలుగు ఎల్ఈడీ ప్రచార వాహనాలు ధ్వంసమయ్యాయన్నారు. ఇంత జరిగినా పెద్దిరెడ్డిపై పోలీసులు చర్యలు తీసుకోలేదని రామచంద్ర యాదవ్ లేఖలో పేర్కొన్నారు. సాక్ష్యాలు అందజేసినా పోలీసులు పట్టించుకోవటం లేదన్నారు. దాడులు చేసిన 40 మందిని గుర్తించినప్పటికీ ఒక్కరిపైనా కేసు పెట్టలేదన్నారు.



పెద్దిరెడ్డికి అడ్డంగా సహకరిస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇంత జరుగుతున్నా ఎన్నికల పరిశీలకులకు పట్టదా? వివాదాస్పద పోలీసులను బదిలీ చేయరా? పెద్దిరెడ్డి అరాచకాలకు అడ్డుకట్ట లేదా అని ప్రశ్నించారు. ఇలాగైతే ప్రజలు పోలింగ్ బూత్‌లకు వచ్చే పరిస్థితి ఉండదు. ఎన్నికల రోజున మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉంది. ఇక్కడి ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. స్వేచ్ఛగా ఓటేసే పరిస్థితి కల్పించాలని లేఖలో రామచంద్రయాదవ్ కోరారు.

# కందుకూరులో ఆగని వలసలు

## - ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టీడీపీలోకి భారీగా చేరికలు



కందుకూరు (చైతన్యరథం) కనియోజకవర్గంలోని వైసీపీ నాయకత్వం, అధికార పార్టీ నేతల ఆగడాలు భరించలేక రాష్ట్రాభివృద్ధి కోసం అనేక మంది నేడు వైసీపీ వీడి టీడీపీలోకి చేరుతున్నారని... వైసీపీలో ఓటమి భయం స్పష్టంగా కనిపిస్తుందని నియోజకవర్గ టీడీపీ నేత ఇంటూరి నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఆదివారం నియోజకవర్గంలోని మహాదేవపురం గ్రామం, కందుకూరు పట్టణంలోని 18వ వార్డు, మున్సిపాలిటీ పరిధిలోని శామీరపాలెం గ్రామం, ఉలవపాడు మండలం ఆత్మకూరు గ్రామం నుంచి పలువురు వైసీపీ కార్యకర్తలు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరారు. వారందరికీ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దివి శివరాం, ఇంటూరి నాగేశ్వరరావు పార్టీ జెండా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ... వైసీపీని ప్రజలు నమ్మేపరిస్థితి లేదని, ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్... రాష్ట్ర ప్రజల ఆస్తులను కబ్జా చేసేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తీసుకొచ్చారని మండిపడ్డారు. ఒక్కఛాన్స్ ఇచ్చిన ప్రజలకు జగన్ నిత్యం నరకం చూపించారని, మరోసారి జగన్‌కు అవకాశం ఇస్తే రాష్ట్రంలోని ప్రజల ఆస్తులకు ఎటువంటి రక్షణ ఉండదని, వైసీపీ నాయకులు మూకుమ్మడిగా దోచుకునేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తుతో పాటు ప్రజల వ్యక్తిగత ఆస్తులను కాపాడుకోవడం కోసం వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమిని గెలిపించాలని ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కక్ష పూరిత రాజకీయాలకు జగన్ కేరాఫ్ అడ్రస్

## - రాయదుర్గం ఎన్నికల ప్రచారంలో కాలవ ధ్వజం



రాయదుర్గం (చైతన్యరథం): జగన్ ప్రభుత్వ కక్షసాధింపు, వేదింపు రాజకీయాలకు ఎందరో సామాన్యులు బలిపశువులు అయ్యారని టీడీపీ రాయదుర్గం అభ్యర్థి కాలవ శ్రీనివాసులు తెలియ చేశారు. సొంత పార్టీ వారికి దోచిపెట్టడమే లక్ష్యంగా ఆ పార్టీ 5 ఏళ్ల పాలన ముగిసిందని ఆరోపించారు. ప్రజా సంక్షేమం ఏమాత్రం పట్టించుకోకుండా స్వాహా పర్వతానికి తెరలేపిన జగన్‌పై ఓటర్లు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు. విసిగివేసారిన ప్రజలు ప్రస్తుత ఎన్నికల్లో చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేయటానికి సిద్ధామాయ్యారని తెలియచేశారు. రాయదుర్గం పరిధిలోని 7,8వ వార్డుల్లో కాలవ శ్రీనివాసులు ఆదివారం ఇంటింటి ప్రచారం చేశారు. తిరిగి సైకిల్ గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును గెలిపించడమే లక్ష్యంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం వెంకటాపురం గ్రామస్తులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 22 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు.

# సంక్షేమం మాటున వైసీపీ నిలువు దోపిడీ

## రూ.10 ఇచ్చి మరోచేత్తో రూ.1000లాగిసేన జగన్ సర్కార్ - దోపిడి ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా ఓటేయాలి

## ప్రజలకు పిలుపునిచ్చిన టీడీపీ నేత దేవినేని ఉమామహేశ్వరరావు



యర్రగొండపాలెం (చైతన్యరథం): వైసీపీ ఐదేళ్ల పాలనలో సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని లూటీ చేసిందని, ఒక చేత్తో రూ.10 ఇచ్చి మరో చేత్తో రూ.1000 లాగేసిందని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. సంక్షేమ మాటున సామాన్యుడిని నిలువు దోపిడి చేసిన జగన్... రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని అన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో రూ.13 లక్షల కోట్ల మేర అప్పులు చేశారని, అందులో సంక్షేమం పేరుతో రూ.2.73 లక్షల కోట్లు ఖర్చు చేస్తే మిగిలిన సొమ్ము ఎవరి జేబులోకి వెళ్లాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడ ఒక్క అడుగు రోడ్డు వేయలేదని, ఒక్క పరిశ్రమ తీసుకురాలేదని, పైగా ప్రజలపై అనేక భారాలు మోపి ప్రజల్ని పీక్కుతింటున్నారని అన్నారు. రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాల ఆర్థిక, రాజకీయ, సామాజిక అభివృద్ధి లక్ష్యంగా పది అంశాలతో ప్రత్యేక బీసీ డిక్లరేషన్ కూటమి ప్రజా మేనిఫెస్టోలో ప్రకటించిదని దేవినేని ఉమామహేశ్వరావు అన్నారు. ఆదివారం ఒంగోలు పార్లమెంట్ యర్రగొండపాలెంలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమికి మద్దతుగా నిర్వహించి ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సాగు, తాగు నీటి కోసం ఈ ప్రాంత వాసులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, కూటమి అధికారంలోకి రాగానే పనులు పూర్తి చేసి వెలిగొండ ద్వారా నీళ్లందించే బాధ్యత తీసుకుంటామి హామీ ఇచ్చారు. బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం రూపొందిస్తామని తెలుగుదేశం అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కళ్యాణ్ స్పష్టం చేసినట్లు గుర్తు చేసారు. బీసీ హక్కులు కాపాడే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. 50 ఏళ్లకే బీసీలకు పెన్షన్ అందించడంతో పాటు... రూ.4వేలకు పెన్షన్ పెంచడంతో పాటు... చంద్రన్న భీమా 10 లక్షలకు పెంపు, పెళ్లికానుక కింద 1 లక్ష రూపాయలు, బీసీ ఉప ప్రణాళిక ద్వారా ఏడాదికి 30 వేల కోట్లు, 5 ఏళ్లలో 1 లక్షా 50 వేల కోట్లు, బీసీ సబ్ ప్లాన్ నిధుల బదిలీ కాకుండా చర్యలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 34శాతం రిజర్వేషన్లు, చట్టసభల్లో బీసీలకు 33శాతం రిజర్వేషన్ కోసం తీర్మానం, నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్, బీసీల ఆర్థికాభివృద్ధికి పలు ప్రోత్సాహకాలు అందించడం జరుగుతోందన్నారు. ఐదేళ్లలో 10 వేల కోట్లు చట్టబద్ధంగా కులగణన కార్యక్రమం తెలుగుదేశం-జనసేన బీసీ డిక్లరేషన్ ముఖ్యాంశాలుగా ఉన్నాయని దేవినేని ఉమా స్పష్టం చేశారు. కూటమి పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎరిక్షన్ బాబులకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీ గెలిపించాలని దేవినేని ఉమా కోరారు.

# ఎమ్మిగనూరులో వైసీపీకి షాక్

## - టీడీపీలోకి భారీగా చేరికలు... పార్టీలోకి ఆహ్వానించిన బీవీ



ఎమ్మిగనూరు (చైతన్యరథం): ఎమ్మిగనూ రులో వైసీపీకి ఊహించని షాక్‌ని ఇచ్చారు అక్కడి వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం నియోజకవర్గ టీడీపీ నేత బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 1000 మంది టీడీపీలో చేరారు. వారికి ఆయన టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీవీ జయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ... వైసీపీపై నమ్మకం లేక భవిష్యత్తు భద్రత కోసం వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్నారని, వారందరికి పార్టీలో తగిన గౌరవం ఉంటుందని జయనాగేశ్వరరెడ్డి వ్యాఖ్యానించారు. సీఎం జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతు న్నారని, త్వరలోనే ఈ సమస్యలన్నీ తొలగిపోతా యని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన మొదలు దోచుకోవడమే లక్ష్యంగా పరిపాలన సాగిస్తుందని, ప్రశ్నించిన వారిపై దాడులకు తెగబడుతూ నిత్యం అరాచకం సృష్టించింద న్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేయడమే కాకుండా... ఏపీకి జీవనాడి అయిన పోలవరాన్ని నాశనం చేశారని బీవీ ధ్వజమెత్తారు. తాను అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచనని అనేక హామీలు ఇచ్చిన జగన్... ఐదేళ్ల పాలనలో తొమ్మిదిసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని మండి పడ్డారు. వైసీపీ హయాంలో విద్యుత్ బిల్లులు ముట్టుకున్నా షాక్ తగిలే పరిస్థితులు ఉన్నాయని అన్నారు. నిత్యావసరాల ధరలు, పెట్రోల్, డీజిల్, ఆర్టీసీ ఛార్జీలు, చెత్తపై పన్ను, మరుగుదొడ్డి పన్ను లు ఇలా అడ్డగోలు పన్నులతో ప్రజల్ని పీల్చిపిప్పి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్ ఇలా అన్నివిధాలుగా రాష్ట్రాన్ని దోచుకుంటున్న వైసీపీకి మరోఛాన్స్ ఇస్తే రాష్ట్ర పరిస్థితి అధోగతి కావడం ఖాయమన్నారు. సంక్షేమం పేరుతో ప్రజల్ని మాయ చేస్తున్నారని, ఒక చేత్తో రూ.10 ఇచ్చి మరో చేత్తో రూ.1000 లాగేస్తున్నారని, దోపిడి పాలనకు చరమగీతం పాడేందుకు సమయం ఆసన్నమైందని, వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఓడించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే కూటమిని గెలిపించాలని బీవీ కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# జగన్‌ను ఓడిస్తేనే స్థానిక ప్రజాప్రతినిధులకు మనుగడ

## అనంతపురంలో వై.వి.బి ఎన్నికల ప్రచారం - కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపు



అనంతపురం (చైతన్యరథం): ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా... గ్రామీణ ప్రజలకు సంక్షేమాభివృద్ధి అందాలన్నా.. పట్టణ ప్రాంతాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నా.. ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం అనంతపురంలో పర్యటించిన ఆయన...కూటమి అభ్యర్థి దగ్గుబాటి ప్రసాద్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వై.వి.బి మాట్లాడుతూ.. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్... రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేశాడని మండిప డ్డారు. గత పాలనలో గ్రామీణాభివృద్ధి కుంటుపడిందన్నారు. గ్రామాల అభివృద్ధికి జగన్ రెడ్డి నిధులు ఇవ్వకపోగా ఆర్థిక సంఘం కింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను పక్కదారి పట్టించారన్నారు. ఇలాంటి వ్యక్తి మరోసారి సీఎం అయితే గ్రామాల పరిస్థితి మరింత అధ్వానంగా మారతాయన్నారు. ఎన్డీయే కూటమి మేనిఫెస్టోలో గ్రామాలకు.... స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ఏం చేస్తామన్నది స్పష్టంగా చెప్పారన్నారు. గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వడంతోపాటు వాటిపై స్థానిక ప్రజాప్రతినిధులకు పూర్తిగా హక్కు కల్పించడం జరుగుతుందన్నారు. కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం ఓడిపోతేనే స్థానిక ప్రజాప్రతినిధులకు మనుగడ సాధ్యమని రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కొత్తపు మునిరెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి, ఉమ్మడి అనంతపూర్ జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు వెంగమ నాయుడు ,పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర నాయకులు ఇస్మాయిల్, వీరేష్ , రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించిన వారిపై కేసులు పెడతారా?

## అధికారంలోకి వచ్చాక వివక్షలేని పాలన అందిస్తాం - కొడవలూరు మండల ఎన్నికల ప్రచారంలో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



కోవూరు (చైతన్యరథం): రాష్ట్రంలో సాగుతున్న అరాచక పాలనను అంతం చేస్తేనే ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని టీడీపీ కోవూరు ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వ్యాఖ్యానించారు. ఆదివారం కొడవలూరు మండలం పాతవంగల్లు, తాటాకులదిన్నె, గౌతంనగర్ గ్రామాలలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశాంతిరెడ్డి ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ... ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన వారు ప్రజలను పార్టీల పేరుతో వివక్ష చూపించే అనాగరిక పద్ధతులను మార్చుకోవాలని హితవు పలికారు. ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం... ప్రత్యర్థి పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టడం సంస్కారం కాదన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక కార్యకర్తలపై పెట్టిన అక్రమ ఎస్సీ, ఎస్టీ కేసులన్నీ ఎత్తివేస్తామన్నారు. మరికొద్ది రోజుల్లో జరగనున్న ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును మార్చే ఎన్నికలని ఒకసారి మోసపోయిన ఒక్కఛాన్స్ ఇచ్చిన ప్రజలు మరోసారి మోసోవద్దన్నారు. అధోగతిపాలైన రాష్ట్రం అభివృద్ధి కావాలంటే తెలుగుదేశంపార్టీని గెలిపించాల్సిన చారిత్రిక అవసరం ఉందన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా జరగాలని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేయడమే ఏకైక పరిష్కారమన్నారు. గతంలో 200 రూపాయలున్న వృద్ధాప్య పెన్షన్ రూ.2,000 పెంచిన ఘనత చంద్రబాబుదేనన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే అన్నివర్గాలను ఆదుకునే విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. ఉచిత ఇసుక, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 18 సంవత్సరాల నుంచి 50 ఏళ్ల మహిళలకు రూ.1500 సాయం, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణీ, తల్లికి వందనం పేరుతో రూ.15000 ఆర్థిక సాయం, సామాజిక పెన్షన్లు రూ.3 వేల నుంచి రూ. 4వేల వరకు పెంపు, వికలాంగులకు నెలనెలా రూ.6 వేలు పెన్షన్, రైతులకు రూ.20 వేల పెట్టుబడి సాయంతో పాటు బీసీ రక్షణ చట్టం, ఇంటింటికి తాగునీరు, నిరుద్యోగ భృతి రూ.3వేలు అందజేత వంటి పథకాలు అమలు చేస్తామన్నారు. అరాచక పాలనను గద్దె దించి ఎన్డీయే కూటమిని గెలిపించాలని ప్రశాంతిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ మేనిఫెస్టో అట్టర్ ఫ్లాప్...

## సూపర్ హిట్ కొట్టిన కూటమి మేనిఫెస్టో - గొల్లపూడిలో వసంతకృష్ణ ప్రసాద్, కేశినేని శివనాథ్ (చిన్ని)ల ఎన్నికల ప్రచారం

మైలవరం (చైతన్యరథం) : వైసీపీ విడుదల చేసిన మేనిఫెస్టో కంటే ఎన్డీయే కూటమి విడుదల చేసిన మేనిఫెస్టోనే ప్రజలను విశేషంగా ఆకర్షిస్తుందని టీడీపీ నేతలు వసంతకృష్ణ ప్రసాద్, కేశినేని శివనాథ్ (చిన్ని)లు వ్యాఖ్యానించారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గంలోని గొల్లపూడి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... వైసీపీ విడుదల చేసిన మేనిఫెస్టోలో ఎటువంటి హామీలు లేవని, టీడీపీ మేనిఫెస్టోలోని అంశాలు పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. జగన్ విడుదల చేసిన మేనిఫెస్టో చిత్తుకాగితంగా జనం చెత్తబుట్టలో వేస్తున్నారని అన్నారు. జగన్ రెడ్డి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, జగన్ మానసికస్థితి పూర్తిగా దిగజారి పోయిందన్నారు. యువతను నట్టేట ముంచిన జగన్... రైతులను దగా చేశాడని అన్నారు. ఎన్ని వాగ్దానాలు చేసిన జగన్‌ను ప్రజలు నమ్మడం లేదని, కూటమి మేనిఫెస్టోతో అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. చంద్రబాబు మొదటి సంతకం మెగా డీఎస్సీపై ఉంటుందని... రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై ఉంటుందని వసంత కృష్ణ ప్రసాద్, కేశినేని శివనాథ్ వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమిని అత్యధిక మెజారిటీతో గెలపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, జనసేన నాయకులు అక్కల గాంధీ, బీజేపీ నాయకులు నూతలపాటి బాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# షాజహాన్ బాషాను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాం..

## - టీడీపీ నేతలు బాబ్జీ, సురేష్ కుమార్



మదనపల్లె చైతన్యరథం: కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషాను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామంటూ టీడీపీ నేతలు బాబ్జీ, సురేష్ కుమార్‌లు పేర్కొన్నారు. మదనపల్లె పట్టణంలోని రెడ్డెప్పనాయుడు కాలనీలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా పెద్దఎత్తున టపాకాయలు పేల్చి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాబ్జీ, సురేష్ కుమార్‌లు మాట్లాడుతూ మదనపల్లె నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి షాజహాన్ బాషాతోనే సాధ్యమన్నారు. గత ఎమ్మెల్యేగా ఎంతో అభివృద్ధి చేసి ప్రజల్లో గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. మరోసారి ఆయన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మదనపల్లె మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ఈ అంశాన్ని ప్రజలు దృష్టిలో ఉంచుకుని సైకిల్ గుర్తుపై ఓట్లేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ నేతలు పిలుపునిచ్చారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ఎన్నికల కరపత్రాలను పంపిణీ చేశారు. సైకిల్ గుర్తుపై ఓట్లేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాంచినబాబు, నాయకులు రాటకొండ బాబురెడ్డి, సహదేవ నాయుడు, గాంధీ, ముంబై దుర్గా, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉదయగిరిలో కాకర్ల కుటుంబ సభ్యుల ఎన్నికల ప్రచారం

## - సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన



ఉదయగిరి (చైతన్యరథం): ఉదయగిరి బస్టాండ్ నుండి తెలుగుదేశంపార్టీ కన్వీనర్ చింతన్నబోయిన బయ్యన యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఉదయగిరి టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ కుటుంబ సభ్యులు కాకర్ల సురేఖ పాల్గొన్నారు. ఉదయగిరి బస్టాండ్ నుండి అన్ని దుకాణ దారులతో మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో కాకర్ల సురేష్‌కు ఓటువేసి గెలిపించాలని కోరారు. టీడీపీ ఎన్నికల మ్యానిఫెస్టో గురించి ప్రజలకు వివరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే 19 సంవత్సరములు నిండిన మహిళలకు రూ.1,500లు ఇస్తామని, అవ్వాతాతలకు రూ.4 వేలు పెన్షన్ అందిస్తామని తెలిపారు. కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కాకర్ల సురేష్ చేస్తున్న నిస్వార్థ సేవలను గుర్తించి చంద్రబాబు ఉదయగిరి టిక్కెట్ కేటాయించారని, వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలపించాలని కోరారు. ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాకర్ల సురేష్‌ను నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పింఛన్‌దారులపై జగన్‌రెడ్డి కక్షసాధింపు

## - మండిపడ్డ కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): పెన్షన్‌దారులపై జగన్ రెడ్డి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని నియోజకవర్గ కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య వ్యాఖ్యానించారు. ఆదివారం నియోజకవర్గంలోని హనుమంతపాలెంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమిని గెలిపించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... పెన్షన్ల పంపిణీలో ప్రభుత్వ వైఫల్యం కారణంగా అనేక మంది వృద్ధులు ప్రాణాలు కోల్పోతున్నారని, పెన్షన్ల మరణాలన్నీ ప్రభుత్వ హత్యలేనన్నారు. ప్రభుత్వం వద్ద లక్షలాది మంది సచివాలయ ఉద్యోగులు ఉన్నారని వారితో ఇంటింట పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టొచ్చనని అయినా ప్రభుత్వం ఈ విషయంలో తాత్సారం చేయడం దుర్మార్గమన్నారు. వంశపారపర్యంగా తాతముత్తాతల నుంచి వస్తున్న ఆస్తులను దోచుకునేందుకే ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను అమలులోకి తీసుకొచ్చారని, దీని ద్వారా ప్రజలు తమ ఆస్తులపై హక్కులు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికే జగన్ తన బొమ్మలను పొలం గట్లపై వేయించారని, రైతు పాస్ బుక్ లపై సైతం జగన్ బొమ్మలను చిత్రీకరించడం దారుణమన్నారు. అత్యంత ప్రమాధకరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే రద్దు చేస్తుందని సౌమ్య తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

## తిరువూరు ఎన్నికల ప్రచారంలో కొలికపూడి

తిరువూరు (చైతన్యరథం): నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తానని, మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి తనను గెలిపిస్తే... అభివృద్ధి చేసిచూపిస్తానని కూటమి అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు వెల్లడించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం తిరువూరు పట్టణంలోని 17వ వార్డులో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ... "ఎన్నికల ప్రచారంలో ప్రతిరోజు ఇంటింటికి తిరుగుతున్నామని, ఆదివారం తిరువూరు పట్టణంలో 17వ వార్డులో ఒక ఇంటికి వెళ్ళినప్పుడు వాళ్లు ఒకవిషయం చెప్పారు... అదేంటంటే ఒక వ్యక్తికి ఆరోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చేరితే వైద్య ఖర్చులకు రూ.18 లక్షలు అయ్యిందని, ఆమొత్తాన్ని నాడు టీడీపీ ప్రభుత్వం భరించింది. నాడు సీఎమ్ఆర్ఎఫ్ ద్వారా అత్తునూరు శ్రీనివాస్ అనే వ్యక్తికి వైద్య ఖర్చులకు చంద్రబాబు భారీ సాయం చేశారు. టీడీపీ అధికారంలోకి ఉన్నప్పుడు ప్రతి ఒక్కరి అవసరాలను గుర్తించి వారికి న్యాయం చేశారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఒక్క పైసా కూడా ముఖ్యమంత్రి నిధుల నుండి రావడం లేదు. తిరువూరు నియోజకవర్గంలో ఎవరికైన ముఖ్యమంత్రి నిధులు వచ్చాయా? ప్రతి వర్గానికి, ప్రతి ప్రాంతానికి అభివృద్ధి సంక్షేమం పూర్తిస్థాయిలో అందాలంటే మళ్ళీ చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది." అని కొలికపూడి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రజకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**- మాజీమంత్రి అమరనాథ్ రెడ్డి**



పలమనేరు చైతన్యరథం: పలమనేరు నియోజకవర్గ రజకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీమంత్రి అమరనాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు పట్టణం గంటాఊరు సమీపంలో గలదోబీ ఘాట్ వద్ద ఆదివారం రజక సంఘ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. తెలుగు దేశం పార్టీకి మొదటి నుండి బీసీలు వెన్నుదన్నుగా నిలుస్తున్నానరు. అందుకే బీసీల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ముందుం టుందని గతంలోనూ ఆదరణ పథకంతో అదుకుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా రజక సంఘ నాయకులు పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వాటిని తప్పక పరిష్కరిస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆర్ వి బాలాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అరాచక పాలనకు చరమగీతం పాడాలి

**- అయితాబత్తుల ఆధ్వర్యంలో పార్టీలోకి చేరికలు**



అమలాపురం (చైతన్యరథం): అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, వైసీపీ ప్రభుత్వాన్ని ఈ రాష్ట్రం నుంచి తరిమికొట్టే సమయం ఆసన్నమైందని కూటమి టీడీపీ నేత అయితాబత్తుల ఆనందరావు వ్యాఖ్యానించారు. ఆదివారం నియోజకవర్గంలోని మొగళ్లమూరు గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షుడు దెందుకూరి సత్తిబాబురాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమార స్వామి అధ్యక్షతన జయహో బీసీ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీని వీడి పలువురు కార్యకర్తలు టీడీపీలో చేరారు. వారికి ఆనందరావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తాను అమలాపురం నియోజకవర్గం నుంచి నాలుగోసారి పోటీచేస్తున్నానని, ఇంతకాలంగా తనను ఆదరిస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు తాను ఎప్పుడూ రుణపడి ఉంటానన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. 13న జరగబోయే ఎన్నికల్లో ఓటు హక్కు ద్వారా అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఆనందరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యం

**- మండిపడ్డ బండారు సత్యానందరావు**



కొత్తపేట (చైతన్యరథం) : రాష్ట్రంలో వైసీపీ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యమని కూటమి అభ్యర్థి బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని భావించి అనేక మంది కార్యకర్తలు, నాయకులు వైసీపీని టీడీపీలో చేరుతున్నారని ఆయన తెలిపారు. ఆదివారం కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం గ్రామానికి చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు బండారు సత్యానందరావు సమక్షమంలో టీడీపీలో చేరారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. గ్రామాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు, వేగ్నేశ్న ప్రసాదరాజు, ముదునూరి సుబ్బరాజు, దండు సుబ్బరాజు, ముదునూరి రామభద్రరాజు, ముదునూరి శ్రీనివాసరాజు, సాగి చక్రవర్తి వర్మ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరులో వైసీపీకి మరో షాక్

**- వేమిరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ కీలక నేత**



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వైసీపీకి షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. వైసీపీపై నమ్మకం లేక ఆ పార్టీని వీడి అనేక మంది సైకిల్ ఎక్కుతున్నారు. వైసీపీ అధిష్టానంపై అసంతృప్తితో ఉన్నవారిని కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సోదరలు చేరదీస్తున్నారు. దీంతో అనేక మంది వైసీపీని వీడి టీడీపీలోకి వస్తున్నారు. అందులో భాగంగా వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ఎస్ యూఐలో సుదీర్ఘకాలం పనిచేసిన జీవీ ప్రసాద్ వైసీపీకి రాజీనామా చేసి నెల్లూరు కూటమి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. ప్రసాద్‌కు వేమిరెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. టీడీపీ కోసం క్రియాశీలకంగా పని చేయాలని వేమిరెడ్డి సూచించారు. ఈ సందర్భంగా జీవి ప్రసాద్ మాట్లాడుతూ... గత 29సంవత్సరాలుగా విద్యార్థి దశ నుంచి రాజకీయాల్లో ఉన్నానని, వైసీపీలో ఎంత కష్టపడి పనిచేసిన కనీస గుర్తింపు లేదని వాపోయారు. ఇక అక్కడ కొనసాగలేక తెలుగుదేశంపార్టీలో చేరుతున్నట్లు వెల్లడించారు. ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరు రూరల్ నుంచి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకునేందుకు కృషి చేస్తానని ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కులమతాలకు అతీతంగా అమరావతిని కాపాడుకోవాలి

**రాజధానిని కాపాడుకుంటేనే మన పిల్లల భవిష్యత్తు : ఎన్నికల ప్రచారంలో గద్దె రామ్మోహన్**



విజయవాడ (చైతన్యరథం): ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో కులం, మతం, రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ ఆలోచించి మన రాష్ట్ర రాజధానిగా అమరావతిని కాపాడుకోవడానికి సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని తూర్పు నియోజకవర్గం అభ్యర్థి గద్దె రామమోహన్ అన్నారు. రాజధానిని మనం కాపాడుకుంటే మన పిల్లల భవిష్యత్తును రాజధాని కాపాడుతుందని ఆయన చెప్పారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 5వ డివిజన్ పోలీస్ స్టేషన్ పక్కన విజయనగర్ కాలనీ రామాలయం పరిసర ప్రాంతాల్లో ఆదివారం ఉదయం జనసేన, బీజేపీ బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహన్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా పోటీ చేస్తున్న కేశినేని శివనాథ్ (చిన్ని)పై సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులు పనులు లేక అవస్థలు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేది అందాల్సిన పెన్షను అందకపోవడంతో వారు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వైఎస్. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాల వల్ల రాష్ట్రంలోని ప్రతి వర్గం ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటుందని చెప్పారు. రాజధానిని అభివృద్ధి చేసుకుంటే భవన నిర్మాణ కార్మికులకు, రోజు వారి కూలీలకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. అమరావతి రాజధాని అని అసెంబ్లీలో చంద్రబాబునాయుడు ప్రకటించిన తర్వాత విజయవాడ నగరం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. ఇప్పుడు విజయవాడ నగరంలోని ప్రధాన రహదారుల్లో ఎస్ఈడీ విద్యుత్ లైట్లతో వెలుగుతోందని అంటే అని చంద్రబాబు చలవేనని అన్నారు. ఎయిమ్స్ వల్ల ఎంతో మంది యువతకు ఉద్యోగాలు వచ్చాయని, ఇంజనీరింగ్ కళాశాలలను విజయవాడ చుట్టూ ఏర్పాటు చేశారంటే అది రాజధానిగా అమరావతిని ప్రకటించడంవల్లనేని అన్నారు. రాజధానిగా అమరావతిని కాపాడుకుంటే మరిన్ని విద్యాసంస్థలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ఏర్పాటు చేస్తారని దెప్పారు. రాజధాని అమరావతిని మనం కాపాడుకుంటే మన పిల్లల భవిష్యత్తును రాజధాని కాపాడుతుందని గద్దె రామమోహన్ అన్నారు. రాజకీయాలు, కులాలు, మతాలకు అతీతంగా రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేసుకునేందుకు అందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాల్సిందిగా గద్దె రామమోహన్ కోరారు.

# ఎన్డీయే కూటమికి కాపు కాస్తామంటున్న కాపు సోదరులు

**గుంటూరులో కాపు నాయకుల ఆత్మీయ సమావేశం - ముఖ్య అతిథిగా పాల్గొన్న డేగల ప్రభాకర్**




గుంటూరు (చైతన్యరథం): రానున్న ఎన్నికల్లో ఎన్డీయే కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తామని కాపు నాయకులు పేర్కొన్నారు. ఆదివారం పొన్నూరు రోడ్డులోని బి కన్వెన్షన్‌లో తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి నాయకులకు మద్దతుగా కాపు నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి సతీమణి పెమ్మసాని రత్నశ్రీ, గుంటూరు తూర్పు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి మహమ్మద్ నజీర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డేగల ప్రభాకర్ మాట్లాడుతూ... ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్, అసెంబ్లీ అభ్యర్థి మహమ్మద్ నసీర్ అభ్యర్థులను గెలిపించి, చట్టసభల్లోకి పంపించడమే కాపు నాయకుల లక్ష్యమని పేర్కొన్నారు. తూర్పు నియోజవర్గ అభివృద్ధిని వైసీపీ నాయకులూ గాలికొదిలేశారన్నారు. కాపులను వైసిపి కేవలం ఓటు బ్యాంకుగానే చూసారని అన్నారు. తెలుగుదేశం హయాంలో కాపులకు కల్పించిన అనేక సంక్షేమ పథకాలను వైసీపీ తుంగలోకి తొక్కిందన్నారు. కాపు భవనాలు, కాపు హాస్టల్స్, విదేశీ విద్య మొదలగు వాటిని జగన్ రెడ్డి నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. అనంతరం కూటమి అభ్యర్థి మహమ్మద్ నసీర్ మాట్లాడుతూ... నా గెలుపు కోసం కాపు సోదరులందరు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చెయ్యడం చాలా సంతోషమన్నారు. తూర్పు నియోజకవర్గంలో కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత కాపులకు అండగా ఉంటానన్నాని, కాపుల అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. వైసీపీ హయాంలో నిలిచిపోయిన కాపు భవనాలను పూర్తి చేస్తామని, కాపులకు పలు కార్పొరేషన్ పదవులు కేటాయిచేలా పనిచేస్తన్నాన్నారు. నామినేటెడ్ పదవుల్లో కాపులను కూర్చోబెట్టామని హామీ ఇచ్చారు. కాపు హాస్టల్స్ లకు నా వ్యక్తిగతంగా 5 లక్షల రూపాయలను అందిస్తానన్నారు. అనంతరం పార్లమెంట్ అభ్యర్థి సతీమణి పెమ్మసాని రత్నశ్రీ మాట్లాడుతూ పెమ్మసాని చంద్రశేఖర్ గెలుపు కాపు సోదరులందరు మద్దతుగా నిలవాలని కోరారు. సేవ చెయ్యటానికే మేము రాజకీయాల్లోకి వచ్చామని, ఎలాంటి అవినీతి లేకుండా అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ ఫలాలను అందించడమే లక్ష్యమన్నారు. రానున్న రోజుల్లో కాపుల రిజర్వేషన్ పై చట్టసభల్లో పెమ్మసాని చంద్రశేఖర్ కృషి చేస్తారని ఆమె పేర్కొన్నారు. కాపుల సత్తాతోనే ఎన్డీయే కూటమి గెలుస్తుందని మాజీ మంత్రి శనక్కాయల అరుణ పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ఎన్డీయే కూటమి బలపరచిన అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యంగా ప్రతికాపు సోదరులు పనిచేయాలని పేర్కొన్నారు. జనసేన నాయకురాలు కన్నా రజిని మాట్లాడుతూ... ప్రభుత్వాలను గెలిపించాలన్న, దించాలన్న ఒక్క కాపులకు సాధ్యమన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలను తూచా తప్పకుండ ఎన్డీయే కూటమి గెలుపుకి పనిచేస్తామని పేర్కొన్నారు. అరాచకపాలనను కాపుల సత్తాతో ఇంటికి పంపిస్తామన్నారు.

# వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు

- ఇప్పటికే ఆ పార్టీ సగం ఖాళీ అయింది
- మిగిలిన వారు కూడా అయిష్టంగా ఉన్నారు
- మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలు
- వైసీపీ నుంచి టీడీపీలోకి కొనసాగుతున్న చేరికలు



రాప్తాడు (చైతన్యరథం): ఇక వారం రోజులే ఎన్నికలకు సమయం ఉందని.. వైసీపీ నాయకులు ఆ పార్టీలో ఉండాలా లేదా అన్నది ఆలోచించుకోవాలని మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ సూచించారు. రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. వెంకటాపురంలోని క్యాంప్ కార్యాలయంలో పరిటాల సునీత సమక్షంలో రామగిరి మండలం గరిమేకలపల్లి, ఏడుగుర్రాలపల్లి గ్రామాల నుంచి 15కుటుంబాల వారు అలాగే అనంతపురం క్యాంప్ కార్యాలయంలో పరిటాల సిద్దార్థ సమక్షంలో ఆత్మకూరు మండలం, పంపనూరు తండా నుంచి కొన్ని కుటుంబాలు, పరిటాల శ్రీరామ్ సమక్షంలో కనగానపల్లి మండలం యలక్కుంట్ల, నెమలివరం గ్రామాలనుంచి నుంచి 10 కుటుంబాల వారు, ఆత్మకూరు మండలం, మదిగుబ్బ తండా నుంచి 5కుటుంబాల వారు పార్టీలో చేరారు. వీరందరికీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ ఇప్పటికే వైసీపీ సగం ఖాళీ అయిందని.. ఇప్పుదున్న నాయకులు కూడా అయిష్టంగానే అక్కడ ఉన్నారన్నారు. ఈ వారం రోజుల్లోపు మంచి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. మీరు వైసీపీలో ఉండటం వలన మీకు ఎలాంటి ప్రయోజనం లేదని.. కచ్చితంగా వచ్చేది తెలుగుదేశం పార్టీనేనన్నారు. ఆ పార్టీలో ఉండి ఎమ్మెల్యే సోదరులతో కష్టాలు పడటం కంటే.. టీడీపీలోకి గౌరవంగా రావచ్చన్నారు. పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ తగిన ప్రధాన్యం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం నాయకుడు నెమలివరం ఈశ్వరయ్య, మదిగుబ్బ మల్లికార్జున రెడ్డి, ఆయా గ్రామాల, మండలాల నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- గుమ్మడి సంధ్యారాణి



సాలూరు (చైతన్యరథం): చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని సాలూరు నియోజకవర్గ టీడీపీ ఉమ్మడి అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. ఆదివారం మక్కువ మండలంలో వెంకంపేట, కన్నంపేట గ్రామాల్లో మండలాధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో భారీగా ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో మండలం, నియోజకవర్గం అభివృద్ధి జరగలేదని, సొంత మండలానికి రోడ్లు వేయలేని దుస్థితి ఏర్పడిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కూటమి విజయానికి కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ టీడీపీ అధ్యక్షులు పెంట తిరుపతిరావు, కన్నంపేట మాజీ సర్పంచి బలగ రామకృష్ణ, ఎంపీటీసీ దొడ్డి సాయిబాబు, సాలూరు, గజపతినగరం నియోజకవర్గ జనసేన సమన్వకర్తలు గేదెల రిషివర్ధన్, మఠాపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు ఎన్డీయే కూటమి పెద్దపీట

- నెల్లూరు ఎన్నికల ప్రచారంలో కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని 10వ డివిజన్లోని పలు ప్రాంతాల్లో ఆదివారం టీడీపీ నేత కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పర్యటించారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ... టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రకటించిన మేనిఫెస్టో ప్రజామోదంగా ఉందన్నారు. సూపర్ సిక్స్ అంశాలతో పాటు అనేక అంశాలు మహిళలకు పెద్దపీట వేస్తూ మహిళా సాధికారత చేకూరే విధంగా ఉందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 18 ఏళ్ళ నుండి 59 ఏళ్ళ వయసు వరకు ఉన్న మహిళలకు నెలకు 1500 రూపాయల ఆర్థిక సాయం, ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, పొదుపు సంఘాల మహిళలకు వడ్డీ లేని ఋణాలు, మహిళలకు స్వయం ఉపాధి కోసం రూ.10 లక్షల వరకు సబ్సిడీ ఋణాలు ఇలా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. ప్రజలందరూ నెల్లూరు నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా నారాయణని, ఎంపీగా వీపీఆర్ని, భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాకర్ల తిరుమల నాయుడు, వెంకట్రావ్, వెంకట కృష్ణ, షేకర్, సురేష్, శ్రీనివాస్ యాదవ్, మల్లికార్జున స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాయకులను తయారుచేసే కర్మాగారం తెలుగుదేశం పార్టీ

- వైసీపీ నేతల భూకబ్జాలు, రెవిన్యూ అక్రమాలపై విచారణ జరిపిస్తాం
- నంద్యాల అభివృద్ధికి బాటలు వేస్తాం : ఎన్ఎండి ఫరూక్



నంద్యాల (చైతన్యరథం): చంద్రబాబు అంటే అసాంఘిక శక్తులకు హడల్, రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వస్తుందని నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. నంద్యాల 12వ వార్డులోని మారుతి టౌన్ షిప్ , బాలాజీ కాంప్లెక్స్ నందు 12వ వార్డు కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగన్ అధికారంలోకి వచ్చాక శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, జగన్ వచ్చాక గంజాయి, నాసిరకం మద్యం పెరిగాయని, గంజాయి వల్ల ఒక తరం నాశనమైందన్నారు. లీడర్లను తయారు చేసే కర్మాగారం టీడీపీ అని, తెలంగాణకు ఇద్దరు సిఎంలను ఇచ్చింది కూడా టీడీపీనేన న్నారు. అన్నగారి నుంచి, బాబు వరకు ఇదే వరవడి కొనసాగిస్తు న్నారని, వైసీపీలో కూడా 30 శాతం టీడీపీ వారే ఉన్నారని అన్నారు. జీవో 77తో ఫీజు రియంబర్స్ మెంట్ రద్దుచేసి ఇబ్బంది పెడుతు న్నారని, పాత ఫీజు రీఎంబర్స్మెంట్ తీసుకొస్తామన్నారు. నంద్యా లను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకొని నంద్యాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని మంచినీరు,రోడ్లు, కాలువల సమస్యలు పరిష్కరించి నంద్యాలను నందనవనంగా తీర్చిదిద్దుతామన్నారు.మే 13న జరిగే ఎన్నికలలో ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# వైసీపీలో దళితులకు దక్కింది అవమానాలే

**తోట త్రిమూర్తులకు ఓటేస్తే దళితులు ఆత్మాభిమానాన్ని చంపుకున్నట్లే - మండపేట మీడియా సమావేశంలో ఆకుమర్తి చిన్న మండిపాటు**



మండపేట (చైతన్యరథం): శిరోముండనం కేసుతో పాటు 2013లో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు దళితులను బూటు కాలుతో తన్ని అవమానించిన పార్టీ వైసీపీ అని, తోట త్రిమూర్తులకు ఓటేస్తే దళితులు వారి ఆత్మాభిమానాన్ని వారే చంపుకున్నట్లేనని ఎమ్మార్పీస్ నేత ఆకుమర్తి చిన్న మండిపడ్డారు. ఆదివారం మండపేటలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎమ్మెల్సీ తోటను తాను దగ్గరుండి చూశానని, దళితులు అంటే అతనికి ఎప్పుడూ చిన్నచూపేనన్నారు. దొంగతనం నెపంతో ఓ మాదిగ యువకుడిని కారు డిక్కీలో పెట్టుకుని రామచంద్రపురం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్కి తీసుకువచ్చి చంపే ప్రయత్నం చేశారని, ఇలాంటి సంఘటనలు ఎమ్మెల్సీ తోట చాలా చేశారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో తనపై 30 కేసులకుపైగా పెట్టించిన చరిత్ర త్రిమూర్తుదీనన్నారు. దళిత జాతికి ద్రోహం చేసే వ్యక్తులే శిరోముండనం కేసు ముద్దాయి తోట త్రిమూర్తులకు మద్దతు ఇస్తారని దుయ్యబట్టారు. ఆత్మాభిమానం వున్న దళితులు ఎవరూ ఆయన వెంట వుండకూడదన్నారు. మండపేట నియోజకవర్గ దళితులంతా కూటమి అభ్యర్థి వేగుళ్ల జోగేశ్వరరావును గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్ దళితులను నమ్మించి మోసం చేస్తున్నారని, సబ్ప్లాన్ నిధులు దళితులకు దక్కకుండా చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్సీ అనంతబాబు, తోట త్రిమూర్తులు వంటి వారికి సీట్లు కేటాయించి దళిత ద్రోహిగా మిగిలాదన్నారు. అనపర్తి నియోజకవర్గ పరిధిలోని సింగంపల్లిలో మామిడికాయ కోసినందుకు బక్కి శ్రీను అనే దళితుడిని హత్య చేసి వైసీపీ కార్యకర్తలు దానిని ఆత్మహత్యగా చిత్రీకరించారన్నారు. విశాఖలో డాక్టర్ సుధాకర్ ఉదంతం రాష్ట్రమంతటా తెలుసునని, ఇవన్నీ దృష్టిలో వుంచుకుని ఆత్మాభిమానంతో దళితులంతా ఎమ్మెల్సీ తోటను ఓడించాలని చిన్న కోరారు. ఈ సమావేశంలో మండపేట నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు మందపల్లి దొరబాబు, దొమ్మలపాటి మురళి, మోరంపూడి విజయ్, చాపల జోష్, దార్ల ప్రేమ్ చందు, పైడిమళ్ళ విజయ్, తదితర్లు పాల్గొన్నారు.

# జగన్ పులి కాదు... పిల్లి

- నిమ్మల రామానాయుడు మండిపాటు



పాలకొల్లు (చైతన్యరథం): సీఎం జగన్ కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హెూదా సాధిస్తానని ప్రగల్బాలు పలికి నేడు కేంద్ర ప్రభుత్వం వద్ద పిల్లిలా మారారని... ఆయన పులి కాదని పిల్లి అని టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు సెటైర్లు వేశారు. పదేళ్లలో పది పరిశ్రమలైనా ఏపీకి వచ్చాయా? అని ప్రశ్నించారు. పోలవరం, ప్రత్యేక హెూదా, రాజధాని... ఇలా ఏదీ జగన్ సాధించలేక పోయారని ధ్వజమెత్తారు. జగన్ మూడు రాజధానులని అన్నారని... ఏ ఒక్క రాజధానిని కూడా నిర్మించలేకపోయారని దుయ్యబట్టారు. ఇప్పటికే మన బిడ్డలు ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు పోతున్నారని... ఇలాగే కొనసాగితే యువతలేని రాష్ట్రంగా ఏపీ మిగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ తో కలిసి నిమ్మల రామానాయుడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# జగన్ టైమ్ అయిపోయింది

**దామచర్ల జనార్థన్ ఉద్ఘాటన**



ఒంగోలు (చైతన్యరథం): ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ టైమ్ అయిపోయిందని, దోచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న వైసీపీ పాలనకు ప్రజలు చమగీతం పాడబోతున్నారని ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్ రావు వ్యాఖ్యానించారు. ఆదివారం ఒంగోలుకు చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు జనార్థన్ రావు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఐదేళ్ల జగన్ పాలనలో కుటుంబ నిర్వహణ కూడా భారంగా మారిపోయిందని... దీంతో, జగన్ను మహిళలు కూడా వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఉద్యోగులు, యువత, రైతులు, వ్యాపార వర్గాల్లో జగన్ పై తీవ్ర వ్యతిరేకత ఉందని చెప్పారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్... ఈ ఐదేళ్లలో ప్రతి ఒక్కరినీ మోసం చేశారని మండిపడ్డారు. రాష్ట్రానికి పరిశ్రమలు కూడా రాకుండా చేసింది జగనే అని అన్నారు. సొంత చెల్లెలు షర్మిల అడిగిన ప్రశ్నలకు జగన్ సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# పంజాబ్‌పై 28 పరుగుల తేడాతో చెన్నై విజయం



బౌలర్ల అసాధారణ ప్రదర్శనతోనే విజయం సాధించామని చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ తెలిపాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ 28 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన రుతురాజ్ గైక్వాడ్.. ఈ విజయం చాలా సంతోషాన్నిచ్చిందని చెప్పాడు.

జట్టులో చాలా మంది ఆటగాళ్లు అనారోగ్యంతో బాధపడుతున్నారని, తుది జట్టులో ఎవరిని ఆడించాలో తెలియలేదని చెప్పాడు. ఇలాంటి పరిస్థితుల్లోనూ విజయం సాధించడం ఆనందంగా ఉందని చెప్పుకొచ్చాడు. 'ఈ వికెట్ నెమ్మదిగా ఉందని ప్రతీ ఒక్కరు గుర్తించారు. లో బౌన్స్ కూడా ఉంది. మాకు దక్కిన ఆరంభం తర్వాత మేం 180-200 పరుగులు చేస్తామనుకున్నా.

కానీ వరుసగా వికెట్లు కోల్పోవడంతో ఈ వికెట్‌పై 160-170 పరుగులు కూడా పోరాడే లక్ష్యమని భావించాం. సిమర్జీత్ సింగ్ ఏం చేశాడో నాకు తెలియదు. కానీ ప్రీ సీజన్ ముందు అతను గంటకు 150 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేసేవాడు. అయితే అతనికి ఆడే అవకాశం రాలేదు. సరైన సమయంలో అవకాశం ఇవ్వగా.. అద్భుత ప్రదర్శన కనబర్చాడు.

వాస్తవానికి మేం ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఎక్స్‌ట్రా బ్యాటర్‌ను ఆడించాలనుకున్నాం. కానీ మహా అయితే అతను 10-15 పరుగులు మాత్రమే చేయగలడు. అదే బౌలర్ అయితే 2-3 వికెట్లు తీయగలడని మా నిర్ణయాన్ని మార్చుకున్నాం. జట్టులో చాలా మంది అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ ఉదయం ఎవర్ని ఆడించాలనేది కూడా మాకు అర్థం కాలేదు. ఇలాంటి పరిస్థితుల్లో మాకు విజయం దక్కడం సంతోషంగా ఉంది.'అని రుతురాజ్ గైక్వాడ్ తెలిపాడు.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 167 పరుగులు చేసింది. రవీంద్ర జడేజా (26 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 46) టాప్ స్కోరర్. రుతురాజ్ గైక్వాడ్ (21 బంతుల్లో, 4 ఫోర్లు, సిక్స్‌తో 32), డారిల్ మిచెల్ (19 బంతుల్లో, 2 ఫోర్లు, సిక్స్‌తో 30) కీలక పరుగులు సాధించారు.

శివమ్ దూబె, ఎంఎస్ ధోనీ ఎదుర్కొన్న తొలి బంతికే పెవిలియన్‌కు చేరారు. పంజాబ్ బౌలర్లలో రాహుల్ చాహర్ (3/23), హర్షల్ పటేల్ (3/24)తలో మూడు వికెట్లతో సత్తాచాటారు.

అనంతరం ఛేదనలో పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 139 పరుగులే చేసి ఓటమిపాలైంది. ప్రభ్‌సిమ్రాన్ సింగ్(23 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 30), శశాంక్ సింగ్(20 బంతుల్లో 4 ఫోర్లతో 27) టాప్ స్కోరర్లుగా నిలిచారు. సీఎస్కే బౌలర్లలో రవీంద్ర జడేజా (3/20) మూడు, సిమర్జీత్ సింగ్ (2/16), తుషార్ దేశ్‌పాండే (2/35) చెరో రెండు వికెట్లు తీశారు.




## మహిళల టీ20 వరల్డ్ కప్ షెడ్యూల్ విడుదల

మహిళల టీ20 వరల్డ్ కప్-2024 షెడ్యూల్‌ను ఐసీసీ ప్రకటించింది. అక్టోబర్ 3 నుంచి ప్రారంభం కానున్న ఈ మెగాటోర్నీకి బంగ్లాదేశ్ ఆతిథ్యం ఇవ్వనుంది. మొత్తం పది దేశాలు పోటీపడనున్నాయి. వీటిని రెండు గ్రూప్‌లుగా విభజించారు. ఒక్కో గ్రూప్‌లో అయిదు దేశాలు ఉన్నాయి. గ్రూప్-ఏలో డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాతో పాటు భారత్, పాకిస్థాన్, న్యూజిలాండ్, న్యూజిలాండ్, క్వాలిఫయిర్-1 టీమ్స్ ఉన్నాయి.

గ్రూప్-బీలో ఇంగ్లండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, క్వాలిఫయర్ 2 జట్లు ఉన్నాయి. గ్రూప్ దశలో ప్రతి జట్టు మిగిలిన జట్లతో ఒక్కో మ్యాచ్‌లో తలపడతాయి. ఆయా గ్రూప్‌ల్లో నిలిచిన టాప్-2 జట్లు సెమీఫైనల్‌కు చేరుకుంటాయి. సిల్హెట్ వేదికగా అక్టోబర్ 17, ఢాకా వేదికగా అక్టోబర్ 18న సెమీస్ జరగనున్నాయి. ఢాకా వేదికగా అక్టోబర్ 20న ఫైనల్ మ్యాచ్ జరగనుంది.

ప్రారంభ మ్యాచ్‌లో ఇంగ్లండ్-సౌతాఫ్రికా తలపడనున్నాయి. భారత్ విషయానికొస్తే..అన్ని గ్రూప్ మ్యాచ్‌లు సిల్హెట్ వేదికగా ఆడనున్నాయి. అక్టోబర్ 4న న్యూజిలాండ్‌తో తొలి మ్యాచ్ ఆడనుంది. అక్టోబర్ 6న పాకిస్థాన్‌తో, 9న క్వాలిఫయిర్-1 టీమ్‌తో, 13వ తేదీన ఆస్ట్రేలియాతో పోటీపడనున్నాయి.

**టీ20 ఉమెన్స్ వరల్డ్ కప్ 2024 పూర్తి షెడ్యూల్**

*అక్టోబర్ 3: ఇంగ్లండ్ VS సౌతాఫ్రికా, ఢాకా*
*అక్టోబర్ 3: బంగ్లాదేశ్ VS క్వాలిఫయర్ 2, ఢాకా*
*అక్టోబర్ 4: ఆస్ట్రేలియా VS క్వాలిఫైయర్ 1, సిల్హెట్*
*అక్టోబర్ 4: ఇండియా VS న్యూజిలాండ్, సిల్హెట్*
*అక్టోబర్ 5: దక్షిణాఫ్రికా VS వెస్టిండీస్, ఢాకా*
*అక్టోబర్ 5: బంగ్లాదేశ్ VS ఇంగ్లండ్, ఢాకా*
*అక్టోబర్ 6: న్యూజిలాండ్ VS క్వాలిఫైయర్ 1, సిల్హెట్*
*అక్టోబర్ 6: భారత్ VS పాకిస్థాన్, సిల్హెట్*
*అక్టోబర్ 7 : వెస్టిండీస్ VS క్వాలిఫైయర్ 2, ఢాకా*
*అక్టోబర్ 8: ఆస్ట్రేలియా VS పాకిస్తాన్, సిల్హెట్*
*అక్టోబర్ 9: బంగ్లాదేశ్ VS వెస్టిండీస్, ఢాకా*
*అక్టోబర్ 9 : ఇండియా VS క్వాలిఫైయర్ 1, సిల్హెట్*
*అక్టోబర్ 10: దక్షిణాఫ్రికా VS క్వాలిఫైయర్ 2, ఢాకా*
*అక్టోబర్ 11: ఆస్ట్రేలియా VS న్యూజిలాండ్, సిల్హెట్*
*అక్టోబర్ 11: పాకిస్తాన్ VS క్వాలిఫైయర్ 1, సిల్హెట్*
*అక్టోబర్ 12: ఇంగ్లండ్ VS వెస్టిండీస్, ఢాకా*
*అక్టోబర్ 12: బంగ్లాదేశ్ VS సౌతాఫ్రికా, ఢాకా*
*అక్టోబర్ 13: పాకిస్థాన్ VS న్యూజిలాండ్, సిల్హెట్*
*అక్టోబర్ 13: భారత్ VS ఆస్ట్రేలియా, సిల్హెట్*
*అక్టోబర్ 14: ఇంగ్లాండ్ VS క్వాలిఫైయర్ 2, ఢాకా*
*అక్టోబర్ 17: సెమీ ఫైనల్-1, సిల్హెట్*
*అక్టోబర్ 18: సెమీ ఫైనల్-2, ఢాకా*
*అక్టోబర్ 20: ఫైనల్, ఢాకా*

## చరిత్ర సృష్టించిన ధోనీ..

### ఐపీఎల్‌లో ఆల్‌టైమ్ రికార్డు

ధర్మశాల వేదికగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ 28 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ కీలక పోరులో గెలిచి ప్లేఆఫ్స్ రేసులో సీఎస్కే ముందంజలో నిలిచింది. పాయింట్ల పట్టికలో అయిదో స్థానం నుంచి మూడో స్థానానికి ఎగబాకింది. తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 167 పరుగులు చేసింది.

అయితే ఈ మ్యాచ్‌లో మహేంద్ర సింగ్ ధోనీ అరుదైన రికార్డు సాధించాడు. జితేశ్ శర్మ ఇచ్చిన క్యాచ్ అందుకున్న ధోనీ ఘనత అందుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో 150 క్యాచ్‌లను అందుకున్న తొలి వికెట్ కీపర్‌గా చరిత్రకెక్కాడు. లీగ్‌లో ధోనీ 150 క్యాచ్‌లతో పాటు 42 స్టంపింగ్స్ చేశాడు. ఐపీఎల్‌లో అత్యధిక క్యాచ్‌లు, స్టంపింగ్స్ చేసిన వికెట్ కీపర్ల జాబితాలో ధోనీ తర్వాతి స్థానంలో దినేశ్ కార్తీక్ ఉన్నాడు.

దినేశ్ కార్తీక్ 141 క్యాచ్‌లు, 36 స్టంపింగ్స్ చేశాడు. ఆ తర్వాతి స్థానాల్లో వృద్ధిమాన్ సాహా (141 క్యాచ్‌లు, 36 స్టంపింగ్స్), రిషభ్ పంత్ (75 క్యాచ్‌లు, 21 స్టంపింగ్స్), రాబిన్ ఉతప్ప (57 క్యాచ్‌లు, 33 స్టంపింగ్స్) ఉన్నారు.

# లక్నోపై కేకేఆర్ ఘన విజయం!




ఐపీఎల్ 2024 సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ జైత్రయాత్ర కొనసాగుతోంది. ఆ జట్టు మరో విజయాన్ని నమోదు చేసింది. లక్నో సూపర్ జెయింట్స్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా చెలరేగిన కేకేఆర్ 98 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. హర్షిత్ రాణా(3/24), వరుణ్ చక్రవర్తి(3/30) సంచలన బౌలింగ్‌తో కేకేఆర్ విజయంలో కీలక పాత్ర పోషించారు.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 235 పరుగులు చేసింది. సునీల్ నరైన్(39 బంతుల్లో 6 ఫోర్లు, 7 సిక్స్‌లతో 81) విధ్వంసకర బ్యాటింగ్ చెలరేగగా.. ఫిల్ సాల్ట్(14 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 32), రఘు వంశీ(26 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 32) కీలక ఇన్నింగ్స్ ఆడారు. లక్నో బౌలర్లలో నవీన్ ఉల్ హక్(3/49) మూడు వికెట్లు తీయగా.. రవి బిష్ణోయ్, యుధ్వీర్ సింగ్, యశ్ ఠాకూర్ తలో వికెట్ తీసారు.

అనంతరం లక్ష్యచేధనకు దిగిన లక్నో సూపర్ జెయింట్స్ 16.1 ఓవర్లలో 137 పరుగులకే కుప్పకూలి ఘోర పరాజయం చవిచూసింది. కేఎల్ రాహుల్(25), మార్కస్ స్టోయినీస్(36) టాప్ స్కోరర్లుగా నిలవగా మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. కేకేఆర్ బౌలర్లలో హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి మూడేసి వికెట్లు తీయగా.. మిచెల్ స్టార్క్ సునీల్ నరైన్ తలో వికెట్ తీసారు. ఆండ్రీ రస్సెల్‌కు ఓ వికెట్ దక్కింది.

236 పరుగుల భారీ లక్ష్యచేధనకు దిగిన లక్నో సూపర్ జెయింట్స్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. మిచెల్ స్టార్క్ వేసిన రెండో ఓవర్‌లోనే రమణ్‌దీప్ సింగ్ స్టన్నింగ్ క్యాచ్‌కు అర్షిన్ కులకర్ణి(9) పెవిలియన్ చేరాడు. క్రీజులోకి వచ్చిన మార్కస్ స్టోయినీస్‌తో కలిసి రాహుల్ ఆచితూచి ఆడాడు. ఈ ఇద్దరి సూపర్ బ్యాటింగ్‌తో లక్నో పవర్ ప్లేలో వికెట్ నష్టానికి 55 పరుగులు చేసింది.

నిలకడగా ఆడుతున్న రాహుల్‌ను హర్షిత్ రాణా క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో రెండో వికెట్‌కు నమోదైన 50 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ కొద్దిసేపటికే హాఫ్ సెంచరీ దిశగా సాగుతున్న మార్కస్ స్టోయినీస్(36)ని రస్సెల్ పెవిలియన్ చేర్చడంతో లక్నో ఇన్నింగ్స్ పేకమేడలా కుప్పకూలింది. దీపక్ హుడా(5), నికోలస్ పూరన్(10), ఆయుష్ బోని(15), అష్టన్ టర్నర్(16), కృనాల్ పాండ్యా(5), యుద్వీర్ సింగ్(7), రవి బిష్ణోయ్(2) దారుణంగా విఫలమయ్యారు.

# నా కల ఈ సినిమాతో నెరవేరింది: రానా





టాలీవుడ్ నటుడు రానా దగ్గుబాటి రజనీకాంత్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'వేట్టయాన్' రజనీకాంత్ స్టైల్‌లో సాగే చిత్రం కాదని అదొక భిన్నమైన చిత్రమని అన్నారు. ఆ చిత్రంలో భాగమైనందుకు ఆనందంగా ఉందన్నారు. తాజాగా ఆయన ఓ మీడియాతో మాట్లాడారు. "రజనీకాంత్ సర్‌తో కలిసి నటించాలని ఎప్పుడూ అనుకునేవాణ్ని. ఆ కల 'వేట్టయాన్'తో నెరవేరింది. 'జై భీమ్' ఫేమ్ టి.జె. జ్ఞానవేల్ కథ చెప్పగానే ఇంప్రెస్ అయ్యా. జ్యుడిషియల్, పోలీసు వ్యవస్థ తదితర అంశాల నేపథ్యంలో తెరకెక్కుతోంది. ఎంతో పరిశోధన చేసి ఈ కథ రాశారు. రజనీకాంత్ స్టైల్ సినిమా కాదిది. తన ఇమేజ్‌కు పూర్తి భిన్నమైన చిత్రాన్ని ఎంపిక చేసుకున్నందుకు, అందులో నేను భాగమైనందుకు చాలా ఆనందంగా ఉంది. అమితాబ్ బచ్చన్‌గారు, ఫహద్ ఫాజిల్ కూడా ఇందులో నటిస్తున్నారు. చిత్రీకరణ చివరి దశలో ఉంది. అక్టోబరులో విడుదల చేసేందుకు దర్శక, నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు" అని తెలిపారు.

అలాగే ప్రభాస్ 'కల్కి', రాజమౌళి సక్సెస్‌పైనా కూడా ఆయన స్పందించారు. "దర్శకుడు నాగ్ అశ్విన్‌తో నాకు ఎప్పటి నుంచో పరిచయం ఉంది. 'కల్కి'కి అందరూ కనెక్ట్ అవుతారు. హాలీవుడ్ 'అవెంజర్స్' రేంజ్‌లో ఉంటుంది. ఓ ప్రమోషనల్ ఈవెంట్‌లో నేను పాల్గొనడం వల్ల ఈ చిత్రంలో నటించానని అనుకున్నారు. కానీ, నేను ఇందులో యాక్ట్ చేయలేదు" అని తెలిపారు. రాజమౌళి విజయ రహస్యం గురించి చెబుతూ "నేను రాజమౌళితో కలిసి ఆరేళ్లు ట్రావెల్ చేశా. మార్కెట్ ఎలా ఉంది? రెమ్యూనరేషన్ ఎంత? అనే విషయాలను ఆయన పట్టించుకోరు. అద్భుతమైన చిత్రాన్ని ప్రేక్షకులకు అందించాలనుకుంటారు. దాని కోసం రెండేళ్లైనా, పదేళ్లైనా కష్టపడతారు" అని పేర్కొన్నారు.

# ఆ బెత్తం దెబ్బలు ఎప్పటికీ మర్చిపోలేను

## - భారత చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్



కాఠ్మాండూ: ప్రస్తుతం పాఠశాలలో చిన్నారులపై ఉపాధ్యాయులు చేయి చేసుకోవడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నాం. కానీ, కొన్నేళ్ల క్రితం విద్యనభ్యసించిన వారికి మాత్రం ఇది సాధారణం. ఈ తరహా శిక్ష భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ కూడా ఎదురైందట. తాను కూడా చిన్నప్పుడు పాఠశాలలో బెత్తం దెబ్బలు తిన్నారట. ఈ విషయాన్ని స్వయంగా ఆయనే వెల్లడించడం గమనార్హం. ఆ రోజును ఎప్పటికీ మరచిపోలేనని తెలిపారు. 'జువైనల్ జస్టిస్' (బాలల నేర న్యాయవ్యవస్థ) అంశంపై నేపాల్‌లో జరుగుతున్న సదస్సుకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తన బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు. పిల్లలతో ఉపాధ్యాయుల ప్రవర్తనా విధానం వారి మనసుపై లోతైన ప్రభావం చూపుతుందని... అది వారికి జీవితాంతం గుర్తుండిపోతుందని జస్టిస్ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు. "నేను 5వ తరగతి చదువుతున్న రోజుల్లో జరిగిన సంఘటనను ఎప్పటికీ మర్చిపోలేను. ఆ సమయంలో క్రాఫ్ట్ నేర్చుకుంటున్నా. అసైన్‌మెంట్ కోసం అవసరమైన సరైన సైజు గల సూదులను తీసుకురాలేదు. ఈ విషయం తెలుసుకుని మా టీచర్ నాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బెత్తంతో నా చేతిపై బలంగా కొట్టారు. చేతిపై కొట్టకుండా మరెక్కడైనా కొట్టమని ఎంతో వేడుకున్నా. దెబ్బలకు నా కుడి చేయి కందిపోయింది. అవమానంతో 10 రోజుల వరకు చేతిని ఎవరికీ చూపించుకోలేదు" అని పంచుకున్నారు.

### గాయం నయమైంది, కానీ...

"కొంత కాలం తర్వాత భౌతిక గాయం నయమైంది. కానీ, ఆ సంఘటన నాపై ఎంతో ప్రభావం చూపింది. ఇప్పటికీ ఏదైనా పని చేస్తున్నప్పుడు గుర్తుకు వస్తుంది" అని అన్నారు. చట్టపరమైన సంఘర్షణల్లో చిక్కుకున్న 'బాలల బలహీనతలు, ప్రత్యేక అవసరాలను గుర్తించాలన్నారు. ముఠాల ద్వారా చిన్నారులు నేర కార్యకలాపాల్లోకి బలవంతంగా వెళ్తున్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. దృష్టిలోపం ఉన్న పిల్లలతో వ్యవస్థీకృత నేర బృందాలు ఎలా భిక్షాటన చేయిస్తున్నాయో చూస్తూనే ఉన్నామని... యుక్తవయసు పిల్లలు, దివ్యాంగులకు కూడా ఈ ముప్పు ఉందన్నారు.

# బ్రెజిల్‌ను ముంచెత్తిన వరదలు..

## - 60మంది మృతి.. నిరాశ్రయులైన 70వేల మంది



బ్రెజిల్ ప్రస్తుతం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటుంది. దేశంలోని 497 నగరాల్లో కుండపోత వర్షాలు, వరదలు, కొండచరియలు విరిగిపడటంతో పరిస్థితి దయనీయంగా మారింది. అనేక నగరాలు నీటిలో మునిగిపోయాయి. 70,000 మందికి పైగా ప్రజలు తమ ఇళ్లను విడిచిపెట్టి తాత్కాలిక టెంట్లలో తలదాచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. బ్రెజిల్‌లోని రియో గ్రాండే దో సుల్ రాష్ట్రం ఈ ప్రకృతి వైపరీత్యానికి ఎక్కువగా ప్రభావితమైంది. ఈ రాష్ట్రంలోని పోర్టో అలెగ్రే నగరం విధ్వంసానికి కేంద్రంగా ఉంది. ఇక్కడ సరస్సులోని నీరు రోడ్లపైకి రావడంతో ప్రజలు ఇళ్లను ఖాళీ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. పోర్టో అలెగ్రే జనాభా దాదాపు 1.5 మిలియన్లు.

బ్రెజిల్‌లో జరిగిన ఈ విధ్వంసం ప్రభావం దేశంలోని వివిధ ప్రాంతాల్లో కనిపిస్తోంది. వర్షం, వరదల కారణంగా ఇప్పటివరకు 60 మంది మరణించారు. 57 మంది అదృశ్యమయ్యారు. రెస్క్యూ టీమ్ ఆపరేషన్‌లో నిమగ్నమై ఉంది. అయితే రాబోయే 36 గంటల్లో భారీ వర్షం పడుతుందని హెచ్చరిక జారీ చేయబడింది. గతేడాది కూడా వర్షాలు, వరదలు రియో గ్రాండే దో సుల్‌లో విధ్వంసం సృష్టించాయి.

తుఫాను వల్ల ఎక్కువగా ప్రభావితమైన నగరం పోర్టో అలెగ్రే. ఈ నగరం బ్రెజిల్‌లోని పెద్ద నగరాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఈ సమయంలో నగరంలోని రోడ్లన్నీ నదుల్లా కనిపించడంతో వాహనాలు, చెట్లు, మొక్కలు అన్నీ నీట మునిగాయి. ఇక్కడ సరస్సు, రిజర్వాయర్‌లోని నీరు గట్లను విరగ్గొట్టి నగరంలోకి ప్రవహిస్తోంది. పోర్టో అలెగ్రేలో తుఫాను, కుండపోత వర్షాల దృష్ట్యా, విమానాశ్రయం నుండి విమాన కార్యకలాపాలు నిలిపివేశారు.

# ఉల్లి ఎగుమతులపై నిషేధం ఎత్తివేత



ఢిల్లీ: ఉల్లి ఎగుమతులపై నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. దేశంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సంబంధించిన మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నది. నిషేధం ఎత్తివేసే ముందు ఎన్నికల సంఘం అనుమతి తీసుకున్నట్లుగా అధికారులు తెలిపారు. ఈ క్రమంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఉల్లి కనీస ఎగుమతి ధర టన్నుకు 550 డాలర్లుగా నిర్ణయించింది. ఈ నోటిఫికేషన్ మే 4వ తేదీ నుంచి అమలులోకి వచ్చింది. మహారాష్ట్రలో జరుగనున్న లోక్‌సభ ఎన్నిక పోలింగ్‌కు ముందు కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నది. నిషేధం ఎత్తివేతతో దేశంలో ధరలు పెరిగే అవకాశం ఉందనే ఊహాగానాల నేపథ్యంలో కేంద్రం స్పందించింది.

దేశంలో ఉల్లి లభ్యత ఉందని, ధరల పరిస్థితిని సంబంధిత శాఖ పర్యవేక్షిస్తుందని తెలిపింది. గతంలో ఉత్పత్తి తగ్గుతుందన్న ఆందోళన నేపథ్యంలో రిటైల్ ధరలను నియంత్రించేందుకు గతేడాది డిసెంబర్ 8న కేంద్రం ఉల్లి ఎగుమతులపై ఆంక్షలు విధించింది. గత నాలుగైదు ఏళ్లు దేశంలో ఏటా 17లక్షల నుంచి 25లక్షల టన్నుల వరకు ఉల్లిపాయలు ఎగుమతి అవుతున్నాయి. వినియోగదారుల వ్యవహారాలశాఖ ప్రతినిధి ఖరే మాట్లాడుతూ నిషేధం ఎత్తివేతతో రిటైల్ మార్కెట్‌లు ధరలు పెరగవని, స్థిరంగానే ఉంటాయని చెప్పారు. ఏదైనా పెరుగుదల ఉంటే..చాలా తక్కువగానే ఉంటుందని..వినియోగదారులు, రైతుల ప్రయోజనాలను పరిరక్షించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# మహిళా మంత్రికి డ్రగ్స్ ఇచ్చి లైంగిక వేధింపులు

## *- ఆస్ట్రేలియాలో సంచలన ఘటన*



సిడ్నీ: ఆస్ట్రేలియాలో ఓ మహిళా ఎంపీకి తన సొంత నియోజకవర్గంలోనే దారుణ ఘటన ఎదురైంది. రాత్రి వేళ బయటకు వెళ్లిన ఆమెకు కొందరు దుండగులు మత్తుమందు ఇవ్వడమే కాకుండా లైంగిక వేధింపులకు పాల్పడ్డారు. ఈ ఘటనను ఆమె స్వయంగా సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఆ రోజు ఏం జరిగిందో వివరించారు. క్వీన్స్‌లాండ్ ఎంపీ బ్రిటనీ లాగా (87)... ఆరోగ్య శాఖ సహాయ మంత్రిగా ఉన్నారు. ఇటీవల ఒక రోజు సాయంత్రం వేళ ఆమె బయటకు వెళ్లారు. "ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు మత్తు పదార్థాలు ఇచ్చి నాపై అత్యాచార యత్నానికి పాల్పడ్డారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశా. అనంతరం వైద్యులు నాకు పరీక్షలు నిర్వహించారు. శరీరంలో మత్తు పదార్థాలు ఉన్నట్లు ధ్రువీకరించారు. కానీ... వాటిని నేను తీసుకోలేదు" అని వెల్లడించారు. ఈ ఘటన ఏప్రిల్ 28న చోటు చేసుకున్నట్లు వివరించారు. ఇదీ చదవండి: హంతకులకు అడ్రస్ చెప్పిన ఇన్‌స్టా పోస్టు. మోడల్ హత్యలో కీలక విషయాలు తన మాదిరిగా చాలా మంది మహిళలు ఇలాంటివి ఎదుర్కొన్నారని.. బాధితులు తనను కలిసి విషయాన్ని వెల్లడించారని బ్రిటనీ పేర్కొన్నారు. ఆ డ్రగ్స్ తన శరీరంపై ప్రభావం చూపాయని... వారు కూడా మత్తు మందుకు ప్రభావితమై ఉండొచ్చని చెప్పారు. నగరంలో జరుగుతున్న ఈ దారుణాలను అడ్డుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. బ్రిటనీ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఎంపీపై జరిగిన అఘాయిత్యంపై క్వీన్స్‌లాండ్ హౌసింగ్ మంత్రి మేఘన్ స్కాన్లాన్ స్పందించారు. ఒక నాయకురాలికి ఇలా జరగడం షాక్‌కు గురి చేసిందన్నారు. లైంగిక దాడుల నుంచి మహిళలను రక్షించడంతో పాటు గృహహింసను నిరోధించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

# ఓటు బ్యాంకు కోసం ఉగ్రవాదులకు సహాయం

## - కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ ఫైర్



లక్నో: ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతకైనా తెగిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. కాంగ్రెస్ హయాంలో ఉగ్రవాదులకు బెయిల్ మంజూరయ్యేలా అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చేవారని, తమ మాట వినని అధికారులను సస్పెండ్ చేసేవారని ఆరోపించారు. ఓటు బ్యాంక్‌ను కాపాడుకునేందుకు బుజ్జగింపు చర్యల్లో భాగంగానే ఇదంతా చేసేవారని ప్రధాని మండిపడ్డారు. యూపీలోని ధౌరహ్రాలో ఆదివారం జరిగిన లోక్‌సభ ఎన్నికల ప్రచార ర్యాలీలో ప్రధాని మోదీ మాట్లాడారు. కాంగ్రెస్-ఎస్పీ యువరాజుల రాజకీయ మనుగడకు సంతుష్టీకరణ తప్పనిసరిగా మారిందని దుయ్యబట్టారు. ముస్లిం ఓటు బ్యాంక్‌ను కాపాడుకునేందుకు వీరు బాహాటంగా సంతుష్టీకరణకు తెగబడుతున్నారని అన్నారు. ఇక అంతకుముందు యూపీలోని ఇటావాలో ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు తమ కోసం, తమ పిల్లల భవిష్యత్ కోసమే ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయని మోదీ విమర్శలు గుప్పించారు. మోదీ ఉన్నా, లేకున్నా దేశం ఉంటుందని అన్నారు. కానీ కాంగ్రెస్, ఎస్పీలు తమ భవిష్యత్, తమ పిల్లల భవిష్యత్‌పైనే దృష్టి సారిస్తాయని ఆరోపించారు.

# నోరు జారిన కంగనా రనౌత్

## - సొంత పార్టీ నేతపైనే విమర్శలు



సిమ్లా: నటి నుంచి రాజకీయ నాయకురాలిగా మారిన కంగనా రనౌత్ ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్ష నాయకుడు తేజస్వీ యాదవ్‌ను లక్ష్యంగా చేసుకోవాలని భావించారు. అయితే కర్ణాటకకు చెందిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్యపై మాటల దాడి చేశారు. వారిద్దరి తొలి పేరు తేజస్వీగా ఉండటంతో ఆమె పొరపాటున సొంత పార్టీ నేతను విమర్శించారు. హిమాచల్ ప్రదేశ్‌లోని మండి పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కంగనా రనౌత్, శనివారం సుందర్‌నగర్ ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో ఆమె మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, ఆర్జేడీపై విమర్శలు గుప్పించారు. 'చెడిపోయిన 'షెహజాదా'ల (యువరాజుల) పార్టీ ఉంది. ఎక్కడికి వెళ్లాలో వారికే తెలియదు. చంద్రుడిపై బంగాళదుంపలు పండించాలనుకుంటున్న రాహుల్ గాంధీ అయినా, గూండాయిజం చేసి చేపలు తినే తేజస్వి సూర్య అయినా' అని ఆమె అన్నారు. కాగా, కంగనా రనౌత్ మాట్లాడిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ దీనిపై స్పందించారు. ఈ వీడియో క్లిప్‌ను ఎక్స్‌లో ఆయన షేర్ చేశారు. ఈ మేడమ్ ఎవరు? అని అందులో ప్రశ్నించారు.

# వైట్ హౌస్ గేటును ఢీకొన్న కారు, డ్రైవర్ మృతి

వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ వద్ద ప్రమాదం చోటుచేసుకుంది. కాంప్లెక్స్ బయట గేటును ఓ కారు బలంగా ఢీకొంది. ఆ ఘటనలో వాహన డ్రైవర్ అక్కడిక్కడే మృతి చెందినట్లు అమెరికా సీక్రెట్ సర్వీస్ వెల్లడించింది. "రాత్రి పదిన్నర గంటల ప్రాంతంలో ఓ కారు వేగంగా దూసుకొచ్చింది. కాంప్లెక్స్ బయట గేటును బలంగా ఢీకొట్టింది' అని వైట్ హౌస్ కార్యాలయం వెల్లడించింది. ఇది గమనించిన భద్రతా సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సహాయం చేసే ప్రయత్నం చేయగా... డ్రైవర్ అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారని తెలిపింది. ఈ ఘటనపై పోలీసులు, స్థానిక యంత్రాంగంతో కలిసి దర్యాప్తు చేస్తున్నట్లు సీక్రెట్ సర్వీస్ విభాగం వెల్లడించింది. భద్రతకు సంబంధించి ఎటువంటి ముప్పు లేదని పేర్కొంది. ఇదిలా ఉంటే, వైట్‌హౌస్ వద్ద ఈ తరహా ఘటన జనవరిలోనూ చోటుచేసుకుంది. ఇదే గేటును ఓ వాహనం ఢీ కొట్టింది. ఇలా కొంతకాలంగా వైట్‌హౌస్ వద్ద జరుగుతోన్న చొరబాట్ల నేపథ్యంలో భారీ ఫెన్సింగ్‌ను ఇటీవల ఏర్పాటు చేశారు.


ఏపీలో ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచారం
లక్షలాదిగా తరలిరండి!
మోదీ గ్యారెంటీని అందుకుందాం
మే 6వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు
రాజమహేంద్రవరంలో
జనసేన అధినేత
పవన్ కళ్యాణ్ గారితో
మే 6వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు
అనకాపల్లిలో
టీడీపీ అధినేత
నారా చంద్రబాబునాయుడు గారితో
ప్రధాని మోదీ సభలను విజయవంతం చేద్దాం - జనరాజ్యాన్ని తెచ్చుకుందాం